RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

శనివారం 15.02.2025 | సంపుటి : 11 సంచిక : 215 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

నేను ఆఖరి సీఎం అయినా పర్వాలేదు

కాంగ్రెస్ ఎజెండానే అమలు చేస్తా

త్యాగానికి సిద్ధపడే.. కులాల లెక్కలు పక్కాగా తేల్చాం

ప్రధాని నరేంద్ర మోదీ అసలు బీసీయే కాదు

సీఎం అయ్యాక తన కులాన్ని బీసీ జాబితాలో చేర్చుకున్నారు

- దేశం మొత్తం కులగణన జరగాలని పార్లమెంట్‌లో మోదీని రాహుల్ నిలదీశారు
- కులగణన సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగలేదు
- కులగణన సర్వేలో పాల్గొనని కేసీఆర్, కేటీఆర్, హరీష్‌లను బహిష్కరణ చెయ్యాలి
- వారి ఇంటి ముందు మేలుకొలుపు డప్పు కొట్టాలని బీసీ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా
- గాంధీభవన్ కులగణన, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రెజంటేషన్‌లో సీఎం రేవంత్

హైదరాబాద్(జనంసాక్షి):"నేను ఆఖరి రెడ్డి సీఎంను అయినా.. ఫర్వాలేదు. మా నాయకుడు ఇచ్చిన మాట నిలబెట్టేందుకు క్రమక్షశిణ కలిగిన ముఖ్యమంత్రిగా బాధ్యత తీసుకున్నా. ఇది నా నిబద్ధత. కులగణన.. నా కోసం, నా పదవి కోసం చేయ లేదు. త్యాగానికి సిద్ధపడే.. కులాల లెక్కలు పక్కాగా తేల్చాం. మా నాయకుడి ఆదర్శం నిలబెట్టేందుకు నేను కార్యకర్తగా మిగి లేందుకు సిద్ధం" అని సీఎం రేవంత్‌రెడ్డిఅన్నారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో నిర్వహించిన కులగణన, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో సీఎం ప్రసంగించారు. ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన లీగల్లీ కన్‌వర్టెడ్ బీసీ అని ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీ పుట్టుకతో బీసీ కాదని.. ఆయన సీఎం అయ్యాక మోడీ కులాన్ని

మిగతా 2లో..

క్రమశిక్షణతోనే పదవులు

నాయకుల చుట్టూ తిరిగితే లాభంలేదు 2లో

కాంగ్రెస్ బలం..బలగం అంతా యూత్ కాంగ్రెస్సే

వారివల్లే తెలంగాణ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

యూత్‌కాంగ్రెస్ నేతల బాధ్యతస్వీకరణలో ముఖ్యమంత్రి రేవంత్

అటు ఆదాయం.. ఇటు ఉపాధి

వినూత్నంగా పర్యాటకశాఖ ప్రణాళికలు రూపొందించాలి

తెలంగాణ చరిత్రను వర్తమానానికి అనుసంధానిస్తూ..

భవిష్యత్‌కు బాటలు వేసేలా తీర్చిదిద్దాలి .. అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు 2లో

రైతులు, చేనేత కార్మికుల సంక్షేమానికి

కట్టుబడి ఉన్నాం

ఉద్యాన పంటలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుంది

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

హైదరాబాద్(జనంసాక్షి):రాష్ట్రంలో లక్షలాది సంఖ్యలో ఉన్న రైతులు, చేనేత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన వ్యవసాయ, చేనేత, హస్త కళల శాఖల ప్రీ బడ్జెట్ సమావేశంలో వారు స్పష్టం చేశారు.రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం,రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రైతు వెన్నుముక, వ్యవ సాయ ఆధారిత రాష్ట్రం ఈ అంశాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని వ్యవసాయ రంగానికి గత రాష్ట్ర బడ్జెట్లో పెద్ద మొత్తంలో కేటాయింపులు చేశాం, ఆ విధానాన్ని కొనసాగిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా రైతులకు పెట్టుబడి సాయంగా అందిస్తున్న రైతు భరోసాను కొనసాగిస్తామని ఆ మేరకు బడ్జెట్లో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఉద్యాన పంటల విస్తీర్ణం పెంపుపై దృష్టి సారించాలని మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల అధికారులను ఆదేశించారు. సాధారణ పంటలతో పోలిస్తే ఉద్యాన పంటలతో వచ్చే ఆదాయం మూడు రేట్లు ఉంటుంది, ఫలితంగా రాష్ట్ర ఆర్థిక వృద్ధి పెద్ద సంఖ్యలో ఉంటుం దని మంత్రులు వివరించారు. పూలు, కూరగాయలు, ఆయిల్ ఫామ్ వంటి

మిగతా 2లో..

పీఏసీఎస్‌ల పదవీకాలం

మరో 6 నెలలు పొడిగింపు

వార్త 2లో

ప్రణీత్‌రావుకు ఊరట



షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన కోర్టు

వార్త 2లో

అప్పులు చేయకతప్పని పరిస్థితుల్లోకి తెలంగాణ కూరుకుపోయింది

పదేళ్ల బీఆర్ఎస్, యేడాది కాంగ్రెస్‌తో ఒరిగిందేమీ లేదు

డబులింజన్ సర్కార్‌తోనే రాష్ట్ర ప్రజలకు మేలు: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

సంగారెడ్డి(జనంసాక్షి): తెలంగాణలో అప్పులతో ప్రభుత్వం నడుస్తోందని, అప్పులు లేనిదే కదలలేని స్థితికి చేరిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా పూర్తిగా వైఫల్యం అయిందని విమర్శించారు. పదేళ్ళలో బీఆర్ఎస్ పై వ్యతిరేకత వస్తే కాంగ్రెస్ పార్టీపై పది నెలల్లోనే వ్యతిరేకత పెరిగిందన్నారు. తెలంగాణ మొత్తం కల్వకుంట్ల కుటుంబం చుట్టూ తిరిగేలా పదేళ్లు పరిపాలన చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. 'రాష్ట్రంలో మార్పు రాలేదు... మారింది సీఎం, పార్టీ జెండా మాత్రమే..

మిగతా 2లో..

మహిళా జడ్జిపై ఖైదీ దాడి

రంగారెడ్డి జిల్లా కోర్టులో దుశ్చర్య

కోర్టులో కేసు విచారణ జరుగుతుండగా చెప్పు విసిరిన నిందితుడు

హైదరాబాద్ (జనంసాక్షి): హైదరాబాద్ ఎల్బీనగర్‌లోని రం గారెడ్డి జిల్లా కోర్టు హాల్‌లో గురువారం మహిళా జడ్జిపై ఓ ఖైదీ దాడి చేశాడు. హత్య కేసు విచారణ జరుగు తుండగా చెప్పు విసిరాడు.

మిగతా 2లో..

అమెరికా, భారత్ ద్వైపాక్షిక బంధం

మరింత బలోపేతం

అక్రమ వలసదారులను వెనక్కి తీసుకొస్తాం .. ఇది అన్ని దేశాల సమస్య : ప్రధాని మోదీ

- అమెరికా శాంతి చర్చలకు భారత్ పూర్తి మద్దతు
- ట్రంప్‌తో భేటీ సందర్భంగా ప్రధాని మోడీ వెల్లడి
- ఇరుదేశాల మధ్య కుదిరిన పలు కీలక ఒప్పందాలు

వాషింగ్టన్(జనంసాక్షి):అమెరికాలో వైట్ హౌస్‌లో భారత్ ప్రధాని నరేంద్ర మోదీ, డొ నాల్డ్ ట్రంప్ మధ్య రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం కీలకమైన సమావేశం జరిగింది. ట్రంప్ అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వా త, ప్రధాని మోదీతో ఆయన మొదటిసారి సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాల వాణిజ్య సంబంధాలను పెంచడం, సుంకాల సవరణ, భవిష్యత్తులో

మిగతా 2లో..

తహవ్వూర్ రాణాను అప్పగిస్తాం:ట్రంప్ 2లో

టారిఫ్‌లపై తగ్గేది లేదు

మీ చర్యలకు.. సమానంగా మా ప్రతిచర్యలుంటాయి

మోడీతో భేటీలో తేల్చేసిన ట్రంప్

వాషింగ్టన్(జనంసాక్షి): సుంకాల విషయంలో వెనక్కి తగ్గేది లేదని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తేల్చి చెప్పారు. ఇది దేశ హితం కోసం తీసుకున్న నిర్ణయమని అన్నారు. భారత్ ఎంత మిత్ర దేశమైనా.. పరస్పర పన్నుల విషయంలో తగ్గేదేలే అని సున్నితంగా తేల్చి చెప్పారు. ప్రధాని మోదీ అమెరికా పర్యటనలో భాగంగా శ్వేతసౌధంలో ఆ

మిగతా 2లో..

చైనా విషయంలో సాయం చేయమంటారా?

మోదీతో భేటీలో భారత్‌కు ట్రంప్

న్యూయార్క్(జనంసాక్షి):భారత్-చైనా మధ్య వాస్తవాధీన రేఖ వద్ద జరుగుతున్న ఘర్షణల నివారణకు సాయం చేస్తానం టూ ట్రంప్ ఆఫర్ ఇచ్చారు. దీనిని న్యూ దిల్లీ సున్నితంగా తిరస్కరించింది. మోదీ-ట్రంప్ సంయుక్త విలేకర్ల సమావేశంలో ఈ ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకొ న్నాయి.తొలుత ట్రంప్ మాట్లాడుతూ.." భారత్‌ను చూడండి.. సరిహద్దుల్లో

మిగతా 2లో..

నీళ్ల కోసం మరో సంగ్రామం

సంగమేశ్వర, బసవేశ్వర సాగునీటి ప్రాజెక్టులను కాంగ్రెస్ నిర్వీర్యం చేసింది

ఆ ఎత్తిపోతల పథకాలను పూర్తి చేసేదాకా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడదాం

రైతులకు మేలు జరిగేలా భవిష్యత్తు కార్యాచరణ చేపడతాం: హరీశ్ రావు

సంగారెడ్డి(ప్రతినిధి(జనంసాక్షి):కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చిన తర్వాత సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాల పనులు ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో అనుసరించాల్సిన కార్యాచరణపై శుక్రవా రం సంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకులతో కోకాపేట లోని తన నివాసంలో సమావేశమైన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు.సమావేశంలో ఎమ్మెల్యేలు సునితా ల క్ష్మారెడ్డి, చింతా ప్రభాకర్, మాణిక్ రావు, మాజీ ఎమ్మె ల్యేలు భూపాల్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్, మాజీ జెడ్పీ చైర్మన్ జైపాల్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారి ఆదేశాల మేరకు త్వరలో

మిగతా 2లో..

ఉనికి చాటుకోవడానికే

కేసీఆర్‌పై సీఎం ప్రేలాపనలు

కుల గణన పేరుతో రేవంత్ కుటిల రాజకీయాలు చేస్తున్నారు: హరీశ్‌రావు

హైదరాబాద్(జనంసాక్షి):కులగ ణన పేరుతో కాంగ్రెస్ నేతలు కుటిల రాజకీయాలు చేస్తున్నా రని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కులగణన సర్వేలో పాల్గొనని వారిని సమాజం నుంచి బహిష్కరించాలని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను హరీశ్‌రావు తిప్పి కొట్టారు. ఈమేరకు 'ఎక్స్' వేదికగా విమర్శ లు సంధించారు."కేసీఆర్‌కు స మాజంలో జీవించే హక్కు లేదని రేవంత్ అంటున్నారు.

మిగతా 2లో..

హెచ్-1బీ రెన్యువల్ మరింత కఠినం

న్యూయార్క్(జనంసాక్షి):అమెరికా వీసా రెన్యువల్ చేయాలనుకునే వారికి చేదు వార్త..! వీసాల పునరుద్ధరణ కోసం తీసుకొ చ్చిన 'డ్రాప్‌బాక్స్' నిబంధనలను అగ్రరాజ్యం కఠినతరం చేసినట్లు తెలుస్తోంది.ఇకపై ఈ విధానం కింద గత 12 నెలల్లో గడువుతీరిన వీసాలను మాత్రమే ఇంటర్వ్యూ లేకుండా రెన్యువల్ చేసుకునే అవకాశం ఉంటుంది. అంతకుముందు 48 నెలల కాలానికి ఈ సదుపాయం అందుబాటులో ఉండేది. తాజా నిబంధనలను తక్షణమే అమల్లోకి తెచ్చినట్లు సమాచారం.దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడనప్పటికీ.. ఇప్పటికే వీసా అప్లికేషన్ కేంద్రాల్లో కొత్త రూల్స్ ను అమలు చేస్తున్నట్లు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. తాజా నిబంధనలతో హెచ్-1బీ సహా బీ1/బీ2 వంటి నాన్‌ఇమి గ్రెంట్ వీసాదారుల దరఖాస్తులపై తీవ్ర ప్రభా వం పడనుంది. వీరు వీసా రెన్యువల్ కోసం సుదీర్ఘకాలం వేచి చూడాల్సిన పరిస్థితి నెల కొనే అవకాశం ఉంది. ఇప్పటివరకు ఉన్న

నిబంధన ప్రకారం.. గత 48 నెలల్లో వీసా గడువు ముగిసినవారు రెన్యువల్ కోసం డ్రాప్ బాక్స్ విధానంలో దరఖాస్తు చేసుకునే వీలుం డేది. అలాంటివారికి ఎలాంటి ఇంటర్వ్యూ ఉండదు. ఇప్పుడీ నిబంధనను మారుస్తూ గత 12 నెలల్లో వీసా గడువు ముగిసినవారికి మాత్రమే డ్రాప్‌బాక్స్‌లో రెన్యువల్ చేసేందుకు అనుమతి కల్పిస్తున్నారు. అంటే వీసా గడువు తీరి సంవత్సరం దాటినవారు రెన్యువల్ కోసం మళ్లీ వ్యక్తిగతంగా ఇంటర్వ్యూలకు హాజరవ్వాల్సిందే..!వాస్తవానికి కొవిడ్ ముం దు వరకు ఇంటర్వ్యూ లేకుండా వీసా పునరు ద్ధరణ కోసం ఈ 12 నెలల నిబంధనే అమ ల్లో ఉండేది. ఆ తర్వాత వీసా మంజూరు,

మిగతా 2లో..

రైతులకు శుభవార్త

19వ విడత కిసాన్ నిధుల విడుదల

24వ తేదీన రైతుల ఖాతాల్లోకి జమ

న్యూఢిల్లీ(జనంసాక్షి): రైతులకు కేంద్ర ప్రభుత్వం శు భవార్త చెప్పింది. 19వ విడత పీఎం కిసాన్ నిధుల విడుదల తేదీని ఖరారు చేసింది. ఫిబ్రవరి 24వ తేదీన రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ నిధులు జమ చేస్తామని వెల్లడించింది. ఫిబ్రవరి 24వ తేదీన ప్రధాని మోడీ బీహార్‌లోని భాగల్పూర్‌లో పర్యటిస్తారని.. ఈ సందర్భంగా ప్రత్యక్ష నగదు బదిలీ పద్ధతిలో పీఎం కిసాన్ నిధులు విడుదల చేస్తారని కేంద్ర ప్రభుత్వ తెలిపింది. అలాగే.. బీహార్‌లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
15.02.2025

నేను ఆఖరి సీఎం అయినా పరవాలేదు

బీసీలో కలిపారని వ్యాఖ్యలు చేశారు. మోడీ కులం గురించి ఆషామాషీగా చెప్పడం లేదని.. అన్ని తెలుసుకునే ఆయన కులం గురించి మాట్లాడుతున్నానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణన నివేదికను తప్పు అంటూ మోడీ, కేడీ బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. కొందరు ఆరోపిస్తున్నట్టు కులగణన సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగలేదన్నారు. ఇప్పుడు కులగణన సర్వేను తప్పు పడితే బీసీలు శాశ్వతంగా నష్టపోతారు. దేశం మొత్తం కూడా కులగణన సర్వే జరగాలని పార్లమెంట్‌లో మోదీని రాహుల్‌గాంధీ నిలదీశారని గుర్తు చేశారు. ఈ సర్వే జరగకూడదని మోదీ, కేసీఆర్ కలిసి కుట్ర చేస్తున్నారు. నరేంద్రమోదీ పుట్టుకతో బీసీ కులస్థుడు కాదు. గుజరాత్ సీఎం అయ్యాక ఆయన కులాన్ని బీసీ జాబితాలో చేర్చుకున్నారు. సర్టిఫికెట్ ప్రకారం మాత్రమే మోదీ బీసీ వ్యక్తి.. ఆయన వ్యక్తిత్వం మాత్రం అగ్ర కులం. కులగణన జరిగితే చట్ట ప్రకారం రిజర్వేషన్లు సాధించుకోవచ్చు. అధికారిక లెక్కలు ఉంటే బీసీల రిజర్వేషన్లు పెంచాలని సుప్రీంకోర్టు కూడా చెప్పొచ్చన్నారు. కులగణన సర్వే రెండో విడత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఇంటి ముందు మేలుకొలుపు డప్పు కొట్టాలని బీసీ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా. సర్వేలో పాల్గొనకపోతే సామాజిక బహిష్కరణే శిక్ష' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణనకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. కేంద్రం జన గణనతో పాటు కులగణన చెయ్యాలి. అప్పుడు కేంద్ర లెక్కలు, మా ప్రభుత్వ లెక్కలను సరిపోల్చి చూద్దామని సవాల్ విసిరారు. కులగణన సర్వేలో పాల్గొనని కేసీఆర్, కేటీఆర్, హరీష్‌లను బహిష్కరణ చెయ్యాలి.. బహిష్కరణ కోసం మీ సమక్షంలో తీర్మానం చేస్తున్నానని అన్నారు. ప్రభుత్వ సర్వే తప్పుల తడక అని బీఆర్ఎస్ చెప్పే ప్రయత్నం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మనం కుల గణన విజయవంతంగా నిర్వహించడంతో ప్రధాని మోడీపై ఒత్తిడి వస్తుందనే భయంతో మన సర్వేను తప్పుడు సర్వే అని బీజేపీ వాళ్లు అంటున్నారని ఫైర్ అయ్యారు. సర్వేలో ఎక్కడ తప్పు ఉందో చెప్పాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకులను బీసీలు నిలదీయాలని సూచించారు. బీఆర్ఎస్, బీజేపీ నేతల మాటలు వింటే బీసీలకు తీరని నష్టం జరుగుతోందన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసిన మాదిగ ఇంటలెక్చువల్ ఫోరం ప్రతినిధులు.ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ ప్రక్రియను ప్రారంభించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన మాదిగ మేధావులు ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం, ఓయూ వీసీ ప్రొఫెసర్. ఎం, కుమార్ , ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. సి. కాశీం, ప్రొఫెసర్. గడ్డం మల్లేశం, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ,తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యుడు డాక్టర్ చారకొండ వెంకటేష్ .

యంగ్ ఇండియా స్కూళ్లకు స్థలాలపై వారంలో నివేదిక ఇవ్వాలి

హైదరాబాద్(జనంసాక్షి):యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు విద్యాశాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతీ నియోజకవర్గంలో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ స్థలాల సేకరణ, ఇతర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వంద నియోజవర్గాల్లో నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా ప్రణాళికలు ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

తెలంగాణ ఉద్యమాన్ని వక్రీకరించారు

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ ఉద్యమ చరిత్రపై సమగ్రమైన పుస్తకాలు రావాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మాజీ ఎంపీ దేవేందర్‌గౌడ్ రచించిన 'విజయ తెలంగాణ' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్ జలవిహార్‌లో జరిగింది. ముఖ్యఅతిథిగా సీఎం హాజరయ్యారు."తెలంగాణ ఉద్యమంపై లోతైన చర్చ జరగాలి. ఉద్యమంలో ఎన్నో వర్గాలు పాల్గొన్నా.. ఒక కుటుంబమే పాల్గొన్నట్టు వక్రీకరించారు. దేవేందర్‌గౌడ్ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నారు. తన రాజకీయ జీవితాన్ని ఫణంగా పెట్టి ఉద్యమంలో పాల్గొన్నారు. గోదావరి జలాలు తెలంగాణలో పారించేందుకు ఆయన ఉద్యమం చేపట్టారు. దేవేందర్‌గౌడ్ పాదయాత్ర వల్లే ఆనాడు ప్రభుత్వం ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టింది. ఉద్యమం సమయంలో ప్రజలంతా టీజీ అని వాహనాలు, బోర్డులు, గుండెల మీద రాసుకున్నారు. ప్రజలు కోరుకున్న విధంగానే ఇప్పుడు టీఎస్‌ను టీజీగా మార్చాం" అని సీఎం వివరించారు.

రైతులు, చేనేత కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. జల వనరులను సంరక్షించడంతోపాటు, పంట ఉత్పత్తులు పెరిగేందుకు ఉపయోగపడే డ్రిప్పు, స్ప్రిన్క్ లర్లు సబ్సిడీపై రైతులకు అందజేయాలని తెలిపారు. చేనేత కార్మికులకు సబ్సిడీపై నూలు, విద్యుత్ సౌకర్యం వంటి పథకాలు కొనసాగించాలని మంత్రులు అధికారులకు తెలిపారు.

రైతులకు కేంద్రం శుభవార్త

మోడీ ప్రారంభిస్తారని చెప్పారు. అనంతరం భాగల్పూర్‌లో ఏర్పాటు చేసే సభలో పాల్గొని మోడీ ప్రసంగిస్తారు. పీఎం కిసాన్ నిధుల కోసం ఎదురు చూస్తోన్న రైతులకు ఇది ఒక శుభవార్త అనే చెప్పాలి. కాగా, దేశంలో చిన్న, సన్నకారు రైతులకు ఆర్థిక సహాయం చేయడం కోసం 2019లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని ప్రారంభించింది.

ఉనికి చాటుకోవడానికి కేసీఆర్‌పై సీఎం ప్రేలాపనలు

తెలంగాణను ఆవిష్కరించిన కేసీఆర్‌ను బహిష్కరిస్తారా? సమాజంలో జీవించే హక్కు ఎవరికి లేదో ప్రజలను అడుగుదామా? కొడంగల్ లేదా కొండారెడ్డిపల్లిలో అడుగుదామా? రాహుల్ గాంధీ మీద కోపాన్ని కేసీఆర్ మీద చూపిస్తే ఎట్లా? తెలంగాణ గతిని మార్చిన కేసీఆర్ స్థానం ప్రజల గుండెల్లో పదిలం. రేవంత్ ఇలాగే మాట్లాడితే సమాజంలో ఉండటానికి అర్హుడు కాదు. మా బహిష్కరణ కాదు.. రేవంత్ నిష్క్రమణకు సమయం వస్తోంది. బహిష్కరించాల్సి వస్తే ప్రజలను మోసం చేసిన సీఎంను చేయాలి.

హెచ్-1బీ రెన్యువల్ మరింత కఠినం

రెన్యువల్‌కు పడుతున్న సమయాన్ని దృష్టిలోపెట్టుకొని 2022లో ఈ 'డ్రాప్‌బాక్స్' విధానాన్ని అమల్లోకి తెచ్చారు. అప్పటినుంచి గత 48 నెలల్లో గడువు పూర్తయిన వారు కూడా ఇంటర్వ్యూ లేకుండా రెన్యువల్‌కు దరఖాస్తు చేసుకునే వీలు కల్పించారు. ఇప్పుడు ట్రంప్ సర్కారు దీన్ని మళ్లీ పాత పద్ధతికి తీసుకొచ్చింది.తాజా మార్పులతో భారత దరఖాస్తుదారులకు వీసా రెన్యువల్ మరింత ఆలస్యం కానుంది. ఇప్పటికే దిల్లీ, ముంబయి వంటి ప్రధాన నగరాల్లో బీ1/బీ2 వంటి వీసా దరఖాస్తుదారులు ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్‌ల కోసం 440 రోజులకు పైగా నిరీక్షిస్తున్నారు. ఇప్పుడు మరింత ఎక్కువమంది ఇంటర్వ్యూలకు వస్తే ఈ వీసాల జారీ ఇంకా ఆలస్యం కానుంది. డ్రాప్‌బాక్స్‌పై ఆధారపడుతున్న బిజినెస్ ట్రావెలర్స్, వృత్తినిపుణులు వీసాల (హెచ్-1బీ) పునరుద్ధరణకు ఇంటర్వ్యూ స్లాట్ల కోసం ఎదురుచూడాల్సివస్తుంది.

అప్పులు చేయకతప్పని పరిస్థితుల్లోకి తెలంగాణ కూరుకుపోయింది

పరిపాలన మాత్రం అలానే ఉందని అన్నారు. బీజేపీ మాత్రమే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. బీజేపీ అభ్యర్థులు గెలిస్తే ప్రశ్నించే గొంతుకగా శాసనమండలిలో ఉంటారన్నారు. బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిని నిర్వీర్యం చేసిందని వ్యాఖ్యలు చేశారు. .

తెలంగాణలో పీఏసీఎస్‌ల పదవీకాలం మరో ఆరు నెలలు పొడిగింపు

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) పాలకవర్గ గడువును పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 904 సహకార సంఘాల కాలపరిమితి, 9 డీసీసీబీ చైర్మన్ల పదవీకాలాన్ని మరో ఆరు నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పాలకవర్గ పదవీకాలానికి ఆరు నెలల ముందే ఎన్నికల ప్రక్రియ మొదలవుతుంది. ఫిబ్రవరి 15 నాటికే గడువు ముగుస్తున్నా ఇంత వరకు రాష్ట్ర సహకార సంఘాల రిజిస్ట్రార్ నుంచి ఎలాంటి ప్రకటన విడుదల కాలేదు. ఈ నేపథ్యంలో సహకార సంఘాల పాలకవర్గ గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

నీళ్ల కోసం మరో సంగ్రామం

చేసే పోరాటం గురించి ఈ సమావేశంలో చర్చించారు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టు పనులను వెంటనే పూర్తి చేయాలనే డిమాండ్ తో, ఆ ప్రాజెక్టుల నిర్దేశిత ఆయకట్టు ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు. రెండేళ్ల క్రితం 2022 ఫిబ్రవరి 21న నారాయణ్ ఖేడ్ లో అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఈ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసారు. అధికారంలోకి వచ్చి 14నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ పార్టీ ఆ ప్రాజెక్టుల వైపు తొంగి కూడా చూడలేదు. దీంతో సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్, ఆందోల్, సంగారెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గ ప్రజల సాగు నీరు కలగానే మారింది. దీంతో ప్రభుత్వంలో కదలిక తెచ్చి, ప్రాజెక్టులు పూర్తి చేయించి, దాదాపు 4 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంగమేశ్వర, బసవేశ్వర సాగునీటి ప్రాజెక్టులపై పోరాటానికి సిద్ధం అవుదామని పిలుపునిచ్చారు.

క్రమశిక్షణతోనే పదవులు

హైదరాబాద్(జనంసాక్షి):ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్‌పై ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. చందరబాబు, కెసిఆర్ లాంటి వారంతా యూత్ కాంగ్రెస్ నుంచి వచ్చిన వారేనని అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో జరిగిన యువజన కాంగ్రెస్ నేతల ప్రమాణస్వీకార కార్యక్రమానికి సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు, కేసీఆర్ యూత్ కాంగ్రెస్ నుంచే వచ్చారని.. వీరితో పాటు పార్టీలోని అగ్ర నాయకులు అంతా యూత్ కాంగ్రెస్ నుంచి వచ్చిన వారేనని.. అది యూత్ కాంగ్రెస్‌కు ఉన్న పవర్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ బలం, బలగమని.. యూత్ కాంగ్రెస్ శక్తి ఏమిటో మాకు తెలుసని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జక్కిడి శివచరణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మిట్టపలి వెంకటేష్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కష్టపడి పని చేస్తే పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని.. అనిల్ యాదవ్, బల్మూరి వెంకటే ఇందుకు నిదర్శమని అన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వీరిద్దరికి

పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. కొందరు పదవులు రావడం లేదని నిరాశ చెందుతున్నారు.. టైమ్ వచ్చినప్పుడు అవకాశాలు వస్తాయి.. ఎవరూ పోరాటం ఆపొద్దని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయనంత రుణమాఫీ చేశామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసి చూపించామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం.. భూమి లేని వ్యవసాయ కూలీలకు రైతు ఆత్మీయ భరోసా కింద ర.12 వేలు ఇస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవం కోసం ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్రూమ్ పేరుతో కేసీఆర్ ఊరించి మోసం చేశారని.. ఆయన మోసం చేశారు కాబట్టే ప్రజలు మనకు అధికారం ఇచ్చారని అన్నారు. ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని.. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్ దేనని అన్నారు. మాకు పాలనే సరిపోతుందని.. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మీరే తీసుకెళ్లాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన ప్రతీ కార్యకర్తకు పదవి ఇస్తామన్నారు. డబ్బులతోనే గెలిచే అవకాశం ఉంటే.. కేసీఆర్ 100 సీట్లు గెలిచే వారని.. సొమ్ముతోనే ఎన్నికల్లో గెలుస్తామనే భ్రమ వీడండని సూచించారు. ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై పోరాడండని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలిచే విధంగా ప్రతీ కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం పోరాడిన అందరికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు ఇస్తామన్నారు. '37 కార్పొరేషన్లకు చైర్మన్లు, అనుబంధ విభాగాలకు అధ్యక్షులను నియమించాం. ప్రతి పేదవాడు ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5లక్షలు ఇస్తున్నాం. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్‌పై ఉంది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత ఎక్కువగా పాల్గొనాలి. పార్టీలో కష్టపడితే తప్పకుండా ఫలితం ఉంటుందన్నారు.

అటు ఆదాయం.. ఇటు ఉపాధి

వినూత్నంగా పర్యాటకశాఖ ప్రణాళికలు రూపొందించాలి

హైదరాబాద్(జనంసాక్షి):
రాష్ట్రానికి ఆదాయం సమకూర్చడమే కాకుండా ఎక్కడికక్కడ యువతకు ఉపాధి కల్పించే వనరుగా పర్యాటక శాఖ ప్రణాళికలు ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఘనమైన తెలంగాణ చరిత్రను వర్తమానానికి అనుసంధానిస్తూ.. భవిష్యత్‌కు బాటలు వేసేలా పర్యాటక శాఖను తీర్చిదిద్దాలని సూచించారు.పర్యాటక శాఖ కార్యాచరణపై ముఖ్యమంత్రి ఉన్నతాధికారుల సమావేశంలో సమీక్షించారు. పర్యాటకులను ఆకర్షించే వనరులు తెలంగాణలో ఉన్నప్పటికీ గతంలో సరైన ప్రణాళికలు అమలు చేయని కారణంగా ఆ రంగంలో ఆశించిన ప్రగతి కనిపించలేదని చెప్పారు. పర్యాటక శాఖ పాలసీకి తుది రూపు ఇచ్చే సమయంలో అటవీ, ఐటీ, విద్యుత్, టీజీ ఐఐసీ, వైద్య, క్రీడల శాఖలతో సమన్వయం చేసుకోవాలని, ఒక శాఖ విధానాలు మరో శాఖ విధానాలకు ఆటంకంగా ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి గారు అధికారులకు సూచించారు. సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టే వారికి ప్రోత్సాహాకాలు కల్పించాలి. నాగార్జున సాగర్ బ్యాక్ వాటర్‌లో బోట్ హౌస్ అందుబాటులో ఉంచాలి. డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు తెలంగాణను వేదికగా మార్చాలని సూచించారు. ఆలయాలు, పులుల అభయారణ్యాలకు పర్యాటకంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉందని గుర్తుచేస్తూ ఆ దిశగా దృష్టి సారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలం, సలేశ్వరం, రామప్ప వంటి ఆలయాలు, మల్లెల తీర్థం, బొగత జలపాతాలు, బౌద్ధ స్తూపాలు, జైన ఆలయాలు ఇలా ప్రతి పర్యాటక ప్రదేశంలో వసతులు మెరుగుపర్చడంతో పాటు సరైన ప్రచారం కల్పించాలని సూచించారు. భువనగిరి కోట రోప్ వే పనులపైనా సీఎం ఆరా తీశారు. భూ సేకరణలో కొంత జాప్యం జరిగిందని... ఇప్పుడు భూ సేకరణ పూర్తయినందున త్వరలో టెండర్లు పిలుస్తామని అధికారులు సీఎంకు వివరించారు. రోప్ వే పనులకు టెండర్లు పిలవడంతో పాటు కోటపై ఉన్న చారిత్రక కట్టడాల రోప్ వే పనులకు టెండర్లు పిలవడంతో పాటు కోటపై ఉన్న చారిత్రక కట్టడాల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. అడ్వెంచర్ స్పోర్ట్స్‌కు పర్యాటక శాఖలో ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం అన్నారు. వైద్య అవసరాలకు విదేశాల నుంచి వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పర్యాటకుల్లా వచ్చిపోయేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పర్యాటక శాఖకు బడ్జెట్ కేటాయింపులు పెరిగేలా చూస్తామని తెలిపారు.

మహిళా జడ్జిపై ఖైదీ దాడి..

ఈ దుశ్చర్యతో ఆగ్రహానికి గురైన న్యాయవాదులు నిందితుడికి దేహశుద్ధి చేశారు. చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న అత్తాపూర్ సిఖ్ విలేజ్‌కు చెందిన కరణ్‌సింగ్ అలియాస్ సర్దార్ చీమకొర్తి(22) నార్సింగి ఠాణా పరిధిలో ఓఆర్ఆర్ సమీపంలో 2023 జనవరి 5న అర్ధరాత్రి దారిదోపిడీ చేస్తూ... కత్తితో పొడిచి ఒకరిని హత్య చేశాడు. అక్కడి నుంచి పారిపోయి జగద్గిరిగుట్టలో తలదాచుకున్నాడు. మరుసటి రోజు అతడిని అరెస్టు చేసేందుకు ఎస్‌వోటీ పోలీసులు వెళ్లగా ఇద్దరిపై తల్వార్‌తో దాడి చేశాడు. కానిస్టేబుళ్ల ఫిర్యాదుతో హత్యాయత్నం కేసు నమోదైంది. అనంతరం రిమాండ్‌కు తరలించారు. పోలీసులపై హత్యాయత్నం కేసులో మహిళా జడ్జి బుధవారం(ఈ నెల 12న) కరణ్ సింగ్‌కు జీవితఖైదు విధించారు. నార్సింగి హత్య కేసు విచారణ నిమిత్తం పోలీసులు గురువారం మళ్లీ కోర్టులో హాజరుపరిచారు. అయితే, జైలులో ఎదురవుతున్న ఇబ్బందులను చెప్పుకొంటానని జడ్జిని అతడు అభ్యర్థించాడు. ఆమె అంగీకరించడంతో ఎస్కార్ట్ పోలీసులు ఖైదీని జడ్జి సమీపంలోకి తీసుకెళ్లారు. జీవితఖైదు శిక్షను మనసులో పెట్టుకుని... దగ్గరికి వస్తూనే తన చెప్పును తీసి జడ్జిపైకి విసిరాడు. తర్వాత జడ్జిని, ఆమె కుటుంబాన్ని అంతుచూస్తానని బెదిరించాడు. అనూహ్య పరిణామంతో షాక్‌కు గురైన జడ్జి తప్పించుకొని, అక్కడే నిల్చున్నారు. అప్రమత్తమైన పోలీసులు అతన్ని పక్క గదిలోకి తీసుకెళ్లారు. ఘటనతో ఆవేశానికి లోనైన న్యాయవాదులు కరణ్‌సింగ్‌కు దేహశుద్ధి చేశారు. ఈ క్రమంలో జరిగిన పెనుగులాటలో ఎల్బీనగర్ ఎస్‌హెచ్‌వో వినోద్‌కు స్వల్ప గాయాలయ్యాయి. తర్వాత పోలీసులు కరణ్‌సింగ్‌ను చర్లపల్లి జైలుకు తరలించారు. అనంతరం విషయాన్ని మహిళా జడ్జి... జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శశిధర్‌రెడ్డికి వివరించారు. ఘటనపై న్యాయస్థానం పరిపాలనాధికారి ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు.

మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావుకు ఊరట

హైదరాబాద్(జనంసాక్షి):సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ డీఎస్పీ ప్రణీత్ రావుకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది నాంపల్లి సెషన్స్ కోర్టు. లక్ష రూపాలతో పాటు రెండు పూచికత్తులు సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. అలాగే పోలీసుల విచారణకు సహకరించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. అలాగే ఈ కేసులో సాక్షులను ప్రభావితం చేయవద్దని ఆదేశించింది. ఈ కేసులో ఇప్పటికే ఏఎస్పీలు తిరుపతన్న, భుజంగరావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీజీపీ రాధాకిషన్ రావు బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే. ఈ కేసులో అరెస్ట్ అయిన ప్రణీత్ రావు దాదాపు 11 నెలల పాటు రిమాండ్ ఖైదీగా ఉన్నారు. బెయిల్ మంజూరు చేయాల్సిందిగా నాంపల్లి కోర్టును ఆశ్రయించారు ఏ2 నిందితుడు ప్రణీత్‌రావు. ఈ పిటిషన్‌పై పలు మార్లు విచారణ జరిపిన న్యాయస్థానం ఎట్టకేలకు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈనెల 11న ప్రణీత్ రావు తరపున న్యాయవాది ఉమామహేశ్వరరావు 1వ అదనపు జిల్లా కోర్టులో వాదనలు పూర్తి చేశారు. అయితే ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబశివారెడ్డి గైర్హాజరు కావడంతో పీపీ వాదనల కోసం విచారణను ఈరోజుకు వాయిదా వేస్తూ జడ్జీ రమాకాంత్ ఉత్తర్వులు జారీ చేశారు.

అమెరికా, భారత్ ద్వైపాక్షిక బంధం మరింత బలోపేతం

భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై చర్చలు సాగాయి. ప్రధాని మోదీ మాట్లాడుతూ భారత్ ఎప్పటికీ శాంతి వైపే ఉంటుందని, శాంతి కోసం చేసే చర్యలకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. జాతీయ ప్రయోజనాలు, శాంతి కోసం చేసే ప్రయత్నాల విషయంలో భారత్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ క్రమంలో భారత్-అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. భారత్, అమెరికా సుసంపన్న ప్రజాస్వామ్య దేశాలుగా నిలవాలని, మానవాళి సంక్షేమం కోసం కలిసి పనిచేస్తే, అది ప్రపంచానికి మంచి మార్గదర్శకత్వం అవుతుందని మోదీ అన్నారు. ఎలాన్ మస్క్‌తో మోదీ బేటీ. స్పేస్, టెక్నాలజీ, మొబిలిటీ, ఇన్నోవేషన్ వంటి రంగాలలో భారత్ చేసే సంస్కరణలు, గవర్నమెంట్, మాక్సిమమ్ గవర్నెన్స్ వైపుగా చేయగలిగే ప్రయత్నాల గురించి ఎలాన్ మస్క్‌తో చర్చించానని ప్రధాని మోదీ తెలిపారు. ప్రధాని మోదీ అక్రమ వలసదారులపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. అక్రమ వలసదారులకు దేశంలో ఉండే హక్కు రాదు. ఇది అంతర్జాతీయ సమస్య. ఏ దేశం అయినా తమ హోదాను పాటించాల్సి ఉంటుందని తెలిపారు. అమెరికాలో భారత రాయబార కార్యాలయాలను మరింత విస్తరించడానికి ప్రధాని మోదీ నిర్ణయం తీసుకున్నారు. మరిన్ని భారత రాయబార కార్యాలయాల విషయంలో లాస్‌ఏంజెల్స్, బోస్టన్ నగరాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామని ప్రధాని ప్రకటించారు. కాగా ప్రధాని మోదీతో పాటు ఈ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కూడా పాల్గొన్నారు. అమెరికా పర్యటనకు విచ్చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆత్మీయ ఆతిథ్యమిచ్చారు. అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధంలో వీరిద్దరూ భేటీ అయ్యారు. ఈసందర్భంగా భారత ప్రధానికి ట్రంప్ ప్రత్యేక బహుమతి అందజేశారు. తాను స్వయంగా రాసిన 'అవర్ జర్నీ టుగెదర్' అనే పుస్తకాన్ని కానుకగా ఇచ్చారు. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో చోటుచేసుకున్న కీలక సందర్భాలు, ప్రధాన ఈవెంట్లతో కూడిన ఫొటోబుక్ ఇది. ఇందులో ప్రధాని మోదీ 2019 నాటి అమెరికా పర్యటనలో నిర్వహించిన 'హౌడీ మోదీ', ఆ తర్వాత 2020లో ట్రంప్ భారత్‌కు విచ్చేసినప్పుడు ఏర్పాటుచేసిన 'నమస్తే ట్రంప్' కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు కూడా ఉన్నాయి. ఈ పుస్తకంపై 'మిస్టర్ ప్రైమ్ మినిస్టర్, యూ ఆర్ గ్రేట్' అని రాసి ట్రంప్ సంతకం చేశారు. అనంతరం పుస్తకంలోని పేజీలను తిప్పుతూ వీరిద్దరూ ఉన్న ఫొటోలను మోదీకి ఆయన చూపించారు. అనంతరం అమెరికా అధ్యక్షుడు మాట్లాడుతూ.. 'భారత ప్రధానికి ఆతిథ్యం ఇవ్వడం చాలా గౌరవంగా భావిస్తున్నా. చాలాకాలం నుంచి ఆయన నాకు గొప్ప స్నేహితుడు. మా మధ్య మంచి అనుబంధం ఉంది' అని కొనియాడారు. అటు మోదీ కూడా ఆయనపై ప్రశంసలు కురిపించారు. 'అమెరికా అధ్యక్షుడి నుంచి నేను నేర్చుకున్నది ఏంటంటే.. ఆయన దేశ ప్రయోజనాలకు అత్యున్నత ప్రాధాన్యమిస్తారు. ఇది అభినందించదగ్గ విషయం. ఆయన లాగే నేను కూడా భారత ప్రయోజనాలకే అధిక ప్రాముఖ్యతనిస్తా' అని భారత ప్రధాని తెలిపారు. ట్రంప్‌తో భేటీ సందర్భంగా మోదీ పలు ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. అనంతరం వీరిద్దరూ సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఇరు దేశాల పరస్పర వాణిజ్య, రక్షణబంధం బలోపేతానికి కట్టుబడి ఉన్నట్లు దేశాధినేతలు తెలిపారు. అమెరికా పర్యటనను ముగించుకొని ప్రధాని మోదీ భారత్‌కు తిరుగుపయనమయ్యారు.భారత ప్రధాని మోదీని అద్భుతమైన నాయకత్వం ఉన్న వ్యక్తిగా ట్రంప్ అభివర్ణించారు. ఈ క్రమంలో భార

మిర్చికి కనీస మద్దతు ధర రూ.25 వేలు ఇవ్వాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : మిర్చికి కనీస మద్దతు ధర రూ.25 వేలు ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో రైతులు పండించిన మిర్చికి ధర దారుణంగా పడిపోతున్నదని, క్వింటాల్‌కు రూ25,000 వుండాల్సిన పరిస్థితి నుండి రూ.12,000లకు తగ్గించి వ్యాపారులు రైతులకు గిట్టుబాటు లేకుండా చేస్తున్నారని, ఫలితంగా మిర్చి రైతుల ఆత్మహత్యలు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకోగా ఒక రైతు గుండెపోటుతో మరణించారని గుర్తు చేశారు. మిర్చి బోర్డును ఏర్పాటు చేసి మద్దతు ధర నిర్ణయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయాలని, మార్క్‌ఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంటకాలంలో వ్యాపారులు మార్కెట్లల్లో ధరలు తగ్గించడం, రైతుల నుండి సరుకు వ్యాపారులకు చేరిన తర్వాత ధరలను రెట్టింపు చేస్తున్నారని, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో మిరప పంట క్వింటాల్‌కు కనీస మద్దతు ధర రూ.15,000లు ఇస్తామని ప్రకటించారని తెలిపారు. ఒకవైపు వ్యవసాయ ఖర్చులు పెరిగాయని, మరోవైపు దిగుబడులు బాగా తగ్గాయని తెలిపారు. ఎకరాకు 30,40 క్వింటాళ్ళు దిగుబడి రావాల్సి ఉండగా క్రిమి, కీటకాల వల్ల ఎకరాకు దిగుబడి 12 క్వింటాళ్ళకు తగ్గిందని, ఎకరాకు పెట్టుబడి రూ.1.5లక్షల నుండి రూ.2.00లక్షల వరకు పెట్టారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరల ప్రకారం పెట్టిన పెట్టుబడులు కూడా రాని స్థితి ఉందని, దీంతో వివిధ జిల్లాల్లో రైతులు ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకొని క్వింటాల్‌కు రూ.25,000లు ధర ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ మార్కెట్లలో ప్రభుత్వ నియంత్రణ పెరగాలి. అంతర్జాతీయ మార్కెట్‌లో మిరపకు మంచి ధర వున్నందున వ్యాపారులకు పోటీగా మార్క్‌ఫెడ్ రూ.25,000లు క్వింటాల్‌కు కొనుగోలు చేసినప్పటికీ ఎలాంటి నష్టం రాదని, రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

మోడీ సర్కార్‌కు తెలంగాణ ప్రజాగ్రహం తప్పదు

- కేంద్రం వివక్షతపై దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాల్సిందే
- తెలంగాణపై కేంద్రం సవతి తల్లి ప్రేమ
- కేంద్రం నిధులు ఇవ్వదు.. విభజన హామీలు అమలు చేయదు
- కేంద్రంపై ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తాం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రానికి నయా పైసా నిధులు ఇవ్వకుండా, రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను అమలు చేయకుండా వివక్షత చూపుతున్న బీజేపీ నేతృత్వంలోని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజాగ్రహం తప్పదు అని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి హెచ్చరించారు. శుక్రవారం బిఆర్ అంబేద్కర్ సచివాలయ మీడియా సెంటర్ లో చిన్నారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను చూపిస్తోందని చిన్నారెడ్డి ఆరోపించారు. పార్లమెంట్లో బిల్లు పాస్ అయి రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిసారి అక్కసును వెళ్ళగక్కుతూనే ఉన్నారని చిన్నారెడ్డి అన్నారు. ఆ అక్కసును మనసులో పెట్టుకుని ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణపై కక్ష సాధిస్తున్నారని చిన్నారెడ్డి ఆరోపించారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అయినప్పటికీ పార్లమెంటులో బిల్లు పెట్టినపుడు బీజేపీ కూడా మద్దతు ఇచ్చిందన్న విషయం ప్రధాని నరేంద్ర మోడీకి గుర్తు పెట్టుకోవాలని చిన్నారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రూ. 15,000 వేల కోట్ల మిగులు బడ్జెట్ తో ఉందని, టీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఏడున్నర లక్షల కోట్ల రూపాయలు అప్పులు మిగిల్చిందని చిన్నారెడ్డి చెప్పారు. టీఆర్ఎస్ ప్రభుత్వానికి పాలన చాతకాక రాష్ట్రాన్ని అప్పులు ఊబిలో నెట్టివేసిందని చిన్నారెడ్డి అన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది టీఆర్ఎస్ ప్రభుత్వం అని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ నేరుగా ఎందుకు చెప్పలేక పోయారని చిన్నారెడ్డి ప్రశ్నించారు. రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలని చిన్నారెడ్డి కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బయ్యారంలో ఉక్కు కర్మాగారం, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని, గిరిజన, హార్టికల్చర్ యూనివర్సిటీలకు నిధులు విడుదల చేయాలని, కొత్తగా రోడ్లు, రైల్వే లైన్స్ ను ఏర్పాటు చేయాలని, నాలుగు వేల మెగా వాట్స్ విద్యుత్ ఉత్పత్తిలో మిగిలిన 2,400 మెగా వాట్స్ విద్యుత్ ఉత్పత్తికి సహకరించాలని, నవోదయ, కేంద్రీయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలని, షెడ్యూల్ 9, 10 లోని అంశాలను అమలు చేయాలని చిన్నారెడ్డి కేంద్ర ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆర్.ఆర్.ఆర్. ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని కోరారు. కేంద్రం వివక్షత్తపై దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాల్సిందే అని చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. కేంద్రంపై ఉద్యమ కార్యాచరణను రూపొందించుకోవాల్సిందే అని చిన్నారెడ్డి పేర్కొన్నారు.

జర్నలిస్టు అరెస్టు అక్రమం

- మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి, ఫిబ్రవరి 14(జనంసాక్షి) : ప్రజాస్వామ్యానికి మూల స్తంభంగా నిలుస్తున్న జర్నలిస్టు అక్రమ అరెస్టు అప్రజాస్వామికమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని బషీరభాగ్ సైబర్ క్రైమ్ కార్యాలయానికి డీసీపీ, క్రైమ్ అధికారులతో మాజీ మంత్రి దయాకర్ రావు మాట్లాడారు. అనంతరం అక్కడే ఉన్న రాజ్ కుమార్ కు ధైర్యం చెప్పారు. అర్జీటీవీ జర్నలిస్టు రాజ్కుమార్ను అరెస్టు చేయడం దారుణమన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నించే జర్నలిస్టుపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందికి గురిచేయడం రేవంత్రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనం అన్నారు. రాజ్ కుమార్ పై కేసులు ఎత్తివేసి బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఎరువులను అందుబాటులో ఉంచాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : ఎరువుల బ్లాక్ మార్కెటీర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇప్పటికైనా వ్యవసాయ శాఖ మేల్కొని యుద్ధప్రాతిపదికన ఎరువులను అందుబాటులో పెట్టాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ డిమాండ్ చేశారు. వ్యవసాయం చేస్తున్న రైతులను నష్టపరిచే విధంగా ఎరువుల ధరలు పెంచడం, బ్లాక్ మార్కెట్ చేయడం, కృత్రిమ కొరత సృష్టించడం వలన ఉత్పత్తికి నష్టం వాటిల్లుతుందని తెలిపారు. యాసంగి పంటలకు మొత్తం 18 లక్షల టన్నుల ఎరువులు కావాలని, ఇందులో 10 లక్షల టన్నులు యూరియా, 5.5 లక్షల టన్నులు కాంప్లెక్స్ కాగా, మిగిలినవి డిఎపి, పొటాష్, సూపర్ ఫాస్ఫెట్ ఎరువులు అవసరమని, ప్రస్తుత పంటలకు యూరియా వేయాలని, ఈ వారం 10 రోజులలో యూరియా వేయకుంటే మొక్కల ఎదుగుదలతోపాటు గింజల ఎదుగుదల కూడా రాదని తెలిపారు. వరి పంట వేసిన జిల్లాలలో కృత్రిమ యూరియా కొరతను సృష్టించి బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నారని, దీనివల్ల పంటల దిగుబడి దెబ్బతినే ప్రమాదం ఉందని, జిల్లా వ్యవసాయ శాఖాధికారులు (జెడిఏ)లు కూడా బాధ్యత వహించాలని, ప్రభుత్వ సంస్థల ద్వారా, సహకార సంఘాల ద్వారా ముందస్తుగా ఎరువుల నిల్వలను పెట్టాలని, ఒకవైపు బ్యాంకులలో అప్పులు ఇవ్వకున్నా అధిక వడ్డీలకు తెచ్చి వ్యవసాయం చేస్తున్న రైతులను నష్టపరిచే విధంగా ఎరువుల ధరలు పెంచడం, బ్లాక్ మార్కెట్ చేయడం, కృత్రిమ కొరత సృష్టించడం వల్ల ఉత్పత్తికి నష్టం వాటిల్లుతుందని, వ్యవసాయ శాఖ, సహకార శాఖ, వాణిజ్య శాఖ సమన్వయంతో వరి పంట వేసిన ప్రాంతాలలో రైతులకు కావాలసిన ఎరువులను అందుబాటులో పెట్టాలని డిమాండ్ చేశారు.

సీసీఐ కొనుగోళ్ల అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి

- వెయ్యి కోట్ల అవినీతి జరిగింది
- నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపణ

వరంగల్, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలో సీసీఐ, వ్యవసాయశాఖ మధ్య దళారులు, పెట్టుబడి దారులు,మార్కెట్ అదికారులు కుమ్మక్కై పెద్ద ఎత్తున కొనుగోళ్ళ విషయంలో పత్తి రైతులకు అన్యాయం చేసారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. వందల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని, తక్కువ ధరకే రైతుల పత్తిని కొనుగోలు చేయడం,రైతు వివరాలను వ్యవసాయశాఖ అదికారులు సేకరణ చేపట్టకపోవడం లొసుగుగా చేసుకుని ప్రైవేట్ వ్యాపారులు మార్కెట్ వచ్చిన పత్తిని మద్దతు ధర చెల్లించకుండా 5 – 6 వేల రూపాయలకు మాత్రమే కొనుగోలు చేసారని తెలిపారు. పత్తి రైతులు నేరుగా సీసీఐ కి అమ్మలేని లొసుగును ఆసరాగా చేసుకుని క్వింటాలుకు 7521/- రూపాయల మద్దతు ధర రావాల్సిన రైతుకు 5 నుండి 6 వేలు రావడంతో రైతులు కుదేలయ్యారని, 7 మార్కెట్ల కార్యదర్శులను ఇటీవల సస్పెండ్ చేయడమే ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చని అన్నారు. రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ మార్కెట్లలో ఈ కుంభకోణం జరిగిందని, రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలువుదోపిడీ చేసిందని, ముఖ్యమంత్రి,వ్యవసాయ శాఖ మంత్రి వెంటనే స్పందించి ప్రకటన చేయాలని, రైతులను మార్కెట్ కార్యదర్శులు మధ్యవర్తులు, సీసీఐ అదికారులతో కలిసి రైతులను మోసం చేసారని, క్వింటాలుకు 2 వేల రూపాయల దోపిడీ జరిగిందని, 5 లక్షల టన్నుల పత్తి కొనుగోళ్ళలో అవినీతి జరిగినట్టు ఆధారాలు బయటికొచ్చాయని తెలిపారు. కేసీఆర్ పాలనలో మార్కెట్లో ఏనాడూ ఎలాంటి ఆరోపణలు రాలేదని, నిత్యం సమీక్షలు,సమావేశాలతో మార్కెటింగ్ వ్యవస్థ అద్భుతంగా పనిచేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ రకమైన కుంభకోణానికి పాల్పడిందని తెఇలపారు. ఈ కుంభకోణంపై సీబీఐ విచారణ జరపాలి..కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖమంత్రికి చిత్తశుద్ధి ఉంటే విచారణ జరపాలని, కుమ్మక్కై రైతులను దోపిడీ చేసిన డబ్బును కక్కించాలని, రైతులకు ఆ డబ్బును అందజేసి న్యాయం చేయాలని, దీనిపై బీఆర్ఎస్ పోరాటం చేస్తుంది.సంబందిత అదికారికి రాతపూర్వక ఫిర్యాదు అందజేస్తామని తెలిపారు.

హైబీజ్ బిజినెస్ అవార్డు అందుకున్న డాక్టర్ అఖిల్ హెల్త్ సైన్స్

- అవార్డును బహూకరించిన మంత్రి శ్రీధర్ బాబు
- అఖిల్ హెల్త్ సైన్స్ సేవలు అభినందనీయం

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : హెల్త్ అండ్ వెల్నెస్ రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న డాక్టర్ అఖిల్ హెల్త్ సైన్స్ వారిని ప్రతిష్టాత్మకమైన బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డుతో హైబీస్ సత్కరించింది. బుధవారం నోవాటెల్ హెూటల్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన బిజినెస్ ఎక్సలెన్సీ అవార్డు సెకండ్ ఎడిషన్ లో భాగంగా ఈ అవార్డును అందించారు. రాష్ట్ర పారిశ్రామిక ఐటీ రంగ మంత్రి డి శ్రీధర్ బాబు చేతులమీదుగా డాక్టర్ అఖిల్ హెల్త్ సైన్సెస్ సీఈవో డాక్టర్ కావ్యా కొమ్ము అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సుచిర్ ఇండియా గ్రూప్ సిఇవో లయన్ కిరణ్, సైబర్ సిటీ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ సంస్థ ఎండి వేణు వినోద్, భారతి సిమెంట్స్ మార్కెటింగ్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి , మహా న్యూస్ చైర్మన్ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. తాము చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డ్ ను ఇచ్చినందుకు కంపెనీ చైర్మన్ డాక్టర్ సూర్య సాయి అఖిల్ గారు ఆనందం వ్యక్తం చేసారు. ఇంతటి గొప్ప అవార్డు ను ఇచ్చినందుకు హైబిజ్ టీవీ వారికి కృతజ్ఞతలు వ్యక్తం చేసారు.

కోళ్ల దుకాణాల్లో ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు

- తనిఖీల్లో నాణ్యతలేని చికెన్ గుర్తింపు..
- 500 క్వింటాళ్లకు పైగా కుళ్లిన చికెన్ సీజ్

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాపిస్తోండటంతో తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ అయింది. ఈ నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు శుక్రవారం తనిఖీలు చేపట్టారు. నాణ్యతగా లేని చికెన్ అమ్మకాలు చేస్తున్న వ్యాపారులపై కొరడా ఝుళిపించారు.. పలుమార్లు హెచ్చరించినప్పటికీ వ్యాపారుల ధోరణి మారకపోవడంతో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అధికారులు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. రసూల్‌పురలోని అన్నానగర్‌లో చికెన్ షాపుల్లో అధికారులు సోదాలు చేశారు. ఈ తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. పలు చికెన్ షాపుల్లో కుళ్లిన చికెన్ భారీగా బయటపడింది. సుమారుగా 500 క్వింటాలకు పైగా కుళ్లిన చికెన్‌ను అధికారులు సీజ్ చేశారు. కుళ్లిన చికెన్ భారీగా బయటపడటం చూసి షాకుకు గురయ్యారు. ఇది వివిధ సెంటర్లకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కనుక్కోన్నారు. వైన్ షాపులు, బార్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు తక్కువ ధరలకు అమ్ముతున్నట్లు అధికారులు గుర్తించారు. మూడు నెలల పాటు కెమికల్స్ కలిపి కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ ఉంచుతున్నట్లు వెల్లడించారు. చికెన్ పాడవకుండా ప్రమాదకరమైన ఫార్మలిన్ కలుపుతున్నట్లు నిర్ధారించారు. బర్డ్ ఫ్లూ వైరస్ కంటే ప్రమాదకరమైన కెమికల్స్ కలుస్తున్నాయంటూ అధికారులు గుర్తించారు. గతంలో ఇదే షాపుల్లో భారీగా కుళ్లిన చికెన్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు పట్టికున్నారు. చికెన్ షాపుల లైసెన్సు రద్దు చేశారు. వ్యాపారులపై ఫుడ్ సేఫ్టీ అధికారులు కేసు నమోదు చేశారు. కుళ్లిన చికెన్ అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారులు హెచ్చరించారు. బర్డ్ ఫ్లూ వైరస్ సహజంగా జంతువులు, పక్షుల నుంచి మనుషులకు సోకుతుంది. అధికంగా కోళ్ల నుంచి వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నాయి బర్డ్ ఫ్లూ బారినపడ్డ జంతువులు, పక్షులకు దగ్గరగా ఎక్కువసేపు ఉన్నా కూడా బర్డ్ ఫ్లూ వస్తుంది. ఈ వ్యాధి సోకిన కోళ్లను తిన్నా మనుషులకు వ్యాపించే అవకాశాలున్నాయి. చికెన్‌ను బాగా శుభ్రం చేసి ఉడికించడం ద్వారా అందులోని వైరస్ చనిపోతుంది. ఉడికీ ఉడకని చికెన్ తినడం వల్ల ఇది మనుషులకు వ్యాపించే ప్రమాదం ఉంది. అందుకే ప్రస్తుతం బర్డ్ ఫ్లూ వ్యాప్తి ఎక్కువగా ఉండటంతో చికెన్ తినకపోవడమే మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

న్యాయమూర్తిపై దాడి చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) : రంగారెడ్డి జిల్లా కోర్టులో మహిళా జడ్జీపై దాడి చేసిన నిందితుడిని వెంటనే శిక్షించాలని ఆగ్రహం వ్యక్తం చేస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలో న్యాయవాదులు అదిలాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తమ విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా కోర్టులో మహిళా న్యాయమూర్తి పై ఖైదీ కోర్టు లోనే దాడికి పాల్పడడం జరిగిందన్నారు. న్యాయ వ్యవస్థ పైనే ఇలాంటి ఘటనలకు పాల్పడడం బాధాకరం అన్నారు. ఈ చర్యను జిల్లాలో న్యాయవాదులు అందరు తీవ్రంగా ఖండిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన నిందితు డిని వెంటనే కఠినంగా శిక్షించి భవిష్య త్తులో ఇటువంటి ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని హెచ్చరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

మస్తాన్ సాయి విచారణలో

విస్తుపోయే నిజాలు

- నేటితో ముగియనున్న ముస్తాన్ సాయి కస్టడీ
- డ్రగ్స్ సరఫరాపై పోలీసుల విస్తృత ఆరా

హైదరాబాద్, ఫిబ్రవరి14 (జనంసాక్షి) : జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న మస్తాన్ సాయిని నార్సింగి పోలీసులు రెండో రోజు శుక్రవారం విచారించారు. నగ్న వీడియోల కేసులో మస్తాన్ సాయిపై లావణ్య ఫిర్యాదు మేరకు పోలీసులు మస్తాన్ సాయిపై సైబర్ నేరం, లైంగిక దాడి, బ్లాక్ మెయిలింగ్ కేసులు పెట్టారు. నగ్న వీడియోలకు సంబంధించిన హార్డ్ డిస్క్‌ను లావణ్య నార్సింగి పోలీసులకు ఇచ్చింది. ఆ హార్డ్ డిస్క్‌లో 300లకు పైగా నగ్న వీడియోలు ఉన్నాయనీ లావణ్య పిర్యాదు చేసింది. ఈ క్రమంలో హార్డ్ డిస్క్, నగ్న వీడియోలపై మస్తాన్ సాయిని నార్సింగి పోలీసులు విచారించనున్నారు. మరో వైపు మస్తాన్ సాయి ఇంట్లో డ్రగ్స్ పార్టీలు జరిగిన నేపథ్యంలో ఆ డ్రగ్స్ ఎక్కడ నుండి వచ్చాయి.. ఎవరు సప్లై చేశారు.. తదితర అంశాలపై పోలీసులు ఫోకస్ పెట్టి దర్యాప్తు చేస్తున్నారు. కాగా శనివారంతో మస్తాన్ సాయి పోలీస్ కస్టడీ ముగియనుంది. కాగా మస్తాన్ సాయిని నార్సింగి పోలీసులు గురువారం కస్టడీకి తీసుకున్నారు. సైబర్ క్రైం, లైంగిక దాడి, బ్లాక్‌మెయిలింగ్ వంటి కేసులో మస్తాన్ సాయిని పోలీసులు ఈనెల 3న అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. పోలీసులు మస్తాన్ సాయికి చెందిన హార్డ్ డిస్క్‌ను ఓపెన్ చేసి, అందులో వివరాలు సేకరించనున్నారు. హార్డ్ డిస్క్‌లో ఏముంది. లావణ్య చెప్పినట్లు అశ్లీల రికార్డింగులు ఉన్నాయా.. మొత్తం ఎన్ని వీడియోలు ఉన్నాయి.. అన్న విషయంపై పోలీసులు ఆరా తీయనున్నారు. అయితే మస్తాన్ సాయి పోలీసులతో సానుకూలంగానే ఉన్నట్లు, అన్ని వివరాలను వెల్లడించేందుకు సంసిద్ధత వ్యక్తం చేసినట్లు సమాచారం. విచారణ అనంతరం నివేదికను కోర్టుకు సమర్పిస్తామని నార్సింగ్ పోలీసులు తెలిపారు. పోలీసులు మస్తాన్ సాయిని కస్టడీలోకి తీసుకున్న తర్వాత లావణ్య కోకాపేట్‌లోని తన నివాసంలో కొంత మంది మీడియా ప్రతినిధులతో మీడియా సమావేశం నిర్వహించారు. పోలీసుల విచారణలో చాలా విషయాలు వెలుగు చూస్తాయన్నారు. ఆ తర్వాత ఆయా విషయాలపై తాను కోర్టుకు వెళ్లి తేల్చుకుంటానని చెప్పారు. రాజ్ తరుణ్ కుటుంబానికి ఆమె ఈ సందర్భంగా క్షమాపణ తెలిపారు. తాను ఇంకోసారి. మీడియా ముందుకు రానని. ఏ విషయమైనా కోర్టులో తేల్చుకుంటానని చెప్పారు. సెప్టెంబర్‌లో డీఐతో ఓ కేసు విషయం మాట్లాడాలని.. ఈ డీఐ అంశంలో తన అనుమతిలేకుండా చాలామంది వీడియోలు, వాయిస్ రికార్డులు ప్రచారం చేస్తున్నారని ఆమె అన్నారు.

పార్టీ మారిన వారు ఇప్పుడు బాధపడుతున్నారు

- మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్‌లో చేరిన వారి పరిస్థితి దారుణంగా ఉందని, వారు ఎందుకు మారామని ఇప్పుడు బాధపడుతున్నారని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. అప్పటి పరిస్థితులను బట్టి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారారని చెప్పారు. ప్రస్తుతం బీఆర్ఎస్ కేడర్ చాలా హుషారుగా ఉందని చెప్పుకొచ్చారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. కులగణన సర్వే చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. కుట్ర పూరితంగా కులగణన సర్వే చేశారని ఆరోపించారు. హైదరాబాద్‌తో సహా.. గ్రామాల్లో కూడా సర్వే సక్రమంగా జరుగలేదని చెప్పుకొచ్చారు. 60లక్షల మంది ఎక్కడకు పోయారో రేవంత్ ప్రభుత్వం చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన లెక్కలు చూస్తే కూడా...మిగితా వాళ్లు ఎక్కడకు పోయారనేది క్లారిటీ లేదని అన్నారు. కులగణనపై చట్టం చేయాలని డిమాండ్ చేశారు. తీర్మానం చేసి కేంద్రానికి పంపితే లాభం లేదని అన్నారు. జనాభా ప్రాతిపదికన ఫైనాన్స్ కమిషన్ నుంచి కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇస్తుందని తెలిపారు. 57శాతం బీసీ జనాభా ఉంటుందని.. ముస్లింల లెక్క తేలకుండా హడావుడిగా స్థానిక సంస్థల ఎన్నికలకు పోవద్దని చెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవాలని.. కానీ తమ మీద పడి ఏడవడం ఏంటి..? అని తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
15 ఫిబ్రవరి 2025

ముక్కుసూటి మనిషి డైరెక్టర్ పిపి జి. వెంకటేశ్వరరెడ్డి

అయన పక్కా ముక్కుసూటి మనిషి, నీతి నిజాయితి ఆయనకు స్వంతం అనే తన మీద తనకు అపార నమ్మకం! అయన తన నమ్మకంను నిజం చేశాడు!సింగరేణి మేలు, సంస్థ వృద్ధి, కార్మికుల సంక్షేమం కోరిన, రాజీ లేని జీవితం ఆయనది,. ఆయనే మన వివిధ శాఖల డైరెక్టర్‌గా పని చేసిన జి. వేంకటేశ్వర్ రెడ్డి!

తన జీవితంలోని 42 సంవత్సరాలు సింగరేణికి అంకితం చేసి ఫిబ్రవరి ఒకటో తేదీన పదవి విరమణ తీసుకున్న మన డైరెక్టర్ పిపి జి వెంకటేశ్వర్ రెడ్డి కి అభినందనలు.... నెల్లూరు జిల్లాలోని గూడూరులో పాలిటెక్నిక్‌తో ప్రారంభించి, కోల్కతాలోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియాలో 1991లో మైనింగ్ ఇంజనీర్ విభాగంలో గోల్డ్ మెడల్స్ సాధించి మన సింగరేణికి ఎనలేని సేవలు అందించిన మన డైరెక్టర్ పదవి విరమణ వీఆర్ఎస్ ద్వారా తీసుకున్నారు. ఆయన సర్వీస్ లో ఆయన ఫస్ట్ క్లాస్ మైన్ మేనేజర్ సర్టిఫికెట్ సాధించారు , భూగర్భ గనులతో పాటు ఓపెన్ కాస్ట్ లలో కూడా ఆయన పాత్ర చాలా ఉంది జపాన్ ,పోలాండ్, జర్మనీ లాంటి దేశాలకు వెళ్లి మరి ఆధునిక మైనింగ్ పద్ధతులను ఆయన నేర్చుకుని మన సింగరేణి సేవలందించారు. వీకే,-7 ,పీవీకే 5 గనులలో జరిగిన ఘోర గని ప్రమాదాలలో ఎమర్జెన్సీ ఆపరేషన్లు చేపట్టడంలో ఆయన పాత్ర కీలకం. పాత బొగ్గు తవ్వకాల పద్ధతులను వాటి వల్ల కలిగే నష్టాలను సవరించడానికి కంటిన్యూ కోల్ మైనింగ్ టెక్నాలజీ తీసుకొని రావడం ఇలాంటి మరెన్నో ఆధునిక పద్ధతులను మన సింగరేణికి ఆయన పరిచయం చేశారు. గవర్నమెంట్ తో మరియు ట్రేడ్ యూనియన్ వారితో ఆయన సంబంధాలు సింగరేణి ఎదుగుదలకు తోడ్పడేవి, సింగరేణి కుటుంబం తన సేవలను ఎన్నటికీ మరువలేదు, ఆయన పదవి విరమణ సందర్భంగా తన అనుభూతులను మనతో ఇలా పంచుకున్నారు..... సింగరేణి ప్రస్తుత సిఎండి, ఐఆర్ఎస్ అధికారి, ఎన్. బలరాం ప్రోత్సాహం తో ఏడాదికి పైగా పని చేసి, ఎన్నో విజయాలు సంస్థ కు అందించారు. జిఎం కోఆర్ ర్డినేషన్ సుబాని లాంటి మంచి మనిషి,అడ్మినిస్ట్రేటర్, పట్టుదల, నిజాయితి గల అధికారి పని విధానం సిఎండి కి ఒక ఎసెట్ అనక తప్పదు! ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, సింగరేణి మిత్రుల మధ్యన... పదవీ విరమణ!

చాలా సంతృప్తిగా ఉందిబీ 42 సంవత్సరాలకు పైగా సంస్థకు వివిధ హోదాల్లో సేవలందించిన తర్వాత నేను డైరెక్టర్ (పి %డ% పి) గా ఈ నెల ఒకటి 2025 నా పదవీ విరమణ చేస్తుశాను. నేను 1983 సంవత్సరంలో జెఎంఈటి గా సంస్థలో చేరాను. మరియు వివిధ పాత్రలను చేపట్టిన తర్వాత డైరెక్టర్ స్థాయికి ఎదిగాను. వివిధ సీనియర్లు, సహోద్యోగులు మరియు స్నేహితులు అందించే అవకాశాలు మరియు మార్గదర్శకత్వానికి నేను కృతజ్ఞుడను.. మీ అందరి నుండి నేను చాలా నేర్చుకున్నాను..

సింగరేణి సీనియర్ నాయకత్వం మరియు యాజమాన్యానికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను విఆర్ఎస్ ని ఎంచుకుని, డైరెక్టర్ల బోర్డు నుండి నా పదవిని వదులుకోవడానికి తగినంత దయ మరియు శ్రద్ధ చూపినందుకు ప్రజలు వస్తారు, పోతారు, కానీ సంస్థలు అన్నింటికంటే ముఖ్యమైనవి. సింగరేణి జెండాను ఎగురవేయడానికి అందరు అధికారులు కృషి చేయాలని నేను కోరుతున్నాను రాష్ట్రానికి, ముఖ్యంగా దేశానికి ఇంధన భద్రతను నిర్ధారించడానికి.మీలో ప్రతి ఒక్కరూ నాపై చూపిన ప్రేమ మరియు ఆప్యాయతను నేను ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటాను మరియు గర్వించదగ్గ సింగరేనియన్‌గా,ఎనలేని జ్ఞాపకాలతో మీ నుండి వీడ్కోలు పలుకుతున్నాను. అంటూ జై సింగరేణి!! జై తెలంగాణ!!! శుభాకాంక్షలు తెలుపుతూ సింగరేణి తో ఉద్యోగ బంధాన్ని మాత్రమే విరమించుకున్నారు. జి. వేంకటేశ్వర రెడ్డి! సింగరేణి తల్లితో మాత్రం బంధం శాశ్వతం అన్నారు.మిత్రులు వెంకటేశ్వర్ రెడ్డి కి అల్ ది బెస్ట్ ! హృదయ పూర్వక శభాకాంక్షలు ,అభినందనలు! మీరు భవిష్యత్తు లో ఏ రంగం ను ఎంచుకున్నా, ఆ రంగంలో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను. నల్ల నేలనుంచి మీరు పొందిన ప్రేమను పంచుతూ ఉండాలని కోరుకుంటూ...

ఎండి.మునీర్,
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

అమెరికన్ ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ తన 24 రోజుల పాలన లో తీసుకున్న పలు నిర్ణయాలు, విదేశీ నీతిలో ఇండియా ప్రధానితో చర్చలు జరిపినప్పటికి అందులో పెద్ద మార్పులు ఏమి కనిపించలేదు. వైఖరిలో ఏమి మార్పు లేదు!మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మధ్యన చర్చల సారాంశం ఇప్పుడైతే ఎగుమతి, దిగుమతికి సంబంధించి టారిఫ్ లో ఇతర దేశాలకు మాదిరే షరతులు ఉంటాయి, నో చేంజ్ అనే పరిస్థితి కనిపించించింది

నో చేంజ్ ఇన్ అమెరికన్ ప్రెసిడెంట్!

శషభిషలు లేకుండా ఓపెన్‌గా విషయాన్ని ట్రంప్ తన పక్కనే కూర్చున్న పీఎం మోడీతో చెప్పేసినట్లు, చెప్పేశారు. ఎక్కడ కూడా శష బిషలు లేకుండా ఇండియా తో వాణిజ్యం గురించి ట్రంప్ మాట్లాడారు. దాదాపు 50 బిలియన్ డాలర్ల వాణిజ్యం ఇండియా తో ఉందని, పేర్కొంటునే దిగుమతి సుంకం ఎక్కువ ఉందని, ఎగుమతి తక్కువ ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫ్యూచర్ వాణిజ్యం మీద చర్చ జరుగలేదు. ఒప్పందాలు ఉంటాయి అని మాత్రం చెప్పారు.చైనా తదితర దేశాల సుంకం మీద మాట్లాడారు. అమెరికా హితం తనకు ముఖ్యం అన్నారు అయన, ఇక అక్రమంగా అమెరికాలో ఉంటున్న వారిని తామే తిరిగి రప్పించే పని చూసుకుంటామని, మన మోడీ ముందే ట్రంప్ కు చెప్పారు. ఇలాంటివి తామే వ్యతిరేకిసాము అన్నారు.క్రిమినల్స్ ను వాపసు పంపుతామని, అలా ఉంటున్న వారిని క్రిమినల్స్‌గా పేర్కొన్నారు, ట్రంప్స్!అమెరికాలో అక్రమంగా ఉంటున్న వారిని వాపసు పంపడడం కొనసాగుతుంది, అని ట్రంప్ ఖరా ఖండిగా పేర్కొన్నారు. ఒకరి ప్రశంసలు, మరొకరు చేసుకున్నారే, తప్ప అసలు విషయాలు ఏమి చర్చల్లో లేవు, అనే పరిస్థితి చాలా స్పష్టంగా కనిపించింది. ఎక్కడ కూడా ట్రంప్ మాటల్లో కాంప్రమైజ్ కనిపించ లేదు. మిస్ యూ అనే స్వీట్ పదంలు పాత జ్ఞాపకాలు, డైలాగులు తప్ప, అమెరికాలో పుట్టిన పిల్లలకు పౌరసత్వం, ఇటీవల రద్దు చేసిన విషయం గాని,చదువుకోసం, వచ్చిన వాళ్ళు ఉద్యోగం కూడా చేసుకునే వెసలు బాటు తొలగించిన విషయం, వీసా ల లో మార్పులు తదితర విషయాల మీద అసలు మాట, ముచ్చటే కనిపించలేదు, ఒక రకంగా మొరటుగా చెప్పాలంటే' పేకాట పేకాటే బామ్మర్ది' బావమరిదే!' అనే చర్చల సారాంశం కనిపించింది. ఘన స్వాగతం, ఆలింగనాలు తప్పితే ఇతర ఇండియా వాళ్లకు అమెరికా లో ఉపయోగ పడే ఒక్క విషయం ట్రంప్, మోడీ కలయికలో కనిపించలేదు. ట్రంప్ మాట్లాడుతున్నంత సేపు మన పీఎం మోడి ముఖ కవళికలలో అసంతృప్తి కనిపించింది. ట్రంప్ ఏంటి ఇలా మాట్లాడుతున్నారు, అనే పరిస్థితి చాలా స్పష్టంగా కనిపించింది. అంత ప్రత్యేకమైన సమావేశం, పర్యటన ఫలితం ఏమిటి? భారత దేశం యుద్ధంల విషయంలో తటస్థ వైఖరి అని అనుకోకూడదని, భారత దేశం శాంతిని కోరుకుంటుంది, అని యుద్ధంను కాదని, పీఎం మోడీ స్పష్టం చేశారు. చైనా, ఇండియా మధ్యన వివాదం పరిష్కరించడానికి, సిద్ధం అని ట్రంప్ పేర్కొనడం కనిపించింది. అయితే ఇండియా మధ్యవర్తిత్వం, ను అంగీకరించే ప్రసక్తి లేదు. మాజీ పీఎం మన్మోహన్ సింగ్ కాలం నుంచి అదే విధానంతో ఉన్నది. ఇండియాకు ఇతర దేశాలతో సమస్య ఉంటే తనకు తాను పరిష్కరించుకునే, దమ్ము ఉంది. గతంలో చాలా సార్లు రుజువు అయ్యింది, కూడా! ట్రంప్ తాజాగా విషయం ప్రస్తావించిన ప్పటికి, మన పీఎం మౌనంగా ఉన్నారు. మొత్తంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సమాధానం ఇస్తూ బంగ్లాదేశ్ గురించి అడిగిన ప్రశ్న మీద అది పీఎం మోడీ చూసుకుంటారు, అనడం జరిగింది.

ఎండి. మునీర్,
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

మన తండాల హక్కుల పరిరక్షణకై - మనమే కథానాయకులు అవుతాం

సేవా" లాల్ - తన పేరులోనే సేవ మారుపేరుగా నిలిచిన సేవాలాల్ తన ఆచరించిన ఆచరణలో కూడా సేవా సద్గుణాలు పుష్కలంగా ఆచరణలో పెట్టి నేటి నవ సమాజానికి స్ఫూర్తి ప్రధాతగా నిలిచిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్. మహరాజ్ కు మారుమూల తండా నుంచి విశ్వవ్యాప్తంగా ప్రపంచ నలుమూలల్లో ఆరాధ దైవంగా కొనియాడ పడుతున్నరు మహనీయుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్. వారి చారిత్రక నేపథ్యం వారు తండాల్లో తీసుకువచ్చిన ఆధ్యాత్మిక మార్పులు బంజారా ధర్మ పరిరక్షణ కోసం చేసిన కృషి ఎనలేనిది బంజారా సమాజంలో ఉన్న మూఢనమ్మకాల ను పారతులి బంజారా సమాజాన్ని ఒక సన్మార్గంలో నడిపించిన మహనీయుడు బంజారా సంస్కృతి విచ్ఛిన్నమవుతున్న తరుణంలో బంజారా సంస్కృతి సాంప్రదాయాలు బంజారా ధర్మ పరిరక్షణ కోసం ఎనలేని కృషి చేసిన గొప్ప సద్గురు సేవాలాల్ మహారాజ్ సేవల గురించి వారి మహిమల గురించి వారు చేపట్టిన సంస్కరణల గురించి చెప్పు కుంటా పోతే ఎన్నో మంచి కార్యక్రమాలు సంస్కరణలు చేపట్టి సమ సమాజ స్థాపన కోసం నవసమాజ నిర్మాణానికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచి అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి నా మహనీయుడు సేవాలాల్ మహారాజ్ వారి ఆశయాలను వారి సేవలు మార్గంలో ప్రయాణించి నిస్వార్థులుగా సార్థగతులవుదాం.

ఈ సృష్టి మీద రోజుకు ఎందరో పుడుతూ ఉంటారు,ఎందరూ గిడ్డుతు ఉంటారు. అందులో కొందరు మాత్రమే మహనీయులుగా అవతారపురుషులుగా ఆరాధ్యదైవాలు చరిత్ర పుట్టలో నిలిచి, చరిత్రను తిరగరాసి ఆదర్శవంతులుగా సమాజంలో నిలుస్తారు. మరికొంతమంది మాత్రం చరిత్ర సృష్టించిస్తారు.. ఆ కోవకు చెందిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్... సేవాలాల్ మహారాజ్ బోధ నల ద్వారా బంజారా జాతిని పురోగమి స్తుంది దేవత అనుగ్రహంతో జన్మించిన వారు కారణజన్ములు వారి జన్మకు సార్థకత ప్రయోజనం ఉంటుంది. ఇలా ఒక జాతి లో ఒక మహిమానిత్వాతులు జన్మించి సమాజచే వారు దైవ సంభూతులు గా ఆరాధింపబడుతారు. అలాంటి కోవకు చెందిన భగవాన్ శ్రీ సేవా లాల్ మహారాజ్ బంజారాలకు ఆరాధన దైవముగా వెలుగొందు తున్నారు. ఈ దుర్భర స్థితిని తొలగించి సామాజిక ఇలా అనేక సంస్కరణలు ద్వారా మార్పు చేసి బంజారాలను చైతన్యపరిచి అభివృద్ధిబాటలో నడిపించుటకు సంత్ సేవాలాల్ మహారాజ్ భూమిమీద ఉద్భవించిన భగవతుని అవతారాలు ఆరాధ్యలు గురువులు గా నిలిచారు. భారత దేశ వ్యాప్తంగా సుమారు 20 కోట్ల జనాభా ఉన్న బంజారాలకు ఆధ్యాత్మిక గురువైన సేవాలాల్ జయంతి మొట్ట మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో అధికారికంగా చేపట్టడం బంజారాకు ఇది గర్వకారణం. సేవాలాల్ మహారాజ్ ఏమి ఆశించకుండా తండా ప్రజల బాగోగుల కోసం సమాజాన్ని ఏకం చేసి సమాజంలో ఉన్న పడిదడుగులను రూపు మాపడం కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు మహారాజ్ అలాంటి సేవలను స్ఫూర్తిగా నేటితరం యువ సమాజం యువత అన్ని శక్తులు ఏకమై మారుతున్న కాలం అనుగుణంగా ఈ పోటీ ప్రపంచయుగంలో మనం కూడా ఎక్కడ వెనకడుగు వెయ్యకుండా టెక్నాలజీకి అనుగుణంగా పోటీపడి ఈ సమాజంలో తట్టుకునే శక్తి సామర్థ్యం నైపుణ్యతను పెంపొందించు కునే విధంగా మన సమాజాన్ని ఎప్పటికప్పుడు దశాదిశాన్నిదేశిస్తూ సేవాలాల్ మహారాజ్ వారసుడు అంటే ఎందులో వెనకడుగు ఉండకూడదనేది నా ఆశయం నా లక్ష్యం ఎందుకంటే సేవాలాల్ మహారాజ్ సాతిభవాని రా సప్తమాతల ఆశీస్సులతో మనం నిరంతరం కష్టపడి సమాజంలో అందరికీ ఆదర్శంగా నిలిచే విధంగా మెలగాల్సిన ఆవశ్యకత అవసరం ఎంతైనా ఉంది. చరిత్ర పుటలో ఎవరి చరిత్రను పరిశీలిం చిన కొందరు మాత్రం చరిత్రను సృష్టిస్తారు అందులో వారే చరిత్రలో స్వర్ణ అక్షరాలతో లిఖించబడతారు ఆ కోవలో సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను కొనియాడబడుతుంది. బంజారా సంస్కృతి విచ్ఛి న్నమవుతున్న క్రమంలో బంజారా సాంస్కృతిని, ధర్మాన్ని పరిరక్షించ డం కోసం బంజారాల ఐక్యమత్యం కోసం నిరంతరం కృషి చేసిన మహనీ యుడు సేవాలాల్ మహారాజ్ చేసిన సేవల్ని కొనియాడు తూ, సేవా లాల్ మహారాజ్ స్ఫూర్తితో ఆనాడే బంజారా సమాజంలో తండా తండా తిరిగి చైతన్యం కల్పించడానికి సేవాలాల్ మహారాజ్ తండా తండా తిరిగి బంజారా తండాల్లో ఉన్న మూఢనమ్మకాలను పారదోలి, మత్తు పానీయాలను రూపుమాపి బంజారా ధర్మ పరి రక్షణ దిశగా బంజారాలను సన్మార్గంలో నడిపించడానికి కృషి చేసిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్. అలాగే ఆధ్యాత్మి మార్గంలో ప్రయాణించి బంజారాల ఐక్యమత్యం చాటి బంజారాల సంస్కృతి పరిరక్షించుకోవాలని సేవాలాల్ మహారాజ్ వారసులుగా వారి చూపిన సన్మార్గంలో ప్రయాణించి ఎలాంటి తప్పులు చేయ కుండా సేవాలాల్ మహారాజ్ జయంతిని భోగ్ బండారో కార్యక్రమ ద్వారా సేవాలాల్ జయంతి నివాళులర్పించాలని విజ్ఞప్తి తప్పులు దొరల కుంట ఆధ్యాత్మికమైన మార్గంలో సేవా లాల్ మహారాజ్ జయంతిని నిర్వహించి బంజారా సమాజం యొక్క సాంస్కృతి సాంప్రదాయాన్ని పరిరక్షించుకో వాల్సిన గురుతర బాధ్యత ప్రతి తండాల్లో విద్యా వంతులు మేధావులు కళాకారులు యువతపై బాధ్య త ఉందన్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. యువత తమ తండాలకు గూడాలకు తామే కథానాయకులై నిలవాలని కోరుతున్నను.

డా. గుగులోతు శంకర్ నాయక్
తెలంగాణ రాష్ట్ర ఫార్మర్ ఆర్టిఐ
కమిషనర్
9908817986

చిన్ని హృదయాలపై దృష్టి పెడదాం

ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 14న, పుట్టుకతో వచ్చే గుండె లోపాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించడం లక్ష్యంగా ప్రపంచ పుట్టుకతో వచ్చే గుండె లోపాల అవగాహన దినోత్సవం జరుపుకుంటారు. పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు (సిహెచ్డి) అనేవి గుండె పనిచేసే సామర్థ్యాన్ని దెబ్బతీసే వివిధ రకాల పుట్టుకతో వచ్చే లోపాలను సూచించే సాధారణ పదం. సిహెచ్డి అనేది చాలా తరచుగా సంభవించే పుట్టుకతో వచ్చే రుగ్మత. పుట్టుకకు ముందు గుండె లేదా గుండెకు దగ్గరగా ఉన్న రక్త నాళాలు సాధారణంగా అభివృద్ధి చెందనప్పుడు పుట్టుకతో వచ్చే గుండె లోపం ఏర్పడుతుంది. తల్లి గర్భధారణ ప్రారంభ దశలలో ఆమెకు పుట్టబోయే బిడ్డ గుండె అభివృద్ధి చెందుతున్నప్పుడు సిహెచ్డి అభివృద్ధి చెందుతాయి. సిహెచ్డి గుండె నిర్మాణం, పనితీరును ప్రభావితం చేసే ఒక లోపం లేదా వ్యాధి. ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. కొన్ని సందర్భాల్లో ప్రాణాంతకం కూడా కావచ్చు.

ఇది ఇన్ఫెక్షన్ ద్వారా లేదా ఇతర వ్యక్తుల ద్వారా వ్యాపించదు.

జన్యుపరమైన పరిస్థితి ఉన్న వ్యక్తులు దానిని వారి సంతానానికి సంక్రమించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. పరిశోధకుల అభిప్రాయం ప్రకారం, పిల్లలకి అదే జన్యుపరమైన పరిస్థితి ఉండే అవకాశం వాస్తవానికి 50% ఉంటుంది. సరైన సమయంలో చికిత్స చేయకపోతే యుక్తవయస్సులో కూడా అకాల మరణం సంభవించవచ్చు.

పుట్టుకతో వచ్చే జనన లోపాలలో 28% కి ఇది ఒక కారణంగా ఉంది. సిహెచ్డి జనన ప్రాబల్యం ప్రతీ వెయ్యిమందికి ఎనిమిది నుండి పన్నెండుగా ఉంది. వెయ్యిమందికి కనీసం తొమ్మిదిగా పరిగణనలోకి తీసుకుంటే ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం దాదాపు 13.5 కోట్ల పిల్లలు సిహెచ్డితో జన్మిస్తున్నారు. ఇదే మనదేశంలో ఐతే ప్రతి సంవత్సరం సిహెచ్డితో జన్మించే పిల్లల సంఖ్య సుమారు 2,40,000 ఉంటుంది. మన దేశంలోని ఉత్తర, తూర్పు ప్రాంతాలలో (ఢిల్లీ, జమ్మూ కాశ్మీర్, పంజాబ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, బీహార్, జార□ండ్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్) మొత్తం జననాల సంఖ్య మిగిలిన నాలుగు ప్రాంతాలతో (దక్షిణ, పశ్చిమ, మధ్య, ఈశాన్య) పోలిస్తే చాలా ఎక్కువగా ఉంది. ఫలితంగా అధిక జనన రేటు ఉన్న ప్రాంతాలలో సిహెచ్డితో జన్మించే మొత్తం శిశువుల సంఖ్య చాలా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది.

ఇది కుటుంబాలు, సమాజం, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకు ఒక గొప్ప సవాలుగా నిలుస్తుంది. సిహెచ్డి ఉన్న ప్రతి 10 మంది పిల్లలలో 9 మందికి అవసరమైన సంరక్షణ అందుబాటులో లేకపోవడంతో రోగ నిర్ధారణ లేదా సకాలంలో చికిత్స చేయబడటం లేదు. పిల్లల గుండె సంరక్షణ, సూక్ష్మ నైపుణ్యాలను నిర్వహించడానికి సన్నద్ధమైన ప్రత్యేక సౌకర్యాలు శిక్షణ పొందిన ఆరోగ్య సంరక్షణ నిపుణుల కొరత ఉంది. ఇంట్లో జన్మించిన పిల్లల్లో ఈ వ్యాధులను గుర్తించడం కష్టం. డక్టస్ ఆధారిత సిహెచ్డి నిర్ధారణకు ముందే శిశువు చనిపోయే అవకాశం ఉంది.

విజయవంతమైన చికిత్సకు పేదరికం అతిపెద్ద అవరోధంగా ఉంది. ఈ సమస్య ఉన్న నవజాత శిశు వుల రవాణా మన దేశంలో మరొక నిర్లక్ష్యం చేయబడిన సమస్య. ఇటువంటి నవజాత శిశువుల సురక్షితమైన రవాణాకు ఆచరణాత్మకంగా వ్యవస్థీకృత వ్యవస్థ లేని కారణంగా సుదీర్ఘమైన, పర్యవేక్షణ లేని రవాణా సమయంలో అల్పోష్ణస్థితి, హైపోగ్లైసీమియా అభివృద్ధి చెందే ప్రమాదాలును మరింత పెంచుతాయి. జనన లోపాలకు. చాలా సందర్భాలలో, కుటుంబాలు చికిత్స కోసం తమ జేబులో నుండి చెల్లించాల్సి ఉంటుంది. దానిని వారు భరించలేరు. కేరళ నుండి జరిపిన ఒక అధ్యయనంలో శస్త్రచికిత్స ఫలితంగా చాలా కుటుంబాలకు గణనీయమైన ఆర్థిక భారం ఏర్పడింది. శస్త్రచికిత్స తర్వాత కాలంలో దాదాపు సగం కుటుంబాలు డబ్బు అప్పుగా తీసుకున్నాయి. ఈ పిల్లల సంరక్షణ సమయంలో వారు పనికి దూరంగా ఉండటంతో చాలా కుటుంబాలు తమ వేతనాలను కోల్పోతాయి. అనేక రాష్ట్ర ప్రభుత్వ స్థాయి కార్యక్రమాలు, సూక్ష్మ ఆర్థిక పథకాలు, స్వచ్ఛంద, దాతృత్వ సంస్థలు సమాజంలోని ఆర్థికంగా బలహీన వర్గాల ప్రయోజనం కోసం ఉన్నప్పటికీ, అటువంటి కార్యక్రమాల గురించి సమాజంలో అవగాహన చాలా తక్కువగా ఉంది. తక్కువ ఖర్చుతో సంరక్షణ అందించే ప్రభుత్వ ఆసుపత్రుల సంఖ్య చాలా తక్కువ. చాలా కార్డియాక్ కేంద్రాలు ప్రైవేట్ రంగంలో ఉన్నాయి. ప్రభుత్వ ఆసుపత్రులు చాలా పెద్ద సంఖ్యలో రోగులను ఎదుర్కొంటున్నాయి. నెలల నుండి సంవత్సరాల వరకు వేచి ఉండే జాబితాలను కలిగి ఉంటున్నాయి. అంతేకాక శస్త్రచికిత్స చేయించుకుంటున్న పిల్లలు తరచుగా పోషకాహార లోపంతో వ్యాధి యొక్క అధునాతన దశలలో ఉంటారు. తల్లిదండ్రులు పిల్లలలో ముఖ్యమైన లక్షణాలు కనిపించినప్పుడు మాత్రమే వైద్య సంరక్షణను కోరుకుంటారు. ఇది ఆర్థిక పరిమితుల వల్ల మాత్రమే కాకపోవచ్చు. దేశంలో స్థానిక మత, సామాజిక, సాంస్కృతిక పద్ధతులు సిహెచ్డి ఉన్న పిల్లలు పొందే సంరక్షణ స్థాయిని ప్రభావితం చేస్తాయి. నిరక్షరాస్యత కొంతవరకు అలాంటి ప్రవర్తనకు దోహదపడవచ్చు. కొన్ని సమాజాలలో ప్రబలంగా ఉన్న లింగ పక్షపాతం, అబ్బాయిలతో పోలిస్తే బాలికలను ప్రతికూల స్థితిలో ఉంచవచ్చు. చాలా మంది పిల్లలకు మంచి ఫలితం కోసం దీర్ఘకాలిక సంరక్షణ అవసరం. దురదృష్టవశాత్తు, భారతదేశంలో చాలా మంది పిల్లలు, ముఖ్యంగా మధ్య లేదా దిగువ సామాజిక ఆర్థిక వర్గాలకు చెందిన వారు, తదుపరి చికిత్స పొందలేక పోతున్నారు. జనాభా పెరుగుదల, అసమర్థమైన తగినంతగా సన్నద్ధం కాని మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణలోని అన్ని స్థాయిలలో శిక్షణ పొందిన సిబ్బంది కొరత ఇతర ప్రధాన అడ్డంకులు.

పరిష్కారాలు:

మరణాలు, అనారోగ్యాలను అర్థవంతంగా తగ్గించడానికి నవజాత శిశువు గుండె సంరక్షణపై దృష్టి పెట్టడం అత్యవసరం. ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ద్వారా పుట్టుకతో వచ్చే లోపాల సమస్య పట్ల అవగాహన కల్పించాలి. గుండె సంరక్షణ కోసం మరిన్ని కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ప్రతి రాష్ట్ర యూనిట్‌లో కనీసం ఒక కేంద్రం ఉండాలి. శస్త్రచికిత్స, సాధారణ చికిత్సలు సరసమైనవిగా ఉండాలంటే, ఖర్చు నియంత్రణ అవసరం. ప్రస్తుతం, గుండె శస్త్రచికిత్సకు అవసరమైన పరికరాలు, పునర్వినియోగపరచలేని వస్తువులను దిగుమతి చేసుకుంటున్నారు. స్వదేశీ సాంకేతికతను ప్రోత్సహించడం వల్ల పరికరాల ధర గణనీయంగా తగ్గుతుంది. పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు ఉన్న పిల్లల సంరక్షణను మెరుగుపరచడం ఒక కఠినమైన పని, కానీ దానిని పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

జనక మోహన రావు దుంగ
8247045230

గ్రంథాలయ సమాచారం శాస్త్రంలో అంతరశాఖ దృష్టికోణం

గ్రంథాలయ, సమాచారం శాస్త్రం (ఎల్ఐఎస్)లో సంప్రదా య గ్రంథాలయ నిర్వహణకు మాత్రమే పరిమితం కాదు. ఇది సమాచార సాంకేతికత, డేటా సైన్స్, కమ్యూనికేషన్, నిర్వహణ వంటి అనేక రంగాలను కలిగి ఉంది. నేడు, జ్ఞాన ఆధారిత సమాజంలో ఎల్ఐఎస్ విద్య అంతరశాఖా (ఇంటర్‌డిసిప్లినరీ అప్రోచ్) విధానం పాటించక తప్పదు. ఇది విద్యార్థులకు విభిన్న రంగాలపై అవగాహనను అందించి, ఆధునిక యుగంలోని సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుతుంది.

గ్రంథాలయ శాస్త్ర పరిధిని విస్తరించడం:

ఆధునిక ఎల్ఐఎస్ పఠ్యక్రమం 'గ్రంథాలయ నిర్వహణ', 'పుస్తక క్యాటలాగింగ్' లాంటి సాంప్రదాయ పద్ధతులకు మాత్రమే పరిమితం కాకూడదు. 'డిజిటల్' గ్రంథాలయాలు, 'కృత్రిమ మేధస్సు', 'బిగ్ డేటా', వినియోగదారుని కేంద్రంగా అందిస్తున్న సమాచార సేవలు పెరుగుతున్న నేపథ్యంలో ఎల్ఐఎస్ విద్యార్థులు విభిన్న రంగాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఉదాహరణకు, కంప్యూటర్ సైన్స్‌ను ఎల్ఐఎస్ లో అనుసంధానం చేయడం ద్వారా 'డిజిటల్ డేటాబేస్‌లు', 'క్లౌడ్ కంప్యూటింగ్', 'సైబర్ సెక్యూరిటీ' వంటి కీలకమైన అంశాలను అర్థం చేసుకోవచ్చు. అదే విధంగా, 'మానసిక శాస్త్రం' మరియు 'ప్రవర్తనా శాస్త్రాల 'పరిజ్ఞానం, వినియోగదారుల సమాచార అవసరాలను గుర్తించేందుకు, మెరుగైన వెతకగలిగే (సెర్చ్) వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి ఉపయోగపడుతుంది.

సిద్ధాంతానికి, ఆచరణకు మధ్య ఖాళీని పూడ్చడం:

ఎల్ఐఎస్ నిపుణులు విద్యా సంస్థల నుండి కార్పొరేట్ పరిశోధనా కేంద్రాల వరకు వివిధ వాతావరణాల్లో పని చేయాల్సి ఉంటుంది. అంతర్ శాఖా దృష్టికోణంతో పఠ్యక్రమాన్ని రూపొందించడం ద్వారా సిద్ధాంతాలను (థియరీని) యథార్థ ప్రపంచ సమస్యలకు అన్వయించ గల(ఆచరణలో పెట్టగల) సామర్థ్యం పెరుగుతుంది.

ఉదాహరణకు, ఎల్ఐఎస్ లో 'నిర్వ హణా' (మేనేజ్‌మెంట్) విద్యను చేర్చడం ద్వారా లీడర్‌షిప్ నైపు ణ్యాలు, వనరుల నిర్వహణ, వ్యయ నియంత్రణ, వ్యూహాత్మక ప్రణాళిక (స్ట్రాటజిక్ ప్లానింగ్) నేర్చుకునే అవకాశం ఉంటుంది. అలాగే, న్యాయశాస్త్రాన్ని ఎల్ఐఎస్‌లో భాగంగా చేర్చడం ద్వారా కాపీరైట్, డేటా ప్రొటెక్షన్ చట్టాలు, సమాచార నైతికత (ఎథిక్స్) వంటి అంశాలను అర్థం చేసుకోవచ్చు.

పరిశోధనకు, ఆవిష్కరణలకు ఊతమివ్వడం:

అంతరశాఖా దృష్టికోణం ఎల్ఐఎస్ పరిశోధకులు మరియు విద్యార్థులను కొత్త ఆవిష్కరణల దిశగా నడిపిస్తుంది. ఎల్ఐఎస్ లో 'కృత్రిమ మేధస్సు' ,(ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్) డేట

పేద విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలలు

- అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక పాఠశాల మంజూరు
- విద్యాభివృద్ధికి బడ్జెట్లో 7 శాతం నిధుల కేటాయింపు
- హాస్టల్ విద్యార్థులను సొంత పిల్లల్లా భావించాలి
- తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : జిల్లాలో ప్రభుత్వ వసతి గృహాలలో ఉంటున్న విద్యార్థులను వార్డెన్లు తమ స్వంత పిల్లలుగా బావించి వారికీ ఆరోగ్యకరమైన ఆహారం అందించాలని రాష్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం కల్లెక్ట్రేట్ కార్యాలయ సమావేశ హాలు నందు జిల్లాలోని 104 ఎస్సీ. ఎస్టీ .బీసీ. మైనారిటీ, ప్రభుత్వ, గురుకుల వసతి గృహాలకు శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, గార్లతో కలిసి రూ. 25 లక్షల విలువైన వంట సామాగ్రిని వార్డెన్ లకు పంపిణీ చేశారు. స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని నిధులను సమీకరించి ప్రభుత్వ వసతి గృహాలకు వంట సామాగ్రిని అందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ హాస్టల్ లలో వసతుల కల్పనకు ప్రభుత్వం నుంచి నిధులను మంజూరు చేయించడానికి నావంతు కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అదిక ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర బడ్జెట్‌లో 7శాతంకు పైగా నిధులను విద్యా శాఖకు కేటాయించిందని అన్నారు. ఈ వంట సామాగ్రితో వసతి గృహాలలో వంటలు మరింత సులభంగా, పరిశుభ్రంగా చేయడానికి ఉపయోగపడుతాయని, విద్యార్థులకు పౌష్టికాహారం అందుతుందని అన్నారు. ప్రభుత్వ హాస్టళ్ళు, గురుకులాలలో ఎనిమిది లక్షలమంది వసతి పొందుతున్నారన్నారు.పదేళ్ల తరువాత ప్రజా ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు డైట్ చార్జీలు 40%, కాస్మోటిక్ చార్జీలు 200% పెంచుతూ విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందుతుంది. ప్రభుత్వ హాస్టళ్ళలో సన్న బియ్యంతో అన్నం పెడుతున్నారు.మేను ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు సరిగ్గా పెడుతున్నారా లేదా అని పరిశీలించడానికి శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులు ప్రభుత్వ హాస్టళ్ళను నిరంతరం తనిఖీ చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. అన్ని వర్గాల పిల్లలు కలిసి మెలసి చదువుకోవడానికి అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నారన్నారు.ప్రజా ప్రభుత్వం వచ్చాక మొదటిసారి డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ నియామకాలు చేపట్టిందన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థలో పాఠశాలలు, వసతి గృహాలను ఆధునికరించేందుకు సీఎం రేవంత్ రెడ్డిప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. రాష్ర ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ తదితర 104 వసతి గృహాల్లో రూ.25 లక్షలతో వంట సామాగ్రి పంపిణీ చేయడం సంతోషకరం. స్పీకర్ ప్రసాద్ కుమార్, కలెక్టర్ సహకారంతో జిల్లాలోని అన్ని ప్రభుత్వ హాస్టల్లో పనితీరు మరింత మెరుగుపడేలా కృషి చేస్తామన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మంచి భోజనం అందించాలనే ఉద్దేశ్యం తో వంట సామగ్రిని ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులు పరీక్షల సమయంలో అందరూ బాగా చదివి ఉత్తమ పరీక్ష ఫలితాలను సాధించాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లా లో ఉండే ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ వసతి గృహాలను తనికి చేయడం జరిగిందని, ముక్యంగా బాలికలకు టైయి లెట్స్, వాష్ రూమ్స్, త్రాగునీరు, ఫ్యాన్లు, లైట్స్ మౌలిక వసతులు సరిగా లేనందున వాటిపై ద్రుష్టి పెట్టి, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మొట్ట మొదటి సరిగా వికారాబాద్ జిల్లా లో ఏర్పాటు చేయడము జరిగిందని అన్నారు. ఎస్సి, బిసి, ఎస్టి, మైనార్టీ వసతి గృహాలకు ఇడ్లీ పాత్రలు, గ్రైండర్, కాడాయి, బోగానులు తదితర వంటసామాగ్రిని వర్డేన్లకు పంపిణి చేసారు. ఈ కార్యక్రమమలో అసిస్టెంట్ ట్రిని కలెక్టర్ ఉమా హారతి, అదనాలు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, డి ఆర్ డి ఏ శ్రీనివాస్. ఎస్సి సంక్షేమ అధికారి మల్లేశం, ఉపేందర్, కమలాకర్ రెడ్డి, రేణుకా దేవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 15 వరకు తెలంగాణ నేతన్న పథకంలో చేరుటకు అవకాశం

- చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య

గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : తెలంగాణ చేనేత అభయ హస్త పథకం లో భాగంగా జిల్లాలోని చేనేత,మరమగ్గం, అనుబంధ కార్మికులు తెలంగాణ నేతన్న పొదుపు పథకంలో చేరుటకు ఈ నెల 15 చివరి తేదీ అని చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య ఒక ప్రకటనలో తెలిపారు. చేనేత వృత్తిలో ఉన్న కార్మికులకు పొదుపు, సాంఘిక భద్రత కల్పించడం దీని ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేనేత కార్మికులు సహకార రంగము, సహకారేతర రంగంలో ఉన్నటువంటి వారికి, దాన్ని సంబంధిత రంగుల అద్దకం, డిజైనింగ్,వార్పింగ్ ,వైండింగ్, సైజింగ్ చేసే అందరికీ ఈ పథకం వర్తిస్తుందన్నారు. 18 సంవత్సరాలు పైబడి కనీసం 50% చేనేత వృత్తి నుండి ఆదాయం పొందే కార్మికులకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ఇందులో భాగంగా ప్రతి కార్మికుడు ప్రతినెల 15వ తేదీ లోపల తను సంపాదించిన వేతనం నుండి 8% ఆర్ డి- 1 కు జమ చేసుకోవాలి. తర్వాత ప్రభుత్వం నుండి వచ్చే 16 శాతం వేతనాలను సంబంధిత ఆర్ డి- 2 ఖాతాకు జమ చేయనున్నట్లు, ఎట్టి పరిస్థితులలో ఆర్. డి డబ్బును 24 నెలల లోపు తీసుకొనుటకు అనుమతింపబడదని తెలిపారు. ఈ పథకంకు అర్హత కలిగిన చేనేత కళాకారులు, అనుబంధ కార్మికులు పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 15లోగా సహాయ సంచాలకులు చేనేత మరియు జౌళి శాఖ కార్యాలయమునకు సమర్పించాలని తెలిపారు.

ఏసీబీ దాడిలో పట్టుబడ్డ పుల్లూరు పంచాయతీ సెక్రెటరీ

గద్వాల్ రూరల్, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలంలో ఏసీబీకి చిక్కిన పుల్లూరు పంచాయతీ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ రెడ్డి.పుల్లూరు గ్రామ శివారులో ఒక వెంచర్ మేనేజర్‌తో టిపీవో శ్యామ్‌సుందర్ సూచనమేరకు రూ.2లక్షల రూపాయలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ, సీఐ లింగస్వామి, సీఐ షేక్ అబ్దుల్ ఖాదర్ జిలాని, సిబ్బంది. గద్వాల్ జిల్లా డిపిఓ కార్యాలయం నందు జిల్లా పంచాయతీ ఆఫీసర్ బి. శ్యాంసుందర్‌ను విచారిస్తున్న ఏసిబి అధికారులు.

టీజీఎస్ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు వినతిపత్రం

హయత్‌నగర్, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే లక్ష్యంతో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, పిసిసి మాజీ కార్యదర్శి, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సంఘం నాయకులతో కలిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ని బంజారా హిల్స్ లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో వినతి పత్రం అందజేశారు. గత జనవరి నెల 28న జరిగిన టీజీఎస్ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ 11వ రాష్ట్ర మహాసభలో ముఖ్య అతిథులుగా హాజరైన మల్‌రెడ్డి రాంరెడ్డి, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ఉద్యోగుల సమస్యలను త్వరలోనే మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు మంత్రి ని కలిసి విశ్రాంత ఉద్యోగుల సమస్యలను వివరించి వినతిపత్రం అందజేశారు. తెలంగాణలో టీజీఎస్ఆర్టీసీ నుండి ఉద్యోగ విరమణ చేసిన వారు సుమారు 32,000 మంది ఉన్నారు. వీరిలో చాలామంది పేద కుటుంబాలకు చెందినవారు. పెన్షన్ లేని కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సంఘం ముఖ్య సలహాదారులు బి వి కోటయ్య, ప్రధాన కార్యదర్శి యస్.బుచ్చిరెడ్డి, కార్యదర్శులు బి. రామచంద్ర గౌడ్, బి యస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

దేవరకొండ, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి ఓపి, ఇన్ పేషెంట్లు, వివిధ వార్డులను ఆమె తిరిగి పరిశీలించారు. ఆస్పత్రి వైద్యాధికారి రవి ప్రకాష్ ఆస్పత్రి ద్వారా అందిస్తున్న సేవలు,గురువారం నాటి పేషెంట్లు వివరాలు, ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద వైద్యులకు సరైన వైద్యం అందించాలని, ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి,డ్యూటీ డాక్టర్స్, రంజిత్ కుమార్, విజయ తదితరులు ఉన్నారు.

అక్కంపల్లి ఘటనపై జలమండలి వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : నల్గొండ జిల్లాలోని పీఏ పల్లి మండలం పరిధిలోని అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్‌లో చనిపోయిన కోళ్లను వేసినట్లు ఉదయం నుంచి సోషల్ మీడియా వేదికగా ప్రచారం జరుగుతోంది. దీనిపై జలమండలి స్పందించింది. ఈ ఉదయం రిజర్వాయర్ లో చనిపోయిన కోళ్లను స్థానికులు గుర్తించి వివిధ ప్రభుత్వ విభాగాలకు సమాచారం అందించడంతో జిల్లా యంత్రాంగంతో పాటు పోలీసు, రెవెన్యూ, జలమండలి అధికారులు అప్రమత్తమై స్థలాన్ని పరిశీలించారు. జలమండలి క్వాలిటీ అస్యూరెన్స్ అండ్ టెస్టింగ్ వింగ్ (క్యూఏటీ) అధికారులతో పాటు ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపీఎం), థర్డ్ పార్టీ లూసిడ్ సంస్థ కోదండపూర్ నీటి శుద్ధి కేంద్రాలను సందర్శించి నీటి నమూనాలను సేకరించారు. ప్రాథమికంగా ఎలాంటి అవశేషాలు గుర్తించలేదని తెలిపారు. ఈ ఘటనపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఐఎస్ ప్రమాణాలతో మూడంచెల క్లోరిన్ ప్రక్రియ ద్వారా నీటి సరఫరా జరుగుతుందని వివరించారు.

జడ్జిపై దాడికి నిరసనగా పేట కోర్టులో విధుల బహిష్కరణ

నారాయణపేట జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : రంగారెడ్డి జిల్లా మహిళా జడ్జిపై ముద్దాయి చెప్పు విసిరి దాడి చేయడాన్ని తీవ్రంగా నిరసిస్తూ శుక్రవారం నారాయణపేట జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ సభ్యులు మాట్లాడుతూ ఇటీవల న్యాయవాదులపై దాడులు పెరుగుతున్నాయని రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. దాంతో నేడు ఏకంగా జడ్జి పైనేదాడికి కారణం అయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం న్యాయవాదులు, జడ్జీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నందునామాజీ, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, న్యాయవాదులు సీతారామరావు, లక్ష్మీపతి, ఆకుల బాలప్ప, భింరెడ్డి, విజయ్ భాస్కర్, కుర్మన్న గౌడ్, కాళేశ్వర్, ప్రవీణ్ నామా జీ,వినోద్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో 25కిలోల ఎండు గంజాయి పట్టివేత

- వికారాబాద్ కేంద్రంగా రైల్లో గంజాయి అక్రమ రవాణా
- ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు ఎగుమతి

వికారాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : వికారాబాద్ జిల్లా రైల్వే జంక్షన్ గంజాయి అక్రమ రవాణాకు కేంద్ర బిందువుగా మారింది. దేశవ్యాప్తంగా వికారాబాద్ జంక్షన్ మీదుగా ఇతర రాష్ట్రాలకు రైలు వెళు తున్నాయి. ఇదే అదునుగా భావించిన గంజాయి అక్రమ రవాణా ముఠా ఈ రైళ్లల్లో గంజాయిని ఇతర ప్రాంతాలకు సులువుగా తరలిస్తుంది. అందులో భాగంగానే వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సిబ్బంది రైళ్లను ఆకస్మికంగా తనిఖీ చేసినప్పుడు 2 లక్షల విలువ చేస్తే ఎండు గంజాయి కోణార్క్ ఎక్స్ ప్రెస్ రైల్లో పట్టుబడింది. ఈ విషయమై వికారాబాద్ ఎక్సైజ్ శాఖ సూపర్ డెంట్ విజయ భాస్కర్ విలేకరులకు తెలియజేశారు. భువనేశ్వర్ నుంచి ముంబై వెళ్తున్న కోణార్క్ ఎక్స్ ప్రెస్ రైల్లో రైల్వే రక్షణ దళం సిఐ రాజేంద్రప్రసాద్ వికారాబాద్ ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా రైల్లో తనిఖీలు నిర్వహించారు. వైజాగ్ నుంచి ముంబై తరలిస్తుండగా వికారాబాద్ గెస్ట్ హౌస్ దగ్గర ప్లాస్టిక్ కవర్లు 25 కిలోల ఎండి గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. గంజాయి తో పాటు కలకత్తా హుబ్లీకి చెందిన సన్నీ సేతు ను రైల్వే రక్షణ దళం ఎక్సైజ్ అధికారులు అదుపులోకి తీసుకొని విచారించారు. వైజాగ్ నుంచి ముంబైకి తరలించడానికి ఒక వ్యక్తి తనకు గంజాయిని ఇచ్చినట్లు నిందితుడు అంగీకరించినట్లు జిల్లా ఎక్సైజ్ సూపర్ డెంట్ విజయ భాస్కర్ తెలియజేశారు. ప్రతి నెలలో మూడుసార్లు వివిధ రైళ్లను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న కారణంగా గంజాయితోపాటు నిషేధిత లిక్కర్ అక్రమ రవాణా చేస్తూ నిందితులు పట్టుబడుతున్నారని తెలియజేశారు. అందులో భాగంగానే రైల్లో తనిఖీ చేసినప్పుడు గంజాయి ఈ పట్టుబడిందని ఆయన వివరించారు. దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచి వికారాబాద్ రైల్వే జంక్షన్ మీదుగా అక్రమంగా గంజాయి నిషేధిత లిక్కర్ రవాణా జరుగుతున్నట్లు తాము గుర్తించినట్లు తెలియజేశారు. నిందితుల్లో మొదటిసారిగా అక్రమ రవాణా చేస్తున్న వారు కొందరైతే అక్రమ రవాణా లక్ష్యంగా చేసుకొని మరికొందరు అక్రమంగా గంజాయి లిక్కర్ రవాణా చేస్తున్నారని తెలియజేశారు. దీనిని అరికట్టడానికి రైల్వే రక్షణ దళం సహకారంతో వికారాబాద్ జంక్షన్ మీదుగా వెళ్లే రైళ్లపై గట్టిగా నిఘా పెట్టినట్లు ఆయన తెలియజేశారు. ఈరోజు పట్టుబడిన గంజాయి పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. ఈ కేసును వికారాబాద్ ఎక్సైజ్ పోలీస్‌కు అప్పగించినట్లు వివరించారు.

గ్రామాలన్నీ అభివృద్ధి పరుస్తాం..

- 10 కోట్లు సబ్ ప్లాన్ నిధులు
- సుడిగాలి పర్యటనతో ఎమ్మెల్యే మెగా రెడ్డి

పెబ్బేరు, ఫిబ్రవరి 15 (జనం సాక్షి) : పెబ్బేరు ఉమ్మడి మండలంలో రెండు రోజులపాటు స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి విస్తృత పర్యటన చేశారు. గ్రామాల అభివృద్ధికి పూర్వ వైభవం తెచ్చేందుకు నడుం బిగించారు. పెబ్బేర్ పర్యటనలో కార్యకర్తలు నాయకులతో ఉత్సాహంగా బిజీబిజీగా గడిపారు. సాధారణ కార్యకర్తగానే కనిపించే ఎమ్మెల్యే మెగా రెడ్డి హంగు ఆర్భాటం లేకపోవడం కార్యకర్తలకు మనో బలాన్ని చేకూర్చింది.శుక్రవారం పెబ్బేరు పురపాలక పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భవన నిర్మాణం, ఈద్గా వద్ద నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం తోమాలపల్లి, వైశాఖపూర్, రాంపూర్ తిప్పాయపల్లి, గుమ్మడం యాపర్ల గ్రామాలలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలకు భూమి పూజ చేశారు. గ్రామాలలో నెలకొన్న ప్రధాన సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారిస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని నెరవేరుస్తుందని, ఇందులో ఎలాంటి అనుమానానికి తావు లేదని పేర్కొన్నారు. గ్రామాల్లో నాయకులు కార్యకర్తలు సమిష్టి ఐక్యత అవసరమని చిన్నచిన్న విభేదాలు ఉన్న వాటిని అప్పటికప్పుడే పరిష్కరించుకోవాలని హితువు పలికారు. మండలంలో 10 కోట్లు నిధులు విడుదల చేశామని, నియోజవర్గం పరిధిలో 100 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎమ్మెల్యే తో పాటు మార్కెట్ చైర్మన్ పాండేశ్వర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బషీరుద్దీన్, కొంతం దయాకర్ రెడ్డి ,భాను ప్రకాష్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి యుగంధర్ రెడ్డి రాములు యాదవ్, మోతే రాములు రామన్ గౌడ్ ఆర్టీసీ షబ్బీర్, మాజీ కో ఆప్షన్ ముస్తాక్, రాములు, రవి కుమార్ యాదవ్ ,కావలి గోవింద్, సత్యనారాయణ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి జిల్లా,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సర్కార్ చేపట్టిన కులగణన సర్వే అస్పష్టత

- బీసీలకు రిజర్వేషన్లు కల్పించి వెంటనే స్థానిక ఎన్నికలు జరపాలి
- టిఎస్ఎస్ సిసి డిసి మాజీ చైర్మన్ ఎట్క నరోత్తం

న్యాల్‌కల్, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : రాష్ట్రంలోని బీసీలకు న్యాయబద్ధంగా రిజర్వేషన్లను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన పూర్తిగా అస్పష్టంగా, గందరగోళంగా ఉందని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాలతో బీసీలకు తీవ్రమైన నష్టం వాటిల్లతోందని, అస్పష్టంగా సర్వే చేపట్టి రాష్ట్రంలో బీసీల జనాభా తగ్గించి మనోవేదనను గురిచేసిందని టిఎస్ఎస్ సిసి డిసి మాజీ చైర్మన్ ఎట్క నరోత్తం రేవంత్ రెడ్డి సర్కార్ పై విమర్శలు గుప్పించారు. గురువారం జహీరాబాద్ పట్టణంలోని మాజీ చైర్మన్ వ్యక్తిగత నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సకల జనుల కులగణన సర్వే ఆధారంగా రాష్ట్రంలో 50% జనాభా ఉన్నట్లు వెల్లడైందన్నారు. త్వరలోనే తిరిగి సర్వే చేపట్టి స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో మాజీ ఎంపిటిసి షికారి శ్రీనివాస్, నర్సింలు, శివకుమార్, మల్ శెట్టి, శ్రీనివాస్, విట్టల్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుడు కర్రోల్ల భాస్కర్ ఇకలేరు

చేర్యాల, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : చేర్యాల పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు కర్రోల్ల భాస్కర్ (60) బుధవారం హఠాన్మరణం చెందారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం ప్రకటించి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 2001 సంవత్సరంలో బీఆర్ఎస్ తరపున జడ్పీటీసీ టికెట్ ఆశించి నిరాశ చెందారు. తెలంగాణ ఉద్యమంలో తనదైన శైలిలో పాత్ర పోషించారు. తన తండ్రి దేవదానం కాంగ్రెస్ సీనియర్ రాజకీయవేత్త కావడంతో తండ్రి వారసత్వాన్ని పునికిపుచ్చుకున్నారు. తన సోదరి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమి చెందారు. ప్రస్తుతం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జిగా కొనసాగుతున్నారు. తన సోదరి గెలుపు కోసం ఘన్ పూర్ నియోజకవర్గంలో పర్యటించి తీవ్రంగా కృషి చేశారు. చేర్యాల ప్రాంతంలో మంచికి మారుపేరుగా ప్రజల మన్ననలు పొంది మంచి పేరు తెచ్చుకున్నారు. ఆయన మృతి పట్ల బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, సిపిఐ, సిపిఎం, కుల సంఘాలు, ప్రజా సంఘాలు సంతాపం ప్రకటించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నేడు శనివారం చేర్యాల పట్టణంలో అంత్యక్రియలు జరగనున్నాయి.

పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : మెదక్ రామాయంపేట మున్సిపాలిటీ, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి అధికారులతో జిల్లా కలెక్టర్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించినారు.ఆయా శాఖలకు సంబంధించిన వివిధ దశలలో ఉన్న పనులను వాటి పురోగతిని సమీక్షించి సాధ్యమైనంత త్వరగా వాటిని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తేవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ కమిషనర్ రామాయంపేట కమిషనర్ పంచాయతీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
15 ఫిబ్రవరి 2025

లదురాజ్‌పల్లి పెద్దగట్టు జాతర నిర్వహణకు అంతా సిద్ధం

- ఈ నెల 16 నుండి 20 వరకు పెద్దగట్టు జాతర
- భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక సదుపాయాలు
- సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- అంగరంగ వైభవంగా జాతరను నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట ప్రతినిధి, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : తెలంగాణలో రెండవ అతి పెద్ద జాతరగా ప్రసిద్ధిగాంచిన దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి వారి జాతర ఈ నెల 16 నుండి 20 వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్టు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శుక్రవారం పెద్దగట్టుపై జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కంటే భక్తులు అధికంగా జాతరకు వచ్చే అవకాశం ఉన్నందున అందుకనుగుణంగా ఏర్పాట్లను చేశామన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించేందుకు రెండువేల మంది సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా వందమందితో షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జాతర పరిసర ప్రాంతాలలో మొత్తం 60 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు . దేవాదాయ శాఖ ద్వారా శానిటేషన్ సిబ్బందిని నియమించడం జరిగిందని, షిఫ్టుకు 30 మంది చొప్పున మూడు షిఫ్టుల్లో 90 మంది పారిశుద్ధ్య సిబ్బంది ఐదు రోజులపాటు పనిచేస్తారని తెలిపారు. మరో 37 మంది అధికారులు పర్యవేక్షిస్తారని అన్నారు. జాతరలో ఏలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా 110 మంది విద్యుత్ అధికారులు, సిబ్బందితో 9 లొకేషన్ ను ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. మిషన్ భగీరథ ప్రధాన పైప్ ద్వారా భక్తులకు త్రాగు నీరు అందింస్తామని, ఇందులో భాగంగా గుట్ట కింది భాగంలో 20వేల లీటర్ల, గుట్టపై ప్రత్యేక ట్యాంకు ఏర్పాటు చేసి నీటిని అందిస్తామన్నారు. సమావేశ అనంతరం అధికారులతో కలిసి జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పెద్దగట్టు చైర్మన్ పోలబోయిన నరసయ్య యాదవ్, సిపిఓ ఎల్.కిషన్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం, సూర్యాపేట డిఎస్పి రవి, సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహశీల్దార్లు శ్యాంసుందర్ రెడ్డి, కృష్ణయ్య, దేవాలయ ఈవో కుశలవయ్య, ఇంట్రా ఈఈ శ్రీనివాసరావు, గ్రిడ్ ఈఈ కర్ణాకర్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారి పాలరాజ్, ఎడిఈ రాములు నాయక్, జిల్లా అగ్నిమాపక అధికారి యజ్ఞ నారాయణ, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పీఎంశ్రీ పాఠశాలల్లో వసతుల కల్పనకు నిధులను వినియోగించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య

వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలలకు మంజూరైన నిధులను పాఠశాలల్లో వివిధ వసతుల కల్పనకు సత్వరమే వినియోగించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ఎంపిక చేసిన పాఠశాలల్లో పీఎం శ్రీ పథకం నిధుల వినియోగం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ శాఖల జిల్లా అధికారులతో పాటు ఎంపీడీవోలు, ఎంఈఓలు, ఏఈలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని ఎంపీడీవోలు, ఎంఈఓ, ఏఈలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా ఒక గంటపాటు నిర్వహించాలన్నారు. ప్రతి విద్యార్థికి అల్పాహారాన్ని (స్నాక్స్) అందించాలని, విద్యాశాఖ రూపొందించిన అభ్యాస దీపికలను తప్పనిసరిగా వినియోగించాలన్నారు. ప్రతి పాఠశాల కూడా వంద శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. విద్యార్థుల జిపిఏ పెరుగుదలకు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 19 ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా (పీఎంశ్రీ)పాఠశాలల్లో వాటికి కేటాయించిన నిధులను సకాలంలో వినియోగించాలన్నారు. పాఠశాలల్లో స్కూల్ లీడర్, క్లాస్ లీడర్, తరగతిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు బ్యాడ్జులను అందించాలన్నారు. జిల్లాలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థులను తెలంగాణ దర్శినిలో భాగంగా చారిత్రక ప్రదేశాలను దర్శించేలా చేయాలన్నారు. విద్యార్థులు తయారుచేసిన సృజనాత్మక కృత్యాలను పాఠశాలలో ప్రదర్శించే విధంగా డిస్ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలల్లో గ్రీన్ ఫండ్ కింద కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులలో మిగిలిన వివిధ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, సమగ్ర శిక్ష గుణాత్మక విద్య సమన్వయ అధికారి ఎ.శ్రీనివాస్ రెడ్డి, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ బద్దం సుదర్శన్ రెడ్డి, జిసిడిఓ సునీత, ప్రణాళిక అధికారి బోయినపల్లి మహేష్, సహాయ గణాంక సమన్వయకులు రఘు చందర్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

- సంక్షేమ అధికారిని లలిత కుమారి

జోగిపేట, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : శుక్రవారం అందోల్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మహిళ, శిశు సంక్షేమశాఖ, జోగిపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బాల్య వివాహాలు నిషేధం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని లలిత కుమారి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆడ పిల్లలను చదివించి, ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని వివరించారు. ఐసీడీఎస్ సీడీపీవో ప్రియాంక మాట్లాడుతూ చెల్డ్ హెల్ప్ లైన్ 1098 గురించి వివరించారు. గ్రామ స్థాయిలో విసిపిసి కమిటీల గురించి తెలియజేసారు. పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ సత్యనారాయణ బాల్య వివాహాల వలన కలిగే ఆరోగ్య పరమైన నష్టాలను గురించి చెప్పడం జరిగింది. జోగిపేట ఎస్సై పాండు ప్రస్తుతం జరిగే ఉమెన్ ట్రాఫికింగ్, సైబర్ క్రైమ్ గురించి చెప్పడం జరిగింది డిసిపియు అధికారి రత్నం మాట్లాడుతూ బాల్య వివాహాలు నిషేధ చట్టం అమలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సఖి అడ్మిన్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ వారి సర్వీసెస్ గురించి చెప్పడం జరిగింది. పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ న్యూట్రిషన్ గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్లు, హెల్త్ సూపర్వైజర్స్, డిసిపియూ సిబ్బంది, వార్డ్ ఆఫీసర్లు, పంచాయత్ సెక్రెటరీస్, ఏఎన్ఎం, ఐకేపీ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గోదావరి తీరంలో విద్యుత్తు తీగల చోరీ

భూనాపూర్, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : మండలంలోని భాదనకుర్తి గ్రామ గోదావరి నది తీరంలో విద్యుత్తు తీగల చోరీ జరిగినట్లు బాధిత రైతులు తెలిపారు. శుక్రవారం గోదావరి తీరంలో ఉన్న వ్యవసాయ క్షేత్రాల రైతులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడారు. సుమారు పదిమంది రైతులకు సంబంధించిన విద్యుత్తు రాగి తీగల చోరీ జరిగిందని, గుర్తు తెలియని వ్యక్తులు చేసిన ఈ ఘటనపై పోలీసులు వెంటనే విచారణ చేపట్టి రైతులకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. చోరీకి గురైన తీగల విలువ సుమారు రూ.70,000/-ల వరకు ఉంటుందని వారు స్పష్టం చేశారు. కాగా రైతుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు.

కొమురవెల్లి మల్లన్న ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి సీతక్క

ఏటూరునాగారం, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో ఈనెల 26 మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కొమురవెల్లి మల్లన్న ఆలయ నిర్మాణ కమిటీ వ్యవస్థాపకులు గోగు మల్లయ్య జ్యోతి కొమురవేల్లి మల్లన్న పట్నాలు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది ఉత్సవాల గోడ పత్రికలను శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న, జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల అధ్యక్షుడు చిటమట రఘు, మాజీ జెడ్పిటిసి నామకరం చందు గాంధీ, నాయకులు జాడి రాంబాబు, ఖలీల్, వావిలాల నరసింహారావు, వావిలాల చిన్న ఎల్లయ్య, గద్దల నవీన్, ఎండి అప్సర్, సర్వా ఆక్షిత్, పోలబోయిన గోపాల్, సాయి, గంపల శివకుమార్, గద్దల నవీన్, రమేష్, ముతేష్, హనుమంతు, గౌస్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ ఘోర పరాజయం

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా అభ్యర్థి విజయం ఖాయం
- కాంగ్రెస్ పాలనపై ఏడాదిలోనే తీవ్ర వ్యతిరేకత
- కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి

సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 14(జనం సాక్షి) : రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ కు ఘోర పరాజయం తప్పదని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా కందిలో బిజెపి జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ కి ఓటమి తప్పదని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేతకాక కేంద్రం నిధులు ఇవ్వట్లేదని చెబుతున్నా రని మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజల వ్యతిరేకిస్తున్నారని అన్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, మాజీ ఎంపీ బీబీ పాటిల్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్పాండే, మాణిక్ రావు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

మొక్కులు చెల్లించుకున్న మంత్రి సీతక్క

ఏటూరునాగారం, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : కన్నాయిగూడెం మండలంలోని ఐలాపూర్ సమ్మక్క సారలమ్మ జాతర కు, కొండాయి మండలంలోని గోవిందరాజులు నాగులమ్మ, సారలమ్మ జాతరకు హాజరై మొక్కులు చెల్లించుకున్నా రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క. ఈ సందర్భంగా మాట్లాడుతూ వన దేవతలగా కొలువబడే సమ్మక్క సారలమ్మ ల దీవెనలు ఆశీర్వాదాలు రాష్ట్ర ప్రజలపై ఈ ప్రజా ప్రభుత్వం పై ఉండాలని కోరిన కోర్కెలు తీర్చే తల్లులు సమ్మక్క సారలమ్మ జాతరల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అభివృద్ధి చేస్తామని మేడారం జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అదే విధంగా కొండాయి, ఐలా పూర్, బయ్యక్కపేట లో కొలువుదీరిన సమ్మక్క సారలమ్మ జాతరకు నిధులు కేటాయించడం జరిగిందని రాబోయే జాతర లోపు ఇంకా మరిన్ని నిధులు కేటాయించి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మణికొండ మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతర కృషి

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : మణికొండ పురపాలక సంఘం అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు గాను రూ.5.50 కోట్ల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. అభివృద్ధి పనులుగా నెక్నాంపూర్, పుప్పాలగూడెలో బస్తీ దవాఖానా లో, వార్డ్ నెంబర్ 8, 18, 4, రూ.2.31 లక్షలతో కాళోజి పార్క్, కెపిఆర్ పార్క్, అబ్దుల్ కలాం పార్కులో పలు అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం చేశారు. రూ 95 లక్షలతో వార్డు నెంబర్ 18 పుప్పాలగూడలో నిర్మించిన సీవరేజ్ లైను సీసీ రోడ్డు ప్రారంభోత్సవం, రూ 30 లక్షలతో వార్డు నెంబర్ 11 నెమలి నగర్ లో నిర్మించనున్న బస్తీ దవాఖానా ను, రూ.1.95 లక్షలతో నెమలి నిర్మించనున్న సిసి రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ సహకారాలతో రాజేంద్రనగర్ నియోజకవర్గం అన్ని వర్గాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. పార్టీలకతీతంగా ప్రజా అభివృద్ధి పనులు పూర్తి చేశానని ఆయన అన్నారు.

తునికాకు టెండర్లను వెంటనే నిర్వహించాలి

- ప్రజలకు ఉపాధి వెంటనే కల్పించాలి

కొత్తగూడ, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : తునికాకు ప్రూనింగ్ సీజన్ దాటిపోతున్నా ఇప్పటివరకు రాష్ట్రంలో తునికాకు టెండర్లను పిలవకపోవడంలో ఆంతర్యమేమిటని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య ప్రశ్నించారు. శుక్రవారం రోజున కొత్తగూడ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తూ ఒరిస్సా, మధ్యప్రదేశ్, చత్తీస్ ఘడ్ తదితర రాష్ట్రాలలో తునికాకు టెండర్లు ఖరారయ్యాయని తెలంగాణ రాష్ట్రంలో ఒక్కసారి కూడా టెండర్లు పిలవకపోవటం శోచనీయమన్నారు. అటవీ ప్రాంతాలోని ఆదివాసీ, గిరిజన పేదవర్గాల వారికి వేసవిలో ఉపాధి కల్పించే తునికాకు ద్వారా ప్రభుత్వం కోట్ల రూపాయల లాభాన్ని గడిస్తున్నదని,అయినప్పటికీ సకాలంలో టెండర్లు పిలవకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. ప్రతి సంవత్సరం జనవరి మాసంలోనే టెండర్లు నిర్వహించే ప్రభుత్వం, అటవీశాఖ ఇంతవరకు ఎందుకు టెండర్లు పిలవలేదని అన్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో ప్రూనింగ్ నిర్వహిస్తేనే నాణ్యమైన తునికాకు వస్తుందని కానీ ఫిబ్రవరి మధ్యలోకి వచ్చినా టెండర్ల నిర్వాహణే ఇంకా మొదలు కాలేదు అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా తెలంగాణ రాష్ట్రంలో తునికాకు సేకరణ కూలీలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని ఐలయ్య అన్నారు. తునికాకు టెండర్ల ఆలశ్యంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని,వాటన్నింటినీ నివృత్తి చేసి తక్షణమే టెండర్లు పిలిచి ఏజెన్సీ ప్రజలు ఉపాధి కోల్పోకుండా చూడాలని డిమాండ్ చేశారు. మన రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు ఆలశ్యం చేయటం వలన కాంట్రాక్టర్లు పక్క రాష్ట్రాలకు వెళ్ళి అక్కడ తునికాకు యూనిట్లు తీసుకొన్నారని,ఇప్పుడు టెండర్లు పెట్టినా ఆకు దిగుబడి రాదనే కారణంగా కాంట్రాక్టర్లు ముందుకు రారని అన్నారు. ఏజెన్సీ ప్రజల ఉపాధి విషయంలో ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించటం సిగ్గు చేటన్నారు. వెంటనే టెండర్లు నిర్వహించకపోతే ప్రజాందోళన నిర్వహించవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సబ్ డివిజన్ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం, యాదగిరి యుగంధర్, పసునూరి రాజమల్లు, తాటి రామయ్య, మద్దెల వెంకటేష్, ఈసం రామస్వామి, ఈ సంసారయ్య,మద్దెల విజయ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

దుమ్ములేపుతోన్న కాంట్రాక్టర్

- ఇబ్బందికి గురువుతోన్న వాహనదారులు

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి ప్రధాన రహదారి ముల్కనూర్ హుస్నాబాద్ సిద్దిపేట్ గత మూడు నెలల నుండి రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించారు. రోడ్డును పెకిలించి కొత్తగా కంకర, డస్ట్ వేసి చదును చేస్తున్నారు. ఇదంతా బాగానే ఉన్నప్పటికీ దుమ్ము రాకుండా ఉదయం సాయంత్రం నీళ్లు కొట్టి చదును చేయాల్సి ఉన్నా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో కొట్టకుండా ఉండేసరికి భీమదేవరపల్లి మండలం ములకనూరులో శుక్రవారం రహదారి పక్కన ఉన్న షాపుల యజమానులు ప్రజలు గంటసేపు వాహనాలను అడ్డుకున్నారు. ముల్కనూర్ పోలీస్ వచ్చి ట్రాఫిక్ క్లియర్ చేశారు. ముల్కనూర్ సమీపంలో పెద్ద వాహనాలు వెళ్లే సమయంలో దుమ్ముకి ఎదుటి వాహనాలు కనిపించని పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో రోడ్డు మరమ్మతులు చేసేటప్పుడు నత్తనడకన పనులు చేస్తూ వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న పట్టించుకునే నాయుకుడు లేకుండా పోయిందని అంటున్నారు. ఇప్పటికైనా రోడ్డు మరమ్మతులు జరుగుతున్న చోట నిత్యం నీళ్లు కొట్టి చదును చేసి దుమ్ము రాకుండా చూడాలని, ప్రయాణికులు, స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. పెద్ద వాహనాలు వెళ్తున్న సమయంలో బైకుపై వెళ్తుంటే అ దుమ్ము కి ఏమీ కనిపించట్లేదు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పనుల్లో నాణ్యతాలోపం కూడా కనిపిస్తుంది. అధికారులు స్పందించి నీటితో చదును చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు.

బీసీలకు అన్యాయం చేయాలని చూస్తే ఊరుకునేది లేదు

కరీంనగర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 14 (జనంసాక్షి)

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న రీ సర్వే పక్కాగా చేపట్టాలని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. గత 75 ఏళ్లుగా బీసీలను ఏ విధంగా మోసం చేస్తున్నారో అదే తీరులో మరోసారి మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. కరీంనగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గంగుల కమలాకర్ మాట్లాడారు. కాంగ్రెస్ చేపట్టిన కుల గణన అంతా కాకి లెక్కలేనని ఆరోపించారు. కాంగ్రెస్ ఏర్పాటు చేసిన బీసీ కమిషన్ ఎక్కడ పోయిందని ప్రశ్నించారు. బీసీ గణన శాస్త్రీయంగా చేయకపోతే హైకోర్టు కొట్టి వేస్తుందని పేర్కొన్నారు. బీహార్, కర్ణాటకలో ఇలాగే జరిగిందని, మరోసారి తెలంగాణాలో అదే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 2011 జనాభా లెక్కల ప్రకారమే తెలంగాణ రాష్ట్రంలో మూడున్నర కోట్లకు పైగా జనాభా ఉన్నట్లు తేల్చారని సరాసరి జనాభా పెరుగుదల శాతం 13.8 ఉంటుందని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ లెక్కన తీసుకున్న ఇప్పటికీ తెలంగాణ రాష్ట్ర జనాభా నాలుగు కోట్ల 20 లక్షలకు పైగా దాటి ఉండాలన్నారు. ఆధార్ లెక్కలు తీసుకున్నా 3.96 కోట్ల ఆధార్ ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయన్నారు. కేంద్రం ఎన్నికల సంఘం జనవరి 5న ఇచ్చిన ఓటరు జాబితా ప్రకారం కూడా 3.30 కోట్ల ఓటర్లు ఉన్నారని విద్యాసంస్థల లెక్కలు తీస్తే మరో 60 లక్షల మంది విద్యార్థులు ఉన్నట్లు అధికారికంగా లెక్కలు చెబుతున్నాయని వివరించారు. ఈ లెక్కన చూసినా సుమారుగా నాలుగు కోట్ల తెలంగాణ జనాభా ఉన్నట్టు తేలుతుందని పేర్కొన్నారు. మరి కాంగ్రెస్ ప్రభుత్వం మూడు కోట్ల 75 లక్షల మంది మాత్రమే తెలంగాణ జనాభా అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీలు రాష్ట్రంలో 56 శాతం మేరకు ఉంటారని పేర్కొన్నారు. బీసీలకు వాటా మేరకు రిజర్వేషన్లు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలకు అన్యాయం చేయాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, పోరాటం చేస్తామని హెచ్చరించారు.

గుడిసెవాసులకు ప్రభుత్వం పట్టాలివ్వాలి

సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి డిమాండ్

చేవెళ్ల, ఫిబ్రవరి 24 (జనంసాక్షి)

భూపోరాట కేంద్రంలో ఘనంగా రెండవ వార్షికోత్సవం సందర్భంగా గుడిసెలు వేసుకున్న గుడిసె వాసులకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి డిమాండ్ చేశారు. చేవెళ్ల మండల కేంద్రంలోని 75వ సర్వే నెంబర్ లో ఇండ్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని ఇండ్ల పట్టాల కోసం భూపోరాటం చేస్తున్నారు. శుక్రవారానికి గుడిసెలు వేసి రెండు సంవత్సరాలు అవుతున్న సందర్భంగా మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి అధ్యక్షతన రెండవ వార్షికోత్సవము ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి హాజరై మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలుగా భూ పోరాట కేంద్రంలో ఎలాంటి మౌలిక వసతులు మంచినీరు కరెంటు టాయిలెట్స్ లేకున్నా ఎండలకు ఎండి చలికి వణుకుతూ వర్షానికి తడుస్తూ మొక్కవోని దీక్షతో ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని భూపోరాటం చేస్తున్న గుడిశ వాసులను అభినందించారు. అదేవిధంగా ప్రభుత్వం వెంటనే స్పందించి గోపోరాట కేంద్రంలో మౌలిక వసతులు కల్పించాలని పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గుడిసె వాసులకు పట్టాలు వచ్చేవరకు భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటం చేస్తుందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ప్రభు లింగం, కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్, బికేయంయు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య, మొయినాబాద్ మండల కార్యదర్శి కే శ్రీనివాస్, షాబాద్ మండల కార్యదర్శి జంగయ్య, గండిపేట మండల చేవెళ్ల పార్టీ సహాయ కార్యదర్శి ఎండి మక్బుల్, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, ఏఐటియుసి మండల అధ్యక్షుడు శివ, బాబురావు, లలితమ్మ, సుగుణమ్మ, రమాదేవి, పెంటయ్య, శ్రీకాంత్, యాదగిరి, గుడిసె వాసులు తదితరులు పాల్గొన్నారు.

హ్యూమన్ వరల్డ్ ఫర్ యానిమల్స్ పునఃప్రారంభం

ఇంటిగ్రేటెడ్ మార్కెటింగ్ ప్రచారం ప్రారంభం

హైదరాబాద్ (జనంసాక్షి)

యానిమల్ ఛారిటీ హ్యూమన్ సొసైటీ ఇంటర్నేషనల్ ఇండియా భారతదేశం ప్రపంచవ్యాప్తంగా జంతువుల కోసం శాశ్వతమైన మార్పును సృష్టించే లక్ష్యంలో స్పష్టతని నెలకొల్పడానికి హ్యూమన్ వరల్డ్ ఫర్ యానిమల్స్‌గా దాని పునఃప్రారంభం కోసం గ్లోబల్ ఇంటిగ్రేటెడ్ ప్రచారాన్ని ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా 30 సంవత్సరాలకుపైగా, భారతదేశంలో ఒక దశాబ్దానికి పైగా, హ్యూమన్ వరల్డ్ ఫర్ యానిమల్స్-గతంలో హ్యూమన్ సొసైటీ ఇంటర్నేషనల్ అని పిలువబడేది-జంతు హింస, బాధలకు మూల కారణాలను పరిష్కరించడానికి పని చేసింది. ఈరోజు, సంస్థ పరిధిని, జంతు హింసను అంతం చేయడానికి సాహసోపేతమైన పనిని తెలియజేయడానికి, ఇది దాని అంతర్జాతీయ సంస్థలను ఒక కొత్త పేరు, లోగోతో ఏకం చేస్తోంది, ఇది దాని ప్రపంచ, అన్ని జంతువుల దృష్టిని తెలియజేస్తుంది. మా స్థాపించినప్పటి నుండి, మేము ప్రపంచవ్యాప్తంగా ఉన్న జంతువులపై మా ప్రభావాన్ని పెంచడం కొనసాగించాము" అని హ్యూమన్ వరల్డ్ ఫర్ యానిమల్స్ ప్రెసిడెంట్, సిఇఓ కిట్టి బ్లాక్ చెప్పారు. "ఇది మా సంస్థ జీవితంలో చాలా ఉత్తేజకరమైన కొత్త అధ్యాయం. మా నోమోర్50 క్యాంపెయిన్‌తో జంతు హింసకు పెనాల్టీలు పెంచాలని వాదిస్తూ, పెంపకంలో ఉన్న జంతువుల క్రూరమైన నిర్బంధాన్ని అంతం చేయాలని, మొక్కల ఆధారిత ప్రొటీన్‌లను ప్రోత్సహించాలని ప్రచారం చేస్తున్నా, ఆధునిక జంతువులేతర పద్ధతులతో కాలం చెల్లిన జంతు పరీక్షల భర్తీకి ప్రోత్సహించడం, కృషి చేయడం లేదా ప్రపంచంలోని అత్యంత క్రూరమైన పరిస్థితుల్లో జంతువులను రక్షించడం. ప్రపంచాన్ని అన్ని జీవులకు దయగల ప్రదేశంగా మార్చడానికి ప్రయత్నిస్తూ ఉండండి" అని హ్యూమన్ వరల్డ్ ఫర్ యానిమల్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అలోక్‌పర్ణ సేన్‌గుప్తా అన్నారు.

రేడియాలజిస్టు నియామకం కోసం కలెక్టర్ కు నివేదిస్తా

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా శ్రీనివాసులు

వనపర్తి,ఫిబ్రవరి14 (జనంసాక్షి):

వనపర్తి జిల్లా కేంద్రంలోని మాతాశిశు సంరక్షణ కేంద్రంలో రేడియాలజిస్టును నియమించాలని కోరుతూ కలెక్టర్ కు నిశేదిస్తానని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు హామీ ఇచ్చారు. రేడియాలజిస్టుతో పాటు స్థానిక ఎంసీహెచ్ లో పలు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఐద్వా అధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని డీఎంఅండ్ హెచ్ఓ శుక్రవారం సందర్శించారు .ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర నాయకులు కందికొండ గీత, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు గద్వాల సాయిలీల మాట్లాడుతూ రేడియాలజిస్టును నియమించేంత వరకు దశలవారీగా వివిధ రూపాల్లో పోరాటాలు కొనసాగిస్తాం అన్నారు.వనపర్తి జిల్లా మాత శిశు సంరక్షణ కేంద్రంలో రేడియాలజిస్టును నియమించాలని ఐద్వా ఆధ్వర్యంలో మూడు రోజులపాటు రిలే దీక్షలు నిర్వహించామని అన్నారు.జిల్లావ్యాప్తంగా పేద ప్రజలు గర్భిణీ స్త్రీలు యంత్రాలు ఉండి కూడా డాక్టర్స్ లేక అవస్థలు పడుతున్నారు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు నియమించాలని కోరారు. ఆసుపత్రిలో ప్రాథమిక వైద్య సదుపాయాలు కొరత కారణంగా గర్భిణీలకు శిష్యులకి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సదుపాయాల కొరత కారణంగా గర్భిణీలు, శిశువులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని డాక్టర్ ను వెంటనే నియమించాలని డాక్టర్ శ్రీనివాస్ ని కోరారు. దీక్ష కార్యక్రమంలో ఐద్వా ప్రతినిధులు శాంతమ్మ, రేణుక, కవిత, రాణి ,చిట్టెమ్మ , మంజుల, మాణిక్యమ్మ, మణెమ్మ, పద్మ టాన్ కార్యదర్శి పరమేశ్వర చారి ,కురుమయ్య గంధం గట్టన్నా ,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ ఏంటి నెంబర్ గంధం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వంతో పోరాడుతా..

కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై.అశోక్ కుమార్

నస్పూర్, ఫిబ్రవరి 14, (జనంసాక్షి)

ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే ఉపాధ్యాయుల,అధ్యాపకుల గొంతుకనై వారి సంక్షేమం కోసం నిరంతరం ప్రభుత్వంతో పోరాడుతానని కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై.అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం నస్పూర్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరణ,317 జీవో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలపు వేతనం,కనీస వేతనం అమలు చేయిస్తానని హామీ ఇచ్చారు.4 వేల కోట్ల పెండింగ్ బకాయిలు ,పదవి విరమణ పొందిన వారికి పెన్షన్ బెనిఫిట్స్,ఫిట్మెంట్ తో పిఆర్సి ప్రభుత్వంతో ఇప్పించేలా కృషి చేస్తానని తెలిపారు.గురుకుల పాఠశాల టైం టేబుల్ మార్పు, ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ అమలుచేసి ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 57 ప్రకారం నెలవారి ప్రమోషన్లు,అర్హత ఉన్న ఉపాధ్యాయులకు జేఎల్, ఎంఈఓ,డివైడిఈఓ,డైట్ లెక్చరర్ లకు ప్రమోషన్ ల అమలుకు కృషి చేస్తానని తెలిపారు.మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 కింద వేతనాల అమలుకు ప్రభుత్వంతో పోరాడుతానన్నారు. అనంతరం టీఎస్ యుటిఎఫ్,టిపిటిఎఫ్,ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి. శాంత కుమారి, టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ.భుజంగరావు,టీఎస్ ఎస్సీ, ఎస్టీ టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రాజనర్సు బాపు,టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాజా వేణు,టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

31 కిలోల ఎండు గంజాయి పట్టివేత

రూ.7.92 లక్షల విలువ చేసే.16 ప్యాకిట్లు లభ్యం

పాలకుర్తి, ఫిబ్రవరి 14(జనంసాక్షి)

నిషేధిత గుజాయిని తరలిస్తున్న అంతరాష్ట్ర ముఠా గుట్టురట్టు చేసిన ఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పాలకుర్తి పోలీసులు చాక చక్యంగా వ్యవహరించి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకోవడంతో పాటు వారి వద్ద నుంచి రూ.7.92 లక్షల విలువ చేసే 16 ప్యాకెట్లలోని 31 కిలోల ఎండు గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి మీడియాకు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ముంబైలోని రాబెల్ ప్రాంతానికి అశిష్ రామ్ నాయక్ యాదవ్, రాహుల్ రామ్ లఖన్ తివారి అదే ప్రాంతంలోని మోతీ టెక్ కంపనీలో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారు. వచ్చే వేతనం జల్సాలకు సరిపోక పోవడంతో ఈజీ మనీ కోసం గంజాయి విక్రయించాలని ఇరువురు నిర్ధారించుకున్నారు. ఈ క్రమంలో వారితో కలిసి ఉద్యోగం చేసిన అన్ను గంజాయి సరఫరా చేస్తున్నాడని తెలుసుకొని ఒడిశా లోని భువనేశ్వర్లో కలిశారు, అన్నుతో మాట్లాడి ఆయన వద్ద రూ. 1,80 లక్షలకు 31 కిలోల ఎండు గంజాయిని కొనుగోలు చేశారు. భువనేశ్వర్ నుంచి తిరిగి ముంబై రైలులో వెళుతున్న క్రమంలో వరంగల్ రైల్వే స్టేషన్లో రైల్వే పోలీసులు తనిఖీలు చేస్తుండగా భయంతో నిందితులు రైలు దిగి బస్టాండ్ వైపు వెళ్లారు. రైలులో గంజాయి తీసుకు వెళ్లడం సాధ్య పడదని భావించిన నిందితులు హైదరాబాద్కు వెళ్లే క్రమంలో వరంగల్లో బస్సు ఎక్కి పాలకుర్తి కి చేరుకున్నారు. ఆ సమయంలో పోలీసులకు అనుమానస్పదంగా ఇరువురు కనిపించారు. పోలీసులను గమనించిన నిందితులు పారిపోయేందుకు యత్నించగా, పోలీసులు చాక చక్యంగా అదుపులోకి తీసుకొన్నారు. వారి బ్యాగులు సోదా చేయగా 16 ప్యాకెట్లు (ఒక్కో ప్యాకెట్ విలువ రూ. 25 వేలు) ఎండు గంజాయి లభ్యమైంది, వారిని అరెస్టు చేయడంతో పాటు గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు సీజ్ చేశారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్కు తరలించారు. అంతరాష్ట్ర ముఠాను చాకచక్యంగా పట్టుకోవ డంలో సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్సై పవన్ కుమార్ లు కీలకంగా వ్యవహరించడంతో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ ప్రత్యేకంగా అభినందించారు.

రోడ్డు వెడల్పు పనుల్లో నష్టం కలిగించొద్దు

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి)

జిల్లాలో జరిగే రోడ్డు వెడల్పు పనులలో గృహ యజమానులకు నష్టం కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.శుక్రవారం కలెక్టర్ మీటింగ్ హాల్ లో కోస్గి రోడ్డు వెడల్పు పనులపై తహసీల్దార్ మున్సిపల్ అధికారులు ఇళ్లు, వ్యాపార సముదాయాలు కోల్పోయే వారితో డిస్ట్రిక్ట్ లెవెల్ నెగోషియేషన్ సమావేశం నిర్వహించారు.దాదాపు (40) మంది హాజరు అయ్యారు. రూ.4200 స్క్వేర్ యాడ్ ప్రకారం రెసిడెన్షియల్ ప్లాట్స్ కు, రూ. 11,600 కమర్షియల్ షాప్ లకు నష్టపరిహారం ఇవ్వటానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. 188 మందికిగాను, 165 మంది ప్రభుత్వం చెల్లించే నష్టపరిహారం తీసుకొనుటకు సమ్మతి తెలిపారు. ఈ సమావే శంలో అదనపు కలెక్టర్ బెన్ షాలం ,ఆర్ అండ్ బి ఎస్సీ ఆర్డీవో రామచంద్ర, తహసీల్దార్, బక్క శ్రీనివాస్, నాగ రాజు కమిషనర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బైపాస్ బాధితులకు కొత్తగా ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

ప్రతి కుటుంబానికి 50 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలి
ప్రజా భవన్ ను ముట్టడిస్తాం..

చారకొండ, ఫిబ్రవరి 14 (జనంసాక్షి)

చారకొండ మండల కేంద్రంలో జాతీయ రహదారి 167 రోడ్డుకు అడ్డంగా ఉన్న ఇండ్లను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అక్రమంగా 29 ఇండ్లను జెసిబిలతో నేలమట్టం చేయడంతో పేదలంతా దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, బాధితులకు వెంటనే నూతన ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. చార కొండ మండల కేంద్రంలో బైపాస్ రోడ్డు బాధితుల నిరాహార దీక్షలు నాలుగవ రోజుకు చేరాయి. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు మాట్లాడుతూ జాతీయ రహదారి బైపాస్ బాధితులకు ఎలాంటి ప్రత్యామ్నాయం చూపియకుండా హఠాత్తుగా వచ్చి అధికారులు, పోలీసు భారీగా మోహరించి వారి ఇండ్లను నేలమట్టం చేశారని అన్నారు. కనీసం తమ ఇంట్లో ఉన్న సామాన్లను తీసుకోవడానికి సమయం ఇవ్వండి అని అడిగినా ఇవ్వకుండా దౌర్జన్యంగా నిర్దాక్షణంగా కూల్చివేశారని ఆరోపించారు. గతంలో ఇచ్చిన నష్టపరిహారం బాధితులకు ఏమాత్రం సరిపో దని వారికి ఇచ్చిన పరిహారం కనీసం 100 గజాల జాగా కూడా రాని దుర్మార్గమైన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం బాధితులకు ఇంటి స్థలం తో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని నిర్వాసితులకు 50 లక్షలు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజా భవన్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు, సిపిఎం ఏరియా కార్యదర్శి బి బాలస్వామి, సిపిఐ కల్వకుర్తి తాలూకా ఇంచార్జ్ డాక్టర్ శ్రీను బాధితులు కిరణ్, అనిల్ , విజయ, అలివేలు శిరీష, అశోక్ రెడ్డి, చిట్టమ్మ ,లాలమ్మ, గుండె బాలనారి వెంకటమ్మ, సుమతమ్మ, కవిత, నూనె విష్ణు ,సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీసీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) :

డబ్బులు ఉన్నవారికి ...నిరుపేదలకు జరుగుతున్న ఎన్నికలు బీఎస్పీ నుంచి బరిలో పట్టభద్రుల అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ

కరీంనగర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ పట్టభద్రుల అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ...కార్పొరేట్ శక్తులకు, సామాన్య వ్యక్తికి జరుగుతున్న ఎన్నికలని అన్నారు. గత 15 సంవత్సరాల నుంచి వివిధ రకాలుగా ప్రజలకు సేవ చేస్తూ ప్రజల్లో ఒక వ్యక్తిగా మమేకమై వస్తున్నానని పట్టభద్రులందరూ నన్ను ఆశీర్వదించాలని, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాకుండా ఒక బీసీ బిడ్డగా నన్ను శాసనమండలికి పంపించాలని కోరారు. అదేవిధంగా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ మాట్లాడుతూ... కేవలం తమ విద్యాసంస్థలు కాపాడుకోవడం కోసమే, సొంత ప్రయోజనాల కోసమే ముందుకు వస్తున్నాడని, ఏనాడు ప్రజలను దగ్గరికి తీసుకొని సేవ చేసిన దాఖలు లేవని అలాంటి వ్యక్తులు బీఫామ్ తీసుకొని ముందుకు వస్తున్నారని వారిని పట్టభద్రులు గుర్తించి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. అలాంటి వారు శాసనమండలికి పంపిస్తే నిరుద్యోగులకు, పట్టభద్రులకు ఒరుగకట్టేది ఏముండదని కేవలం తమ సంస్థలను కాపాడుకోవడం కోసమే ముందుకు వస్తున్నారని, మేధావులు అయినటువంటి పట్టభద్రులు ఆలోచన చేసి బిఎస్పి అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ నిమిషాని రామచందర్, జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్, బీఎస్పీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిధుల రికార్డులు మెయింటైన్ తప్పనిసరి

కొనుగోలు చేసిన సామాగ్రి పాఠశాలలో అందుబాటులో ఉండాలి

పోతిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆకస్మిక తనిఖీ

సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 14 (జనంసాక్షి)

ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల కొనుగోలు చేసిన సామాగ్రి కి సంబంధించి రికార్డులు మెయింటైన్ చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం పోతిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలకు ప్రభుత్వం కేటాయించిన స్కూల్ గ్రాంట్, స్పోర్ట్స్ గ్రాంట్, ఇతర నిధులను పాఠశాలల అవసరాలకి ఖర్చు చేయాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులకు సూచించారు.జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా విద్యాశాఖ అధికారి, సంరక్ష కోఆర్డినేటర్లు, డి సి ఈ బి కార్యదర్శి తో విద్యాశాఖ కార్యక్రమాలు పదోతరగతి వార్షిక పరీక్షలు పాఠశాలకు విడుదలైన నిధులు గురించి ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారుల ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాలలకు విడుదలైన నిధులను ప్రధానోపాధ్యాయులు పాఠశాలల అవసరాలకు ఖర్చు చేయాలని స్కూల్ గ్రాంటు, స్పోర్ట్స్ గ్రాంటు ఇతర నిధులను వెంటనే ఖర్చుచేసి కొనుగోలు చేసిన సామాగ్రి పాఠశాలల్లో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వం మంజూరు చేసిన ప్రతి రూపాయికి సంబంధించి లెక్కలను రికార్డులను మెయింటైన్ చేయాలని అధికారులకు సూచించారు. సమీక్ష ముగిసిన అనంతరం కలెక్టర్ పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవతరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులను పరిశీలించి వారి ప్రతిభా సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. 10వ తరగతి జీవితంలో కీలకమైనదని పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందన్నారు పదవ తరగతి పరీక్షలు సమయం దగ్గర పడుతున్నందున ప్రతిరోజు అన్ని సబ్జెక్టులు చదువుకునేలా వ్యక్తిగతంగా టైం టేబుల్ రూపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల తో మాట్లాడి పాఠశాలకు వచ్చిన నిధులు ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిధుల ఖర్చు వివరాలు నివేదిక రూపంలో సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు వెంటనే ఆయా పాఠశాలలకు మంజూరైన నిధులను వెంటనే ఖర్చు చేయాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులలో టైం టేబుల్ ప్రకారం స్నాక్స్ అందించాలని తగిన ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పాలకవర్గాలు లేక ప్రజల్లో అసహనం

- ఏప్రిల్ తర్వాతనే స్థానిక సమరం
- ఎర్రని ఎండలోనే ఎన్నికలంటే జంకు

నాగిరెడ్డిపేట, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : గ్రామపంచాయతీలో పాలకవర్గాలు లేక పల్లెల్లో పాలన పడకేసింది.అభివృద్ధికి ఆటంకంగా మారింది.సర్పంచుల పదవీకాలం ముగిసి ఏడాది దాటింది.ప్రాదేశిక సభ్యుల పదవి కాలం ముగిసి ఆరు నెలలు దగ్గరికి వస్తుంది.గ్రామాల్లో అధికారుల పాలన కొనసాగుతుంది. అధికారులను పాలనలో గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పన మూలన పడింది.ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం ఏదో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం వల్ల అధికారులు వాటిలో నిమగ్నమైతున్నారు. అభివృద్ధి దేవుడి ఎరుగు పల్లెల్లో పారిశుద్ధం పడిచేసింది.మురికి కాలువలు కంపు కొడుతున్నాయి. గ్రామాల్లోని వీధులు పరిసరాలు చెత్తాచెదారంతో నిండి దుర్వాసన వెదజల్లుతూ తలపిస్తున్నాయి. రోడ్లు చెత్తలతో నిండిపోయి దుమ్ములేస్తున్నాయి. అడిగే నాథుడు లేక అధికారుల పాలనలో విసిగి వేసారిపోతున్నారు. కష్టనష్టాలను ఓర్చి గ్రామాలను తీర్చిదిద్దిన పాలకవర్గాల పనితీరు ప్రజలు వల్లే వేసుకుంటున్నారు. నిజానికి గ్రామపంచాయతీ పాలకవర్గాలతోనే గ్రామాల్లో వెలుగులు నిండేది. అలాంటి పాలకవర్గాలు లేక నెలల తరబడి ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. ఎప్పుడేప్పుడా అని స్థానిక సంస్థ

ఎన్నికల ప్రజలు ఆతృతగా ఎదురు చూస్తూనే ఉన్నారు. రేపు మాపు అనే సంకేతాలు ఇచ్చిన ప్రభుత్వం ఇక ఇప్పట్లో ఎన్నికలు లేవని స్పష్టం చేయడంతో ప్రజలతోపాటు ఆశావాహుల్లో నిరాశను నింపింది. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రకటన ద్వారా ఇక ఇప్పట్లో ఎన్నికలు లేవని తేటతెల్లం అయింది.కులగనపై తర్జనభజన పడుతున్న సర్కార్ మరో నెల రోజుల గడువు పెంచింది. ఈ నెల 28 వరకు గడువు పెంచినప్పటికీ కనీసం నెల రోజులకు పైగానే పడుతుందని అంటున్నారు.

బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14 (జనం సాక్షి) : ఉద్యోగులకు లబ్ధి చేకూర్చడం కోసం బీజేపీ ప్రభుత్వం ఆదాయ పన్ను పరిమితిని 12 లక్షలకు పెంచిందని,దేశ ప్రజలందరూ మోది, బీజేపీల వెంటనే ఉన్నారని పార్లమెంటు సభ్యులు, జాతీయ ఓబీసి అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యక్రమంలో టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ల సమావేశం శుక్రవారం నిర్వహించడం జరిగింది.కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి హాజరైన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ ఓబీసి అధ్యక్షుడు లక్ష్మణ్ హాజారయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డిలో కామారెడ్డి ఎమ్మెల్యేగా బీజేపీ పార్టీ అభ్యర్థి వెంకటరమణారెడ్డి గేలిచి చరిత్ర సృష్టించారన్నారు. తెలంగాణ లో ప్రజలు బీజేపీ పార్టీ వైపు ఉన్నారని, రాష్ట్ర సమగ్ర ఆభివృద్ధిని ఆలోచించి గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పాల్గొని ఓటును వేయాలన్నారు. భారతదేశంలో ఉన్న ప్రజలందరూ ప్రధానమంత్రి మోదీ వైపు ఉన్నారన్నారు. మొన్నటి కేంద్ర బడ్జెట్ సమాజ అభివృద్ధి కోసం తోడ్పటైందన్నారు. మహిళలు స్వశక్తి కావాలని, చట్టసభలో రిజర్వేషన్లను ప్రకటించడం జరిగిందన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులకి 12 లక్షల వరకు ఆదాయ పన్నును మాపీ చేసిన ఘనత బీజేపీకి ఉందన్నారు. విధాన సభలో ప్రశ్నించే గొంతు ఎత్తడానికి బీజేపీ అభ్యర్థులయిన అంజిరెడ్డి, మల్క కొమురయ్యలను

గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, నాయకులు శ్రీకాంత్, భరత్, నరేందర్, వేణు భరత్, సురేష్,బాల్ రాజు, సురేష్, అనిల్, భూపాల్, ప్రవీణ్, రమేష్, సంపత్, మరియు ఓటర్ ఇంచార్జ్ లు పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

- ఆరోగ్య సమస్యల నివారణకు జాగ్రత్తలు తెలిపే కరపత్రాలు విడుదల

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14 (జనం సాక్షి) : కాలానుగుణ వాతావరణ పరిస్థితుల మార్పులకు అనుగుణంగా రానున్న వేసవి కాల పరిస్థితుల దృష్ట్యా సంభవించే ఆరోగ్య సమస్యలను నివారించడానికి తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ వాతావరణ మార్పుల ఆరోగ్య సమస్యల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కరపత్రాలు, గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ చేత ఆవిష్కరించబడినవి. కార్యక్రమంలో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాలో క్షేత్ర స్థాయిలో ప్రతి మండల గ్రామ పంచాయతీలవారీగా తీవ్రమైన ఎండల వల్ల సంభవించే వడ దెబ్బ తదితర అత్యవసర ప్రజారోగ్య సమస్యల గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని, ఇట్టి విషయంలో వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ తీవ్రమైన వేడి వల్ల వచ్చే వడ దెబ్బ ఇతర ఆరోగ్య సమస్యలు సంభవించినప్పుడు వెంటనే స్పందించాలని సూచించారు. శుక్రవారం ఆవిష్కరించిన

గోడ ప్రతులను, కరపత్రాలను విస్తృతంగా ప్రజలకు చేరవేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.చంద్రశేఖర్, ఎన్.సిడి ప్రోగ్రాం అధికారి డా.శిరీష, వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.విద్య, అదనపు జిల్లా వైద్యాధికారి డా.ప్రభు దయా కిరణ్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎన్.భీమ్ కుమార్ , వైద్యాధికారులు పాల్గొన్నారు.

నియమావళి మేరకు ఎన్నికలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : మండల, జిల్లా ప్రాదేశిక నియోజక వర్గాల ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ వి.విక్టర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గాలకు, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గాలకు జరిగే ఎన్నికలు సమర్థవంతంగా ఎన్నికల నియమావళి మేరకు ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. రిటర్నింగ్ అధికారులకు, సహాయ రిటర్నింగ్ అధికారులకు అందజేసిన రూల్స్ పుస్తకాలను చదవాలని, ఎన్నికల నియమ నిబంధనల మేరకు ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, ఉపసంహరణ, అప్పీలు, తదితర విషయాలను శిక్షణలో తెలుసుకోవాలని అన్నారు. ఈ శిక్షణ లను మాస్టర్ ట్రైనర్ ఇవ్వడం జరుగుతున్నదని , ఏమైనా సమస్యలు ఉంటే నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఈ శిక్షణలో జడ్పీ సీఈవో చందర్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

గాంధారి, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు కామారెడ్డి జిల్లా బాల బాలికల జట్టును శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాంధారిలో ఎంపిక చేసినట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంగా వేంకటేశ్వర గౌడ్ తెలిపారు. బాల బాలికలకు అండర్ 16 విభాగంలో జిల్లా నలుమూలల నుండి బాలురు 65 బాలికలు 50, పాల్గొన్న క్రీడాకారుల్లో ఉత్తమ క్రీడా ప్రదర్శన చేసిన 12 మందిని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 20 నుంచి వికారాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికన అయిన జట్టు కామారెడ్డి కి ప్రాతినిధ్యం వహిస్తుందని ఆయన తెలిపారు. ఎంపికయిన బాలురు జట్టు..12 విద్యార్థులు, 12 బాలికల విద్యార్థి జట్టు ఎంపిక ఆయ్యారు. ఎంపిక కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుల బాణాల భాస్కర్ రెడ్డి, లక్ష్మన్ రాథోడ్,రాజు,సంజీవ్, బాలకృష్ణ , అశ్విన్, నిరంజన్ పాల్గొన్నారు.

మహిళపై చేయి చేసుకున్న బోధన్ రూరల్ సీఐ

- ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు

ఎడపల్లి, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) : బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు ఓ మహిళపై చేయి చేసుకున్న సంఘటన శుక్రవారం బాధిత మహిళ ఎడపల్లి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చింది. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఈవిధంగా ఉన్నాయి. రెంజల్ మండలం దూపల్లి గ్రామానికి చెందిన బోయి భాగ్య తన కుమారుడితో కలిసి జాన్కంపేట్ లక్ష్మీనరసింహస్వామి జాతరకు వచ్చింది. అయితే తన పర్సు పోగొట్టుకున్న బోయి భాగ్య కోనేరు వద్ద తన కొడుకు కోసం కొనుగోలు చేసిన దుకాణం వద్ద పడిపోయిందని అక్కడ వెతికింది. ఈ విషయాన్ని అక్కడ గల పోలీసులకు తెలిపింది. అయితే ఈ విషయాన్ని పట్టించుకోని బోధన్ రూరల్ సీఐ విజయ్

బాబు తనపై విచక్షణరహితంగా కొట్టాడని బాధితులు బోయి భాగ్య శుక్రవారం ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

కోనేరులో దూకపోతే ప్రాణాలు కాపాడా : రూరల్ సీఐ

ఈ విషయమై రూరల్ సీఐ విజయ్ బాబును జనంసాక్షి వివరణ కోరగా, సదరు మహిళా తన కొడుకుతో కలిసి కోనేరులో దూకెందుకు ప్రయత్నించగా ప్రాణాలు కాపాడడం జరిగిందన్నారు. కోనేరు పరిసర ప్రాంతాల నుండి వెళ్లాలని ఎన్నిసార్లు చెప్పినప్పటికీ వినిపించుకోలేదని అయినప్పటికీ తమ మహిళా సిబ్బంది ఆమెను ఆటోలో ఎక్కించి స్వంత ఖర్చులతో ఇంటికి పంపించడం జరిగిందని స్పష్టం చేశారు. తాను మహిళపై ఎలాంటి దాడి చేయాలేదని స్పష్టం చేశారు.

పేదలకు భూముల కోసం నిరంతరం పోరాడుతాం

గాంధారి, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : చద్మల్ గ్రామంలో పేద ప్రజల భూముల కోసం నిరంతరం పోరాటం చేస్తామని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోతి రామ్ నాయక్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్ నాయక్అన్నారు. శుక్రవారం చద్మల్ గ్రామ సమావేశం జరిగింది. గత 100 సంవత్సరాల నుంచి ప్రభుత్వ భూమిని అలాగే పోడు భూమిని సాగు చేసుకుంటూ, అక్కడ ఉన్న దళిత పేదలు నివసిస్తున్నారు. కానీ గత పదేళ్ల క్రితం మైనింగ్ పేరుతో కొంత భూమి గుంజుకున్నారు. ఎటువంటి నష్టపరిహారం ఇవ్వలేదు. అలాగే భూమికి బదులు భూమి ఇస్తామని చెప్పి భూమి చూయించలేదు. కొంతమంది పోడు భూమిని సాగు చేసుకుంటూ ఉన్నారు. వారికి ఎటువంటి హక్కు పత్రాలు ఇవ్వలేదు. కాగా ఏటుతోచని పరిస్థితుల్లో అక్కడ దళితులు నివసిస్తున్నారు. కూలి మీద ఆధారపడి బతకడమే తప్ప సెంటు భూమి పట్టలేదు.

ఎటువంటి ప్రభుత్వ పథకాలు అందటం లేదు. కనీసం అక్కడ నివాసం ఉండడానికి గుడిసెలు నివాసించాల్సి వస్తుంది. ప్రభుత్వాలు మారుతున్నాయి, లీడర్లు మారుతున్నారు. కాని చద్మాల్ గ్రామా దళితుల పరిస్థితులు నక్సలైట్ల కాలంలో ఎట్లా ఉన్నాయో అలాగే కనబడుతున్నాయి. అందుకని రైతు సంఘం ముందుండి వారి భూముల పట్టా సాధించేంతవరకు ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రమీల,గంగవ్వ, రాజయ్య, తదితర నాయకులు, పాల్గొన్నారు.

డీసీసీబీ పాలకవర్గాల పదవీకాలం పెంపు

- ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన చైర్మెన్ విష్ణువర్ధన్ రెడ్డి

వనపర్తి, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : శనివారంతో ముగియనున్న డిసీసీబీ పాలకవర్గాల పదవీకాలాన్ని 6 నెలలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఉమ్మడి మహబూబ్ నగర్ డీసీసీబీ చైర్మెన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డీసీసీబీ పాలకవర్గాల పదవీకాలాన్ని 6 నెలలు పెంచుతూ రైతాంగానికి తాము సేవ చేసే భాగ్యాన్ని కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు,,ఎంపీ మల్లు రవి ,ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా 12 మంది శాసనసభ్యులు, డిసిసిబి పక్షాన, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షుల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తతెలుపుతున్నట్లు వెల్లడించారు.

ఈ పదవి కాలాన్ని నేను ప్రమాణ స్వీకారం చేసి ఆరు నెలలు పూర్తి అయిందని, మరో ఆరు నెలలు పొడిగించి రైతులకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఇంకా బలోపేతం చేసి, కొత్త బ్యాంకు బ్రాంచీలను ఓపెన్ చేసి, యూపీఐ మొబైల్ బ్యాంకింగ్ సేవలను తీసుకొస్తామని అన్నారు. బ్యాంకు టర్నోవర్ 2000 కోట్ల రూపాయల వరకు తీసుకెళ్లడానికి, భవిష్యత్తులో ఇంకా కొత్త పాలసీలను ప్రవేశపెట్టి రైతులకు మరింత బలోపేతం చేయడానికి అవకాశం ఇచ్చినందుకు ప్రభుత్వ ఆశయం మేరకు పని చేస్తానని తెలిపారు.

ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్‌ను సందర్శించిన ఆర్డీవో

శివ్వంపేట, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : ఈ నెల 27న జరగనున్న పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా శివ్వంపేట పోలింగ్ స్టేషన్ ను శుక్రవారం నర్సాపూర్ ఆర్డీఓ మహిపాల్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ కమలాద్రితో కలిసి సందర్శించి, పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఓటింగ్ కేంద్రానికి వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ కమలాద్రికి ఆయన సూచించారు. ఎన్నికల సిబ్బంది ఖచ్చితమైన సమయపాలన పాటించాలని, విధుల పట్ల అంకిత భావంతో పనిచేయాలని,

అలసత్వం వహించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కిషన్ ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం, అధికారులు తదితరులు ఉన్నారు.

మహిళలకు, విద్యార్థులకు షీటీమ్ పోలీసులు అండ

మక్తల్, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : మక్తల్ మండలంలోని గుడిగండ్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ టీం పోలీసులు మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు, ర్యాగింగ్, బ్లాక్మెయిలింగ్, సోషల్ మీడియా ద్వారా సెల్ఫోన్లో బ్యాడ్ కామెంట్ తదితర సమస్యలపై విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీం పోలీసులు బాలరాజు, భరోసా టీమ్ ప్రమీల లు మాట్లాడుతూ మహిళలకు విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అండగా ఉంటారని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, వేధింపులకు గురైన షీ టీమ్ పోలీసులను నేరుగా సంప్రదించవచ్చు న్నారు. లేదంటే షీ టీం ఫోన్ నెంబర్ 8712670398 కి కాల్ చేసి సమస్య ని చెప్పవచ్చు అని కంప్లైంట్ ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గొప్యంగ ఉంచడం జరిగిందన్నారు. అలాగే జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఒంటరి మహిళలకు, వేధింపులకు గురైన వారికి, చైల్డ్ మ్యారేజెస్ సంబంధించిన మహిళలకు విద్యార్థులకు భరోసా సెంటర్లో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని బాధిత మహిళలు భరోసా సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే అమ్మాయిలకి, ఆడవారికి ఏ

ఇబ్బంది ఎదురైనా నిర్భయంగా షీ టీమ్ ని సంప్రదించవచ్చు అని షీ టీమ్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, భరోసా సెంటర్ ప్రమీల, దేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డిని తరిమికొట్టేందుకు కొడంగల్ ప్రజలు సిద్ధం

- తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేర్చని కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలంగాణలో జీవించే హక్కు లేదని తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ మండిపడ్డారు. తెలంగాణలో కేసీఆర్‌కి జీవించే హక్కు లేదన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పాలన చూస్తుంటే తెలంగాణలో తుగ్లక్ పాలన గుర్తుకు వస్తుందని తెలిపారు. ఆలోచనలేని విధానాల వల్ల తెలంగాణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ సాధించిన కేసీఆర్ ను రేవంత్ రెడ్డి కావాలనే ద్వేషిస్తున్నాని విమర్శించారు. తెలంగాణ ప్రజల పక్షాన ప్రత్యేక రాష్ట్రం కోసం కేసీఆర్ కోట్లాడితే.. తెలంగాణ ఉద్యమ కారుల పైకి గన్ ఎక్కు పెట్టిన చరిత్ర రేవంత్ రెడ్డిదని అన్నారు. 100 రోజుల్లో 6 గ్యారెంటీలు అమలుచేస్తామని మర్చిపోయిన కాంగ్రెస్

నేతలను త్వరలోనే రాష్ట్ర ప్రజలు తెలంగాణ సరిహద్దుల వరకు తరిమికొట్టాతరని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణ ప్రజలు మాత్రం కేసీఆర్ పాలనే కావాలంటున్నారని వివరించారు. అది జీర్ణించుకోలేక ఇలాంటి వ్యాఖ్యలను చేస్తున్నారన్నారు. కేసీఆర్ జపం చేయనిదే రేవంత్ రెడ్డికి రోజు గడవడం లేదదన్నారు. కుల గణనపై తెలంగాణ ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడంతో దాని నుంచి ప్రజలు దృష్టి మళ్లించడం కోసం ఇలాంటి నీచ రాజకీయాలను తెరలేపారని దుయ్యబట్టారు. నీకు ఓట్లేసి గెలిపించిన కొడంగల్ ప్రజల భూములు అల్లుడి ఫార్మా కంపెనీ కోసం లాక్కుందమని చూస్తున్న నిన్ను నీకు ఓట్లేసిన ప్రజలే తరమికొట్టేందుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు. సీఎం పదవికి ఉన్న విలువను రేవంత్ రెడ్డి దిగజార్చుతున్నారని మండిపడ్డారు.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

గద్వాల రూరల్, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : పరమాల శివారులో పేకాట ఆడుతున్నట్టు నమ్మదగిన సమాచారం మేరకు పేకాట స్థావరంపై రూరల్ ఎస్సై శ్రీకాంత్ తన్న సిబ్బందితో

దాడి చేశారు.10 మంది పేకాట ఆడుతున్న వ్యక్తులు పోలీస్ సిబ్బందిని గమనించి అందులో ఐదుగురు వ్యక్తులు పరారు కాగా పట్టుబడ్డ ఐదుగురు వ్యక్తుల దగ్గర నుండి 10490 రూ నగదును 5 బైకులను 5 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

క్రెడిట్ కార్డ్ కొత్త రూల్స్..

క్రెడిట్ కార్డులు వాడుతున్న వారికి అలర్ట్. ఈ కొత్త ఏడాదిలో ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ సహా మరో రెండు దిగ్గజ బ్యాంకులు కొత్త రూల్స్ తీసుకొచ్చాయి. క్రెడిట్ కార్డు బెనిఫిట్స్, ఛార్జీల్లో కీలక మార్పులు చేశాయి. ఆయా బ్యాంకుల కార్డులు వాడుతున్న వారు కచ్చితంగా తెలుసుకోవాలి. దేశంలోని దిగ్గజ బ్యాంకులు ఈ కొత్త ఏడాది 2025లో క్రెడిట్ కార్డు రెగ్యులేషన్స్ సవరించాయి. రివార్డ్ పాయింట్లు, ఛార్జీల వంటి కీలక అంశాల్లో మార్పులు చేశాయి. ఈ క్రమంలో ఆయా బ్యాంకుల కార్డులు ఉపయోగిస్తున్న వారు కచ్చితంగా ఈ రివార్డులు, కొత్త ఛార్జీల గురించి తెలుసుకోవాలి. లేదంటే బెనిఫిట్స్ కోల్పోవడమే కాకుండా చిన్న చిన్న పొరపాట్లతో భారీగా ఛార్జీలు, పెనాల్టీలు చెల్లించాల్సి వస్తుంది. ముఖ్యంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, యెస్ బ్యాంకులు క్రెడిట్ కార్డు రూల్స్ మార్చాయి. ఆ వివరాలు తెలుసుకుందాం.

బ్యాంకుల వారీగా కొత్త మార్పులు ఇవే..

యాక్సిస్ బ్యాంక్:

రివార్డులపై కొత్త రిడెంప్షన్ ఫీజులు, వడ్డీ రేట్లలో మార్పులు, ఇంధన, అద్దె చెల్లింపులు, వాలెట్ లోడ్‌పై కొత్త ఛార్జీలు విధిస్తోంది.

యెస్ బ్యాంక్:

విమాన టికెట్, హోటల్ రిజర్వేషన్లపై రివార్డ్ పాయింట్లను తగ్గించేసింది. లాంజ్ బెనిఫిట్స్ కోసం లిమిట్ పెంచింది.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్:

రూ.50 వేలు ఆపైన బిల్లులు చెల్లిస్తే ఇకపై 1 శాతం ఫీ కట్టాల్సి ఉంటుంది. అలాగే ఫ్యూయల్ ట్రాన్సాక్షన్లు రూ.15000 పైన చేస్తే సైతం 1 శాతం ఫీ పడుతుంది.

ఎస్‌బీఐ కార్డ్:

ఎడ్యుకేషన్, గవర్నమెంట్ బిల్స్, రెంట్, బీబీపీఎస్ చెల్లింపులపై రివార్డ్ పాయింట్లను నిలిపివేసింది. అలాగే యుటిలిటీ బిల్లులు రూ.50 వేల పైన చేస్తే 1 శాతం ఫీ చెల్లించాల్సి వస్తుంది. ఈ కొత్త మార్పులను క్రెడిట్ కార్డు యూజర్లు కచ్చితంగా తెలుసుకోవాలి. ఈ అంశాలపై అవగాహన కలిగి ఉండడం ద్వారా సర్‌ప్రైజ్ ఛార్జీల నుంచి తప్పించు కోవచ్చు. రివార్డ్ పాయింట్లు, బెనిఫిట్స్‌ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవచ్చు. అలాగే రెగ్యులర్‌గా క్రెడిట్ ప్రొఫైల్ అనుసరించడంతో క్రెడిట్ కార్డు పేమెంట్లు సమయానికి చెల్లించగలు గుతారు. దీంతో మీ క్రెడిట్ రేటింగ్ సురక్షితంగా ఉంటుంది. కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవడం ద్వారా క్రెడిట్ కార్డ్ మేనేజ్మెంట్ సులభతరమవు తుంది. క్రెడిట్ కార్డు సభ్యులు ఈ మార్పులను కచ్చితంగా పరిశీలించాలని నిపుణులు సూచిస్తున్నారు. దీని ద్వారా తమ డబ్బును ప్లాన్ ప్రకారం ఖర్చు చేస్తారని, నియంత్రణలో ఉంటారని చెబుతున్నారు. ప్రతి విషయంపై అవగాహన కలిగిఉండడం ద్వారా బెనిఫిట్స్‌ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవచ్చంటున్నారు.

డిపాజిట్లపై వడ్డీ రేట్లు భారీగా తగ్గించిన బ్యాంకు..

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల కీలక రెపో రేట్లను ఎట్టకేలకు ఐదేళ్ల తర్వాత తగ్గించిన సంగతి తెలిసిందే. 25 బేసిస్ పాయింట్లు తగ్గించి.. 6.50 శాతం నుంచి 6.25 శాతానికి చేర్చింది. ఈ క్రమంలో ఆయా బ్యాంకులు ఇప్పటికే రెపో లింక్డ్ రుణ రేట్లు తగ్గించగా.. తాజాగా ప్రముఖ బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్స్ వడ్డీ రేట్లను తగ్గించేసింది. దీంతో డిపాజిట్లపై రాబడి తగ్గనుంది.

డీసీబీ బ్యాంక్ వడ్డీ రేట్లు

ప్రైవేట్ రంగానికి చెందిన ప్రముఖ బ్యాంకుల్లో ఒకటైన డీసీబీ బ్యాంకు షాకింగ్ ప్రకటన చేసింది. రూ. 3 కోట్లకు లోబడిన రిటైల్ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఎంపిక చేసిన కొన్ని టెన్యూర్లపై ఇది వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు బ్యాంక్ తన అధికారిక వెబ్‌సైట్‌లో వెల్లడించింది. గరిష్టంగా 65 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీ రేట్లు తగ్గించడం కస్టమర్లకు నిరాశ కలిగిస్తుందని చెప్పొచ్చు. సవరించిన ఈ వడ్డీ రేట్లు 2025, ఫిబ్రవరి 14 అంటే నేటి నుంచే అమల్లోకి వస్తాయని పేర్కొంది. దీంతో ఇప్పుడు వడ్డీ రేట్లు సాధారణ ప్రజలకు వారం నుంచి పదేళ్ల వరకు వ్యవధి డిపాజిట్లపై 3.75 శాతం నుంచి గరిష్టంగా 8.05 శాతంగా ఉండగా.. సీనియర్ సిటిజెన్లకు 4.25 శాతం నుంచి 8.55 శాతంగా ఉన్నాయి.

ఇటీవల భారతీయ రిజర్వ్ బ్యాంక్.. రెపో రేట్లను తగ్గించింది. 2023 నుంచి స్థిరంగా ఉంచుతూ.. 2020 నుంచి అసలు తగ్గించకుండా వస్తుండగా.. తాజాగా 25 బేసిస్ పాయింట్లు తగ్గించగా 6.50 శాతం నుంచి 6.25 శాతానికి చేర్చింది. ఆర్బీఐ వడ్డీ రేట్లు తగ్గిస్తే.. వెంటనే బ్యాంకులు రెపో ఆధారిత లోన్ వడ్డీ రేట్లు తగ్గించాల్సి ఉంటుంది. ఇప్పుడే ఆయా బ్యాంకులు ఈ లోన్ వడ్డీ రేట్లు తగ్గించగా.. ఫ్లోటింగ్ రేట్ ఆధారిత లోన్ తీసుకున్న వారికి లోన్ ఈఎంఐ లేదా టెన్యూర్ తగ్గించుకునే వెసులుబాటు కలిగింది. ఇంకా కొత్తగా లోన్లు తీసుకునేవారికి కూడా తక్కువ వడ్డీ రేటుకే లభించనున్నాయి.

ఇదే క్రమంలో బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను తగ్గిస్తుంటాయి. ఇప్పుడు ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్.. డీసీబీ బ్యాంకు కూడా అదే పని చేసింది. అయితే ఊహించిన దాని కంటే ఎక్కువగా.. అంచనాలకు మించి వడ్డీ రేట్లలో కోతలు విధించింది. దీంతో డిపాజిట్లపై రాబడి గతంలో కంటే తగ్గుతుందని చెప్పొచ్చు.

26 నెలల నుంచి 37 నెలల వరకు వ్యవధి డిపాజిట్లపై వడ్డీ రేట్లను 55 బేసిస్ పాయింట్ల మేర తగ్గించగా.. గతంలో 8.05 శాతం వడ్డీ రేటు ఇప్పుడు అది 7.50 శాతానికి దిగొచ్చింది. 37-38 నెలల డిపాజిట్లపై 20 బేసిస్ పాయింట్లు తగ్గించి 8.05 శాతం నుంచి 7.85 శాతానికి చేర్చింది.

38 నెలల నుంచి 61 నెలల వ్యవధి డిపాజిట్లపై చూస్తే 65 బేసిస్ పాయింట్ల మేర కోత విధించి 8.05 శాతం నుంచి 7.40 శాతానికి తగ్గించింది. సీనియర్ సిటిజెన్లకు కూడా ఇదే రేంజ్‌లో వడ్డీ రేట్లను తగ్గించింది. ఇక అత్యధిక వడ్డీ రేటు ప్రస్తుతం సాధారణ ప్రజలకు, సీనియర్ సిటిజెన్లకు 19-20 నెలల డిపాజిట్లపైనే ఉంది. వీరికి వరుసగా ఇక్కడ 8.05 శాతం, 8.55 శాతంగా ఉన్నాయి.

దడపుట్టిస్తున్న బంగారం..

మన దేశంలో బంగారం అంటే ముందుగా మహిళలే గుర్తుకొస్తారు. పెళ్లి, పండగ, ఇతర వేడుక ఏదైనా ఆడవారి మెడల్లో మెరిసే బంగారు ఆభరణాలే కనిపిస్తాయి. బంగారానికి భారతదేశంలో అంతలా డిమాండ్ ఉంటుంది. అయితే ఇప్పుడు మాత్రం ఆ పరిస్థితులు కనిపించట్లేదు. పెళ్లిళ్లు చేయాలన్నా.. బంగారం ధర చూసి బెంబేలెత్తిపోతున్నారు. దీంతో గోల్డ్ ప్లేటెడ్ సిల్వర్ జువెల్లరీకి డిమాండ్ పెరుగుతోంది.

భారత్‌లో బంగారం ధరలు ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగిపోతున్న సంగతి తెలిసిందే. అంతర్జాతీయంగా అనిశ్చితి పరిస్థితులు ఇందుకు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. భారత్ సహా ఇంటర్నేషనల్ మార్కెట్లో కూడా ఆల్ టైమ్ గరిష్ట స్థాయిల్లో ట్రేడవుతున్నాయి. దీంతో కొనుగోలు చేసేందుకు జంకుతున్నారు. ఇక భారతీయులకు ముఖ్యంగా మహిళలకు బంగారు ఆభరణాలు అంటే ఎంత ఆసక్తి ఉంటుందో వేరే చెప్పాల్సిన పని లేదు. ముఖ్యంగా వివాహం అయినా, ఏదైనా పండగ సమయం అయినా వారి మెడల్లో మెరిసే గోల్డ్ జువెల్లరీనే గుర్తొస్తుంది. ఏ ఆదాయ వర్గమైనా.. మహిళల కోసం తమ స్థోమతకు తగ్గట్లుగా బంగారం, ఇతర వజ్రాభరణాలు కొనుగోలు చేస్తుంటారు. ముఖ్యంగా పెళ్లి సమయంలో వధువు ధరించే నగలపై ఆసక్తి ఇంకాస్త ఎక్కువే ఉంటుంది. అయితే ఇప్పుడు మాత్రం తమ పిల్లలకు పెళ్లి చేస్తున్న తల్లిదండ్రులకు .. బంగారం ధరలు చూస్తే వణికిపోవాల్సిన పరిస్థితి తలెత్తింది. ఈ ఏడాది ప్రారంభంలో మేలిమి బంగారం ధర అంటే 24 క్యారెట్ల గోల్డ్ రేటు తులం రూ. 78 వేల స్థాయిలో ఉండగా.. విపరీతంగా పెరిగిపోయి ంది. ఇప్పుడు అది రూ. 88 వేల స్థాయికి పెరగడ ం గమనార్హం. అంటే 45 రోజుల వ్యవధిలోనే 10 గ్రాములపై రూ. 10 వేల వరకు పెరిగింది.

దీంతో పెళ్లి చేయాలనుకున్న ఆలోచనతో ముందే బంగారం కొనిపెట్టుకున్నవారికి ఇబ్బందేం లేదు. ఇప్పుడు కొనాలనుకుంటున్న వారికి ఈ ధరలు చూస్తే చుక్కలు కనిపిస్తున్నాయి. అంతకంతకూ పెరుగుతూ పోతుండటంతో గుండెల్లో దడ మొదైలంది. సాధారణంగా మధ్యతరగతి ఆదాయ వర్గీయులు.. పెళ్లి కుమార్తె లేదా కోడలు కోసం కనీసం 100 గ్రాముల బంగారు ఆభరణాలైనా కొంటుంటారు. అంటే.. వీరికి ఈ 45 రోజుల్లోనే రూ. లక్ష అదనంగా భారమైందన్నమాట. రేట్లు ఇంతలా పెరిగిపోయిన క్రమంలో బంగారు ఆభరణాలకు దేశంలో డిమాండ్ కూడా భారీగా తగ్గిందని చెప్పొచ్చు. సేల్స్ పడిపోతున్నా యి. కార్పొరేట్ సంస్థల్లో బంగారం.. మార్కెట్ ధరకే విక్రయమవుతున్నప్పటికీ.. కొన్ని జువెల్లరీలో మాత్రం కాస్త తక్కువ ధరకే విక్రయించేందుకు సిద్ధపడుతున్నారు. పెళ్లిళ్ల సీజన్ ఉన్నప్పటికీ.. ఆ స్థాయిలో గిరాకీ లేదని విక్రేతలు చెబుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఇప్పుడు ఈ సీజన్‌లో విక్ర యాలు దాదాపు సగానికిపైగా పడిపోయినట్లు చెబుతున్నారు. గోల్డ్ రేట్లు అందుబాటులో లేకపోవడమే దీనికి ప్రధాన కారణమని ఇండియన్ బులియన్ జువెల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి సురేంద్ర మెహతా తెలిపారు.

మీ పార్టనర్‌కి ఈగిఫ్ట్‌తో భరోసా ఇవ్వండి!

ప్రపంచం మొత్తం ఫిబ్రవరి 14వ తేదీన ప్రేమికుల రోజును జరుపుకొంటోంది. ఈ రోజున ప్రేమ కానుకలు ఇచ్చిపుచ్చుకుంటారు. మీరు కూడా మీ పార్టనర్‌కి గిఫ్ట్ ఇవ్వాలనుకుంటున్నారా? అయితే, ఎప్పటిలా కాకుండా ఆర్థిక భరోసా కల్పించే ఓ మంచి కానుక ఇవ్వండి. ప్రేమికుల రోజున తమ వాలెంటైన్‌కి కానుకలు ఇస్తారు. దంపతులూ ఈ ప్రత్యేక రోజున గుర్తుండిపోయే ప్రేమ కానుకలను తమ జీవత భాగస్వామికి ఇస్తారు. మీరు కూడా మీ ప్రేమకు గుర్తుగా మీ పార్టనర్‌కి ప్రేమ కానుక ఇవ్వాలనుకుంటున్నారా? అయితే, ఒక నిమిషం ఆగి ఆలోచించండి. సాధారణ కానుకలకు బదులుగా ఆర్థిక రక్షణ ఇచ్చే గిఫ్ట్ ఇవ్వండి. ఇది కాస్త కొత్తగా, వింతగా అనిపించినా అది మీ భాగస్వామి భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పిస్తుంది. ఆర్థికంగా భరోసా ఇచ్చే కానుకలు చాలా ఉన్నాయి.

వాలెంటైన్స్ డే మీ భాగస్వామి తో కలిసి ఒక జాయింట్ బ్యాంక్ అకౌంట్ ప్రారంభించండి. ఇది కచ్చితంగా మంచి కానుకే అవుతుంది. ఇద్దరూ కలిసి ఒక బడ్జెట్ తయారు చేసుకోండి. ఇది సరదాగా ఉండక పోయినా

మీ జీవితంపై ప్రభావం చూపిస్తుంది. మీ భవిష్యత్తుకు ఆర్థిక భరోసా ఇస్తుంది. మీరిద్దరూ కలిసి డబ్బు గురించి చర్చించుకునేందుకు సమయం ఇస్తుంది. మీ ఇంటి బడ్జెట్ సరిగా ఉండేలా చేస్తుంది. మీ రోజు వారీ ఖర్చుల నియంత్రణకు ఇది తోడ్పడుతుంది. మీ పార్టనర్‌కి ఆర్థిక రక్షణ కల్పించేలా డిపాజిట్లు లేదా పెట్టుబడులు మంచి కానుకగా చెప్పవచ్చు. అందుకోసం మీరు మ్యూచువల్ ఫండ్ సిప్ పెట్టుబడిని ప్రారంభించవచ్చు. బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు లేదా రికరింగ్ డిపాజిట్లు, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, మంచి కంపెనీలో షేర్లు కొనుగోలు చేయడం వంటివి చేయవచ్చు. మీ భాగస్వామికి ఇన్సూరెన్స్ గిఫ్ట్‌గా ఇవ్వండి. అది ఆరోగ్య బీమా, జీవిత బీమా, టర్మ్ ప్లాన్స్ ఏదైనా కావచ్చు. అనుకోని సంఘటన ఎదురైన ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు బీమా మిమ్మల్ని కాపాడుతుంది. మీ భాగస్వామికి అవసరమైన ప్రతిదానికీ మీరు ఎల్లప్పుడూ దగ్గర ఉండడం వీలుపడదు. అయితే మీరు ఎప్పుడైనా వారికి ఫ్లెక్స్ పే తో వ్యక్తిగత క్రెడిట్ లైన్‌ను అందించవచ్చు. వారు ఎప్పుడైనా స్వల్పకాలిక, చిన్న, అత్యవసర అవసరాల కోసం దీనిని ఉపయోగించుకోవచ్చు. మీరు మీ అప్పటి అవసరాలకు ఫైనాన్స్ చేదానికి క్రెడిట్‌ని ఉపయోగించాలనుకున్న ప్రతిసారీ మీరు లోన్ కోసం దరఖాస్తు చేయాల్సిన అవసరం ఉండదు.

పెంపుడు శునకాన్ని వండుకుని తిన్న పెట్రోలింగ్ సిబ్బంది..

హైవేపై పెట్రోలింగ్ నిర్వహించే సిబ్బంది చేసిన పని ఇప్పుడు తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ప్రేమగా పెంచుకున్న పెంపుడు శునకాన్ని 8 మంది సిబ్బంది వండుకుని తినడం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. తమ పెంపుడు శునకం తప్పిపోయిందని.. దాన్ని వెతికి పెట్టిన వారికి ఏకంగా రూ.5 లక్షలు రివార్డు ఇస్తానని యజమాని ప్రకటించగా.. ఆ శునకాన్ని వండుకుని తిన్నారనే విషయం తెలిసి ఆమె గుండెలు అవిసేలా రోదించింది. తన కుటుంబ సభ్యుల్లో ఒకరిగా ఆ పెంపుడు శునకాన్ని చూసుకున్నానని పేర్కొంది.

పెంపుడు జంతువులను వాటి యజమానులు ఎంతో ప్రేమగా చూసుకుంటారు. వాటిని తన ఇంట్లో ఒక సభ్యులుగా చూస్తూ ఉంటారు. సాధారణంగా పెంపుడు జంతువు అంటే ఎక్కువగా కుక్కను పెంచుకుంటూ ఉంటారు. దాని ఆలనా పాలనా చూసుకునేందుకు నెలకు భారీగా ఖర్చు చేస్తూ ఉంటారు. దాని భోజనం, వ్యాక్సిన్లు, సబ్బులు, షాంపూలు అంటూ నెలకు వేల రూపాయలు ఖర్చు చేయాల్సిందే. ఇక ఇంట్లో ఒక వ్యక్తి లాగా ఆ పెంపుడు శునకాన్ని చూసుకుంటారు. ఈ క్రమంలోనే ఎప్పుడైనా ఆ పెంపుడు శునకాలు

ప్రమాదవశాత్తు చనిపోతే.. కుటుంబ సభ్యులు చనిపోయినంతగా బాధపడుతూ ఉంటారు. తాజాగా ఓ మహిళ.. తాను పెంచుకుంటున్న పెంపుడు శునకం తప్పిపోయిందని గుర్తించింది. దాన్ని వెతికి పెట్టిన వారికి రూ.5 లక్షల క్యాష్ ప్రైజ్ ఇస్తానని ప్రకటించింది. అయితే ఆ పెంపుడు శునకాన్ని కొందరు వ్యక్తులు వండుకుని తిన్నారని తెలిసి తట్టుకోలేకపోయింది. చైనాలో జరిగిన ఈ ఘటన తీవ్ర సంచలనంగా మారింది.

చైనాలోని షెంజెన్ నగరంలో నివసించే ఓ మహిళ.. తాను మాల్దీవులు టూర్‌కు వెళ్తూ.. ప్రేమగా పెంచుకున్న పెంపుడు శునకం "యీ యీ" ను యానిమల్ కేర్ టేకింగ్ సెంటర్‌లో ఉంచింది. అయితే కేర్ సెంటర్ నుంచి తప్పించుకున్న ఆ కుక్క.. హైవే పైకి పరిగెత్తింది. ఈ క్రమంలోనే రోడ్డుపై నుంచి వెళ్లే ఓ కారు ఢీకొట్టి చనిపోయింది. ఆ సమయంలో ఆ హైవేపై పెట్రోలింగ్ చేస్తున్న సిబ్బంది.. ఆ చనిపోయిన కుక్కను చూశారు. దాన్ని తమ వాహనంలో తీసుకెళ్లి.. వారు ఉండే ప్రాంతానికి తరలించారు. అనంతరం ఆ చనిపోయిన కుక్కను వండుకుని మొత్తం 8 మంది తిన్నారు.

ఇక మాల్దీవులు నుంచి తిరిగి వచ్చిన తర్వాత తన కుక్క తప్పిపోయిందని గుర్తించిన ఆ మహిళ.. తన శునకాన్ని తెచ్చి ఇచ్చిన వారికి 6800 డాలర్లు అంటే భారత కరెన్సీలో దాదాపు రూ. 5 లక్షలు ఇస్తానని తెలిపింది. "యీ యీ" తన కుటుంబ సభ్యులతో సమానంగా పెంచుకున్నానని.. దయచేసి దాన్ని వెతికిపెట్టమని కోరింది. అయితే ఆ కుక్క చనిపోయిన పుడు.. దాన్ని హైవే పెట్రోలింగ్ సిబ్బంది తీసుకువెళ్లడం చూసిన వారు.. ఈ విషయాన్ని ఆ మహిళకు చెప్పారు. దీంతో సీసీటీవీ ఫుటేజీ చెక్ చేయగా.. అందులో పెట్రోలింగ్ సిబ్బంది కుక్కను తీసుకొని వెళ్లడం కనిపించింది. అనంతరం పెట్రోలింగ్ అధికారులను విచారణ జరపగా.. రోడ్డు పక్కన పడి ఉన్న కుక్కను తీసుకెళ్లిన విషయం నిజమేనని అంగీకరించారు. అది వీధి కుక్క అని భావించామని.. అప్పటికే చనిపోయిందని నిర్ధారించుకున్న తర్వాతే పెట్రోలింగ్ అధికారులు తెలిపారు.

అయితే దాన్ని వండుకుని తిన్నట్లు చెప్పడంతో దాని యజమాని షాక్ అయ్యారు. తాను ఎంతో ఇష్టంగా పెంచుకున్న యీ యీ కుక్క ప్రమాదంలో చనిపోవడం.. దాన్ని వండుకుని తినడంతో తీవ్ర అస్వస్థతకు గురైంది. ఈ ఘటన కాస్తా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్ల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఇక ఆ కుక్కను తీసుకెళ్లిన ఇద్దరు పెట్రోలింగ్ సిబ్బంది మాత్రం.. తాము అన్ని రకాల రూల్స్ పాటించినట్లు తెలిపారు. ప్రమాదంలో చనిపోయి రోడ్డుపై పడిపోయిన ఆ కుక్క ఫొటో తీసి.. వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసినట్లు వెల్లడించారు. కుక్క చనిపోవడంతోనే.. వండుకొని తిన్నట్లు హైవే అధికారులు చెప్పారు. అయితే చైనాలో కుక్కలు, పిల్లులను వండుకొని తినే విషయంలో నిషేధం విధించిన మొట్టమొదటి నగరం షెంజన్ కావడం.. తాజా ఘటన కూడా అక్కడే జరగడం గమనార్హం.

తప్పుదోవ పట్టించేలా పోస్టు..!

అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో కలిసి ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలాన్ మస్క్‌ను భారత్‌లో పెట్టుబడులు పెట్టమని అడిగారా అని అడిగిన ప్రశ్నకు బదులిచ్చిన మోదీ.. ఆ తర్వాత గౌతమ్ అదానీపై వచ్చిన నేరారోపణల గురించి అడిగిన ప్రశ్నకు సైతం సమాధానం చెప్పారు. అయితే మోదీ ఇచ్చిన పూర్తి సమాధానం గురించి ప్రస్తావించకుండా కొందరు సెటైరికల్‌గా పోస్టులు పెడుతున్నారు.

ఫ్రాన్స్ నుంచి నేరుగా అమెరికా పర్యటనకు బయల్దేరి వెళ్లిన ప్రధాని మోదీ.. వాషింగ్టన్ డీసీలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో

భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు కలిసి ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ట్రంప్, మోదీ సమాధానాలు ఇచ్చారు. అయితే అదానీ గురించి మీడియా ప్రతినిధి ఒకరు అడిగిన ప్రశ్నకు మోదీ సరైన సమాధానం ఇవ్వలేదని.. ఇబ్బందిపడ్డాంటూ సోషల్ మీడియాలో పోస్టులు కనిపిస్తున్నాయి.

"రిపోర్టర్: అదానీని మీ ప్రధాన మిత్రుడిగా పరిగణిస్తారు, ఆయనపై వచ్చిన నేరారోపణల గురించి మీరు ప్రెసిడెంట్‌తో మాట్లాడారా?

మోదీ: భారతదేశం ఒక ప్రజాస్వామ్య దేశం, భారతదేశం వసుధైవ కుటుంబకం అనే సిద్ధాంతాన్ని నమ్ముతుంది, భారతదేశం ఆసియాలో ఉంది ???? ఇది ఖచ్చితంగా అతను ప్రెస్ కాన్ఫరెన్సెస్ ఎప్పుడూ చేయకపోవడానికి కారణం" అనే క్యాప్షన్‌తో రిపోర్టర్ ప్రశ్నకు మోదీ బదులిచ్చిన పీటీఐ వీడియోను రోషన్ రాయ్ షేర్ చేశారు.

యూజర్ క్లెయిమ్ నిజమేనా అని తేల్చడం కోసం సజగ్ టీమ్ దర్యాప్తు మొదలుపెట్టింది. ఇందులో భాగంగా యూజర్ పోస్టు చేసిన వీడియోను చూడగా.. అందులో రిపోర్టర్ అడిగిన ప్రశ్న మొత్తం లేదు. కానీ మోదీ మాట్లాడిన భాగం ఉంది. అదానీ గురించి రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు మోదీ బదులిస్తూ.. "ముందుగా.. భారత్ ప్రజాస్వామ్య దేశం. వసుధైవ కుటుంబం అనేది మా సంస్కృతి. ప్రపంచం మొత్తాన్ని మేం ఒకే కుటుంబంగా భావిస్తాం. ప్రతి భారతీయుణ్ని నా వాడిగానే భావిస్తాను. ఇక రెండోది.. అలాంటి వ్యక్తిగత విషయాలపై.. రెండు దేశాలకు చెందిన ముఖ్య నాయకులు కలిసి కూర్చొని మాట్లాడరు" అని ప్రధాని మోదీ బదులివ్వడం కనిపించింది.

నరేంద్ర మోదీ యూట్యూబ్ ఛానెల్‌లో ప్రధాని మోదీ, డొనాల్డ్ ట్రంప్ ప్రెస్ కాన్ఫరెన్స్‌ను ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇందులో 30 నిమిషాల 23 సెకన్ల వద్ద గౌతమ్ అదానీ గురించి ప్రధాని మోదీని రిపోర్టర్ అడిగిన ప్రశ్న కనిపించింది. అందులో ఆసియాలోకెల్లా సంపన్నుల్లో ఒకరైన గౌతమ్ అదానీ కేసు గురించి చర్యలు తీసుకోమని అధ్యక్షుడు ట్రంప్‌ను మీరు అడిగారా అని ప్రధాని మోదీని సదరు రిపోర్టర్ ప్రశ్నించారు. అంతేగానీ మీ కీలక మిత్రుడు అనే మాటను ఆ మీడియా ప్రతినిధి వాడలేదు.

అలాగే మోదీ కూడా భారతదేశం వసుధైక కుటుంబం భావన గురించి చెప్పారే గానీ.. ఇండియా ఆసియాలో ఉందని అనలేదు. సోషల్ మీడియా యూజర్ వెటకారంగా.. మోదీ మాటలను అపహాస్యం చేసే ఉద్దేశంతోనే ఈ కామెంట్ చేశారు.

దేశాధినేతలు ఇద్దరు కలిసినప్పుడు.. ఇలాంటి విషయాలు చర్చకు రావనేది మోదీ చెప్పిన ప్రధాన విషయం. ఉద్దేశపూర్వకంగానే ఈ మాటను ప్రస్తావించకుండా.. మోదీ మాటలను వక్రీకరించే ప్రయత్నం చేశారని సజగ్ టీమ్ గుర్తించింది. అదానీ గురించి ప్రధాని మోదీని రిపోర్టర్ ప్రశ్నించడం వాస్తవమే. కానీ దానికి ప్రధాని మోదీ సూటిగానే సమాధానం చెప్పారు. భారతదేశ విలువలు, ప్రపంచమంతా ఒక్కటేననే భారతీయుల ఆలోచన తీరు గురించి చెప్పిన మోదీ.. ఓ వ్యక్తి గురించి వచ్చిన నేరారోపణల అంశం ఇద్దరు దేశాధినేతల భేటీలో చర్చకు రాదని చెప్పారు. అదానీ విషయం చర్చకు రాలేదనే మోదీ చెప్పారు.

30 నిమిషాల 23 సెకన్ల వద్ద గౌతమ్ అదానీ గురించి ప్రధాని మోదీని రిపోర్టర్ అడిగిన ప్రశ్న కనిపించింది. అందులో ఆసియాలోకెల్లా సంపన్నుల్లో ఒకరైన గౌతమ్ అదానీ కేసు గురించి చర్యలు తీసుకోమని అధ్యక్షుడు ట్రంప్‌ను మీరు అడిగారా అని ప్రధాని మోదీని సదరు రిపోర్టర్ ప్రశ్నించారు. అంతేగానీ మీ కీలక మిత్రుడు అనే మాటను ఆ మీడియా ప్రతినిధి వాడలేదు.

ఆలయ ఉత్సవాల్లో ఏనుగుల బీభత్సం..

కేరళలోని కోజికోడ్ జిల్లాలోని మనక్కులంగార ఆలయంలో గురువారం రోజు ఘనంగా ఉత్సవాలు జరుగుతున్నాయి. అయితే ఈ వేడుకల కోసం మొత్తంగా మూడు ఏనుగులను అక్కడకు తీసుకు రాగా.. అందులో రెండు బీభత్సం సృష్టించాయి. ఆపేందుకు ప్రయత్నించిన జనాలను ఎత్తి పడేశాయి. ఈక్రమంలోనే భయపడిపోయిన భక్తులు పరుగులు పెట్టగా.. తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. 36 మంది గాయాలపాలయ్యారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. మీరూ ఓసారి ఈ వీడియోను చూసేయండి.

కేరళ రాష్ట్రంలో జరిగిన ఓ ఆలయ ఉత్సవాల్లో అపశృతి చోటుచేసుకుంది. గుల్లో జరుగుతున్న జాతర కోసం వందలాది మంది ప్రజలు ఆలయానికి చేరుకున్నారు. అయితే ఈ ఉత్సవాల కోసమే మూడు ఏనుగులను తెప్పించారు ఆలయ నిర్వాహకులు. పూజ సమయంలో ఇందులోని రెండు ఏనుగులు బీభత్సం సృష్టించాయి. మనుషులపైకి దూసుకువెళ్లే ప్రయత్నం చేశాయి. అడ్డుకోబోయిన వారిని ఎత్తి పడేయగా.. అది చూసిన భక్తులు పరుగులు పెట్టారు. ఈక్రమంలోనే తొక్కిసలాట జరగ్గా.. ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మొత్తంగా 36 మంది గాయపడ్డారు. ప్రస్తుతం ఈ వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆ పూర్తి వివారలు మీకోసం.

కేరళ రాష్ట్రం కోజికోడ్ జిల్లాలోని కోలియాండి కురువంగడ్‌లో గల మనక్కులంగారా ఆలయంలో గురువారం రోజు జాతర నిర్వహించారు. ఈ ఉత్సవాల కోసం మూడు ఏనుగులను కూడా తీసుకువచ్చారు ఆలయ నిర్వాహకులు. వీటిని ఆలయంలోని ఓ చోట ఉంచగా.. పూజల నిమిత్తం వందలాది మంది ప్రజలు గుడికి చేరుకున్నారు. ఓవైపు పూజలు జరుగుతుండగానే.. మరోవైపు ఏనుగులు బీభత్సం సృష్టించడం ప్రారంభించాయి. ఒక్కసారిగా పీతాంబరన్, గోకుల్ అనే ఏనుగులు గట్టి గట్టిగా అరుస్తూ.. జనాలపైకి దూసుకు వచ్చేందుకు సిద్ధం అయ్యాయి. విషయం గుర్తించిన కొందరు జనాలు వాటిని అదుపుచేసే ప్రయత్నం చేశారు. కానీ అవి మాత్రం మరింతగా రెచ్చిపోయి.. అక్కడున్న వారందరిపై దాడి చేశాయి. ఒక్కొక్

ప్రతి పాఠశాల నుండి ఒక చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ నియామకం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 (జనం సాక్షి)

తెలంగాణలోనే మొట్టమొదటి సారిగా ప్రతి పాఠశాల నుండి ఒక చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ను నియమించడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం స్థానిక కళాభారతి లో చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులుగా నియమించబడిన హెడ్ మాస్టర్స్, టీచర్స్ లకు పోక్సో చట్టం పై ఒక రోజు ఓరియన్టేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియమించబడిన ప్రొటెక్షన్ ఆఫీసర్ పాఠశాలలో పిల్లల పట్ల ఎటువంటి లైంగిక దాడులకు గురికాకుండా వాటిని ప్రారంభ దశలోనే అణిచివేసే దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందనీ, వీటిలో భాగంగా జిల్లాలో ప్రతి పాఠశాల నుండి ఒక ప్రొటెక్షన్ ఆఫీసర్ మరియు హెడ్ మాస్టర్ లను ఎంపిక చేసి వారికి చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్ వీధుల పైన సేఫ్టీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ చిల్డ్రన్స్ ఇన్ స్కూల్ కాన్సెప్ట్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా మొట్టమొదటగా కామారెడ్డి జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్స్ ఇన్స్టిట్యూషన్స్ కి యునిసేఫ్ వారి సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. పోక్సో చట్టం గురించి ఆ చట్టంలో నిర్దేశితమైన బాధ్యతల గురించి వివరించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలలో సమస్యలు తలెత్తిన ప్పుడు వాటిని సమర్థవంతంగా పరిష్కరించే పరిజ్ఞానం హెడ్ ఆఫ్ ది ఇన్స్టిట్యూషన్స్ కి ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వివిధ రకాల వేధింపుల గురించి వివరించడం జరిగింది. జిల్లాలో సమర్థవం తమైన పాఠశాలలను తయారు చేసే దిశగా ప్రతి పాఠశాలలో సిబ్బందికి చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతున్నదని తెలిపారు. పోక్సో చట్టం పై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగిఉండాలని తెలిపారు. సీసీ టీవీ కెమెరాల పనితీరును ,అన్ని ప్రదేశాలలో కవరేజ్ ఉండే విధంగా చర్య తీసుకోవాలని సూచించారు. విద్యార్థినిలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి వివరించాలని తెలిపారు. వేధింపుల సంఘటనలు జరిగినప్పుడు అట్టి విషయాన్ని రిపోర్ట్ చేసే విధంగా విద్యార్థిని లకు అవగా హన కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా కంప్యూటర్ ల్యాబ్, వరండాలలో సీసీ టీవీ లను ఏర్పాటుచేయాలని సూచించారు. విద్యార్థిని లను స్వంత పిల్లల్లగ చూడాలని తెలిపారు. అవగాహన కార్యక్రమాలంలో ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని తెలిపారు. పాఠశాలల్లో ఈ చట్టాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి సుమారు 500 మంది హెడ్ మాస్టర్ లకు, ఉపాధ్యాయులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సి.డబ్ల్యు.సి. మెంబర్ స్వర్ణలత మాట్లాడుతూ, ఆడపిల్లలు హింసకు గురికాకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, యునిసెఫ్ రిసోర్స్ పర్సన్ డేవిడ్ రాజ్, రెసిడెన్షియల్ పాఠశాలల హెడ్ మాస్టర్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కాటమయ్య రక్షణ కవచాలపై గీతా కార్మికులకు అవగాహన

ముత్తారం ఫిబ్రవరి 14(జనంసాక్షి)

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా కాటమయ్య రక్షణ కవచం కిట్లను ప్రవేశపెట్టింది. శుక్రవారం రోజున ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్, ఓదేడ్ గ్రామ శివారులలో తాటిచెట్ల వద్ద మంథని ఎక్సైజ్ సిఐ ఆధ్వర్యంలో ఎస్సై సాయికుమార్ రక్షణ కవచాలతో తాడిచెట్లు ఎలా ఎక్కాలో గీత కార్మికులకు ట్రైనింగ్ ఇప్పించారు. ఈ సందర్భంగా ప్రత్యక్షంగా కాటమయ్య రక్షణ కవచ కిట్లను గీతా కార్మికులకు అందజేసి తాటి చెట్లు ఎక్కే విధానాన్ని ప్రత్యక్షంగా గీతా కార్మికుల సమక్షంలో అవగాహన కల్పించారు. అనంతరం ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ గతంలో గీతా కార్మికులు రక్షణ కవచాలు లేకపోవడం వల్ల తాటి చెట్ల నుండి జారిపడి తీవ్ర గాయాల పాలు కావడం గాని, మరణించడం గాని జరిగేదని అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల కోసం ప్రత్యేకంగా కాటమయ్య రక్షణ కిట్లను అందజేస్తుందని గౌడ కులస్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతేకాకుండా ప్రత్యక్షంగా చూసిన ఈ కిట్ల పనితీరును గురించి తోటి గీతా కార్మికులకు సైతం అవగాహన కల్పించాలని అయన కోరారు. కాటమయ్య రక్షణ కవచాలు ఉపయోగిం చడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని చెట్టు నుండి జారి పడిపోయే ప్రమాదాలు తగ్గుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది రఘురాం,రాజ్ కుమార్, శ్రీనివాస్, కాటమయ్య రక్షణ ట్రైలర్ల తోపాటు ఓదేడ్, అడవిశ్రీరాంపూర్ గౌడ కులస్తులు పాల్గొన్నారు

మహిళలు ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభాలు

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) :

భారత సంస్కృతికి విశేష కృషి చేసిన అహల్యా బాయి హొల్కర్

వ్యవసాయం అనేక విషయాల సమ్మిళితం .. పాడి, పంట రైతుకు రెండు కళ్ళు

ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మహిళలు మూల స్తంభాలాంటివారని, నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, గృహిణిగా బాధ్యతలను నిర్వర్తిస్తూనే పలు వ్యాపారాలు, వృత్తులు, ఉద్యోగాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతూ విజయాల బాటలో పయనిస్తున్నారని మహిళా సాధికారత, వ్యాపార వ్యవస్థాపకత కమిటీ చైర్మన్ బెల్లం మాధవి తెలిపారు. స్వదేశీ మేళా ప్రోగ్రాం లో భాగంగా శుక్రవారం రోజున మహిళా ఆర్థిక స్వాలంబన, అభివృద్ధి అంశంపై స్వశక్తి మహిళలకు సెమినార్ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఆమె మాట్లాడుతూ... మహిళలు చిన్న తరహా, కుటీర పరిశ్రమల వంటివి స్థాపించి తాము స్వయం ఉపాధి పొందడమే కాకుండా ఇతరులకు ఉపాధి కల్పిస్తున్నారన్నారు. మహిళలకు ఆసక్తి ఉన్న రంగంలో ఉపాధి అవకాశాలను వెతుక్కుని స్థిరపడుతున్నారన్నారు. ముఖ్యంగా మహిళలను శక్తివంతం చేయడమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని, వివిధ రంగాల్లో అనేక మహిళా సాధికారత కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నా యన్నారు. ప్రధానంగా సాధికారత అంటే బాధ్యత తీసుకునే సామర్థ్యమని, జీవితంలో తమ ఎంపికలను తామే నిర్ణయించుకునే హక్కు మహిళలకు ఉందన్నారు. అలాగే లింగ సమానత్వం, లైంగిక వేధింపులు, గృహహింస, చట్టపరమైన హక్కుల వంటి అంశాలపై అవగాహన పెంచడానికి , సాంప్రదాయ నైపుణ్యాలను అప్ గ్రేడ్ చేయడానికి, అదే సమయంలో కొత్త నైపుణ్యాలను ప్రోత్సహించడానికి వివిధ నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాలలో మహిళలు తప్పకుండా పాల్గొనాలన్నారు. ఇవన్నీ కూడా మహిళలకు సాధికారత కల్పించే అంశాలేనన్నారు. ముఖ్యంగా మహిళలు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని, జీవనోపాధిని మెరుగుపరచుకోవాలన్నారు. అనంతర కాలాంశంలో లోకమాత , ధీరవనిత అహల్యాబాయి హొల్కర్ గురించి కేశవ మెమోరియల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్, స్వదేశీ జాగరణ్ మంచ్ తెలంగాణ ప్రాంత మహిళా ప్రాంత మహిళా ప్రముఖ్,డా. కళ్లెం స్వప్న మాట్లాడారు. భారతదేశ సంస్కృతికి అహల్య భాయి విశేష కృషి చేశారని, ఆమె చేసిన కృషికి గుర్తింపుగా ఆమె పేరిట శ్రీ శక్తి పురస్కారాన్ని నెలకొల్పారని చెప్పారు. పరిపాలన సమయంలో అహల్య భాయి సేవకు, దానధర్మాలకు మారుపేరుగా నిలిచారన్నారు. మమ్మదీయుల దాడుల్లో శిథిలమైన అనేక దేవాలయాలను పునర్నిర్మించారన్నారు. హిందూ ధర్మ పునరుత్తేజ్జానికి ఆమె విశేష కృషి చేశారన్నారు. శుక్రవారం మధ్యాహ్నం పాడిపంట, రైతు ఆర్థిక స్వాలంబన సెమినార్ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఎన్నారై సామ ఎల్లారెడ్డి హాజరై మాట్లాడారు. వ్యవసాయం అనేక విషయాల సమ్మిళితమని , ప్రధానంగా వ్యవసాయభివృద్ధి, గ్రామీణభివృద్ధితో దగ్గరి సంబంధం కలిగి ఉందన్నారు. గ్రామీణ జనాభాలో ఎక్కువమంది ఏదో రూపంలో వ్యవసాయంలో నిమగ్నమై ఉన్నారని తెలిపారు. ముఖ్యంగా రైతులు వారి ప్రాంతంలో ఉన్న వనరులను అనుసరించి వ్యవసాయంపై శ్రద్ధ చూపితే మన సాంప్రదాయ వృత్తిగా ఉన్న వ్యవసాయంలో అంటూనే కుటుంబానికి అదనపు ఆదాయం , ఉపాధి కలిగించుకోవచ్చన్నారు. పాడి పశువులు , సేంద్రియ ఎరువుల ఉత్పత్తి , కూరగాయల సాగు వంటివి సమగ్ర వ్యవసాయ విధానంలో రైతులకు అనుకూలమైనవన్నారు. సమగ్ర వ్యవసాయ విధానంతో రైతుకి ఆర్థిక అభివృద్ధి, వ్యవసాయానికి ప్రగతి అన్నారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరన్ మంచ్ తెలంగాణ ప్రాంత మహిళా సహా ప్రముఖ్ బల్ల స్వప్న, రాష్ట్ర సేవికాసమితి జిల్లా కార్యవాహిక బూర్ల విజయలక్ష్మి, సహా కార్యవాహిక కామారపు మంజుల, నగర కార్యవాహిక కళ్లెం కవిత, పాక సంధ్య రేఖా, రమ, స్వరూపరాణి, ప్రముఖ న్యూట్రిషనిస్ట్ కాచం దీప్తి లతో పాటు కరీంనగర్ డైరీ చైర్మన్, స్వదేశీ మేళ కన్వీనర్ రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలి

విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలి.

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 (జనంసాక్షి)

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుండెల్లి కళ్యాణ్ కుమార్,మల్లారపు ప్రశాంత్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు. రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ రాకపోవడంతో పేద విద్యార్థులు చదువులకు దూరం అయ్యే పరిస్థితి వస్తుందన్నారు. సర్టిఫికెట్స్ కోసం యాజమాన్యాలకు డబ్బులు కట్టి సర్టిఫికెట్స్ తెచ్చుకుంటున్నారని యాజమాన్యాలు సైతం రియంబర్స్మెంట్ రాకపోవడంతో కళాశాలలు మూసివేసుకునే పరిస్థితి వస్తుందన్నారు. వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని పెంచిన మేస్ కాస్మోటిక్ ధరలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సురేష్ కుమార్, అజయ్,నిఖిల్, సమీర్, సంజయ్,శివ శంకర్ పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించండి

ఎల్ఐసి ఉద్యోగులను కలిసి ఓటు అభ్యర్థించిన సుడా చైర్మన్

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 14 (జనం సాక్షి) :

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రజా పాలనను ఆశీర్వదించాలని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఎల్ఐసి ఉద్యోగులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. నరేందర్ రెడ్డి కి పట్టభద్రుల సమస్యల పై పూర్తి అవగాహన ఉందని రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి అన్నిటిని పరిష్కరించగలిగే నాయకుడు నరేందర్ రెడ్డే అని అన్నారు. ఇప్పటికే యాభై ఆరువేల ఉద్యోగాలు కల్పించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం భవిష్యత్తులో అన్ని కాళీలను భర్తీ చేసి నిరుద్యోగులను ఆదుకుంటుందని కోమటిరెడ్డి అన్నారు. ఉద్యోగుల సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దన్న సింగ్, ఎండి తాజ్, శ్రవణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, షబానా మహమ్మద్, ముల్కల కవిత, అస్థాపురం తిరుమల, జ్యోతిరెడ్డి, రజితా రెడ్డి, హనీనా, స్వప్న, పద్మ, శిల్ప, మూల జైపాల్, నెల్లి నరేష్, సుదర్శన్, కిషన్, సలీమొద్దిన్, షెహన్స, మాసూంఖాన్ , ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై మంచం వేసి పడుకొని వినూత్న నిరసన

ముత్తారం ఫిబ్రవరి 14(జనంసాక్షి)

తాడిచర్ల బ్లాక్ 1, 2 ఇసుక క్వారీ నుంచి వందలాది లారీలతో ఇసుకను తరలిస్తున్న క్రమంలో తాము ఇబ్బందులకు గుర వుతున్నామని ఆరోపిస్తూ ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రంగయ్యపల్లి గ్రామానికి చెందిన కర్రె రాంచంద్రం అనే వ్యక్తి శుక్రవారం రోజున వినూత్నంగా నిరసన తెలిపాడు. రహదారిపై మంచం వేసుకొని పడుకొని ఇసుకను తరలిస్తున్న లారీలను అడ్డుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా తాడిచర్ల బ్లాక్ 1, 2 ఇసు క క్వారీ నుంచి వందలాది లారీలతో ఇసుకను తరలిస్తున్న కారణంగా దుమ్ము, దూళి లేచి ఇండ్లలో పడుతుందని, దీంతో తాగే నీటిలో, తినే అన్నంలో సైతం దుమ్ము, దూళే కనిపిస్తుందని, ఈ దుమ్ము, దూళి కారణంగా శ్వాస తీసుకునేందుకు తమ అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాకుండా వందలాదిగా లారీలు రాకపోకలు కొనసా గించడంతో రహదారి పూర్తిగా దెబ్బతిని మట్టి రోడ్డును తలపిస్తుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసు క క్వారీలను నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు.

కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ను కలిసిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని, (జనంసాక్షి)

ఢిల్లీలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి పీయూష్ గోయల్ ను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కలిశారు. ఈ నెల 26న హైదరాబాద్ లో జరగనున్న బయో ఏషియా 2025 సదస్సుకు హాజరు కావాలని కేంద్రం మంత్రి పీయూష్ గోయల్ ను మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కు మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వివరించారు. కరీంనగర్ జిల్లా రుక్మాపూర్, జనగాం జిల్లా స్టేషన్ ఘన్పూర్ మెగా లెదర్ పార్క్ అభివృద్ధికి సహకరించాలని, నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలెప్ మెంట్ కార్పోరేషన్ జహీరాబాద్ నోడ్ అభివృద్ధికి సహకరించాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ను మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఓసాకా ఎక్స్ పో 2025 సదస్సులో తెలంగాణ భాగస్వామ్యం అవుతుందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కు మంత్రి శ్రీధర్ బాబు వివరించారు.

గాంధీ భవన్‌కు కొమ్ము కాస్తున్న ఈసీ

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) :

కరీంనగర్ పట్టణంలోని ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రోజు విలేకరుల సమావేశంలో సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ , ఎన్నికల కమీషన్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం కేవలం మంత్రుల, గాంధీ భవనం కనుసైగలు నడుస్తుందని విమర్శించారు. ఫామ్ 4 లో పట్టభద్రుల అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డి అని ఉంటే మొదటి నెంబర్ కోసం అప్పటికప్పుడే ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి అని మార్చుకున్నారని అన్నారు. కేవలం అధికార పార్టీ అనేగా కేవలం ఒక్కరి కోసమే ఎన్నికలు కమీషన్ ఏకపక్షంగా పని చేస్తుందా అని అన్నారు. ఇలాంటి నిలదీస్తే ఎన్నికల కమిషన్ మిస్ట్రెక్ అయిందని చెప్పడం అశ్యపథంగా ఉందని అన్నారు. వెంటనే ఎన్నికల కమీషన్ ను ట్రాన్స్ఫర్ చేయాలని అన్నారు. ఇలాంటి తప్పుదలలు చదువుకున్న మేధావులు, పట్టభద్రులు గమనిస్తున్నారని అన్నారు. నాలుగు జిల్లాలో ఉన్నటువంటి పట్టభద్రులకు ఈ విషయం తెలియాలని ఉద్దేశంతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇలాంటి వారికి రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబుతామని అన్నారు.

డీఈఈటీ యాప్‌లో విద్యార్థులు నమోదయ్యేలా చర్యలు

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 (జనంసాక్షి)

డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డీఈఈటీ)లో విద్యార్థుల వివరాల నమోదుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో డీఈఈటి యాప్ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డీఈఈటీ) ను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ఇందులో నమోదైతే విద్యార్థులకు ఉన్న నైపుణ్యాల అర్హత ప్రకారం ప్రైవేట్ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాల వివరాలు తెలుస్తాయని,నిరుద్యోగులకు పరిశ్రమలకు వారధిగా ఇది పనిచేస్తుందన్నారు.

ఐటిఐ,పాలిటెక్నిక్,డిగ్రీ, ఇంజనీరింగ్,ఫార్మసీ, ఇతర ఉపాధి కోర్సులు చదివిన విద్యార్థులు డీఈఈటి లో రిజిస్టర్ చేసుకోవడం ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో ఉపాధి పొందే అవకాశాలు మెరుగు అవుతాయన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న ఐటిఐ కళాశాల,ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పాసైన విద్యార్థుల వివరాలను 15 రోజులలో డీఈఈటి లో నమోదయ్యేలా చూడాలన్నారు. ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలు, ఇతర ఉపాధి కోర్సుల కళాశాలలో,ఎంబీఏ కాలేజి విద్యార్థులు కూడా నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రైవేట్ రంగంలోనే కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసే నోటిఫికేషన్లో అర్హత కలిగిన ఉద్యోగాల వివరాలు కూడా విద్యార్థులకు చేరవేసేందుకు డీఈఈటీ ఉపయోగపడుతుందన్నారు. ఈ సమావేశంలో ఇండస్ట్రీ జిఎం హనుమంతు సంబంధిత ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

సౌకర్యాల విషయంలో రాజీ వద్దు

బోధన్, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) :

బాలికల మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ

రెంజల్ లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన నిజామాబాద్ కలెక్టర్

నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలతో కూడిన శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం రెంజల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న వసతులను తనిఖీ చేశారు. ర్యాంప్, టాయిలెట్స్, విద్యుత్ సరఫరా, నీటి వసతి ఇత్యాది సదుపాయాలను పరిశీలించారు. ప్రతిపాదిత పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు వేర్వేరుగా పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా, లోటుపాట్లు లేకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు – మన బడి కింద ఇటీవలే నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ రెంజల్ బాలికల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూం లను పరిశీలించి సదుపాయాలను గమనిం చారు. బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యత, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. కాగా, పాఠశాలలో 418 మంది విద్యార్థినులు కొనసాగుతున్నారని, పాఠశాలకు కొత్త బియ్యం నిల్వలు కేటాయించినందున వండిన సమయంలో అన్నం కొంత మెత్తగా అవుతోందని పాఠశాల ప్రిన్సిపాల్ అర్షియా నజమ్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో స్పందించిన కలెక్టర్ సివిల్ సప్లైస్ డీ.ఎంకు ఫోన్ చేసి పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లకు ఎంఎల్ఎస్ పాయింట్ల ద్వారా పాత బియ్యం నిల్వలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రావణ్ కుమార్, స్థానిక అధికారులు ఉన్నారు.

ఉజ్వల భవిష్యత్తుకు సౌకర్యాలు ఎంతో ముఖ్యం

భూపాలపల్లి, ఫిబ్రవరి 14 (జనం సాక్షి):

ఐడిఓసి కార్యాలయంలో సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మతులు తదితర అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, విద్యా, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, ప్రణాళిక, ఎస్సి, బిసి, మైనారిటీ, కెజిబివి, సాంఘిక సంక్షేమ, జ్యోతిబా పూలే సంక్షేమ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా శాఖల వసతి గృహాల్లో సౌకర్యాలు కల్పనపై ఇచ్చిన అధికారులు అందచేసిన ప్రతిపాదనలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరమ్మతులు, సౌకర్యాలు కల్పనపై అందచేసిన ప్రతిపాదనలకు సమగ్ర నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. వసతి గృహాల్లోని విద్యార్థులకు మెరుగైన వసతులు. కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకోవడానికి అవసరమైన వసతి, సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. వసతి గృహాల్లో త్రాగునీరు, శౌచాలయాలు, మరమ్మతులు, ప్రహరీ నిర్మాణం, హై మాస్ట్ విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అన్ని వసతి గృహాల్లో ఫుడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామని, కమిటీలు క్రమం తప్పక ఆహార నాణ్యతను పరిశీలించాలని సూచించారు. అలాగే మండల ప్రత్యేక అధికారులు, సంక్షేమ శాఖల అధికారులు క్రమం తప్పక వసతి గృహాలల్లో మెనూ అమలును తనిఖీలు చేస్తూ విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థులు వెలకట్టలేని సంపద అని తెలిపారు. నిల్వ ఉన్న ఆహార పదార్థాలు పెట్టొద్దని, వేసవిలో త్వరగా పాడై పోయే అవకాశం ఉందని ఎప్పటి కపుడు తాజా ఆహారాన్ని పెట్టాలని సూచించారు. సౌకర్యాలు, మరమ్మతులు ప్రతిపాదనలు సిపిఓకు అందచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, విద్యాశాఖ అధికారి రాజేందర్, సిపిఓ బాబురావు, పంచాయతీ రాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, బీసీ,ఎస్సి సంక్షేమ అధికారులు శైలజ, సునీత, గిరిజన సంక్షేమ శాఖ అకడమిక్ మోనిటర్ రాజరత్నం తదితరులు పాల్గొన్నారు.

రూపు రేఖలు మార్చేందుకు సహాయ సహకారాలు అందిస్తా

ఆసుపత్రి వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది కుటుంబాల రక్తదాన శిబిరంలో కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి కలెక్టరేట్ ,ఫిబ్రవరి 14 (జనం సాక్షి)

జిల్లా ఆసుపత్రి రూపు రేఖలు మార్చేందుకు సహాయ సహకారాలు అందిస్తారని కలెక్టర్ హనుమంతరావు వెల్లడించారు. శుక్రవారం జిల్లా కేంద్ర ఆసుపత్రిలో డాక్టర్లు , పారామెడికల్ సిబ్బంది వైద్య సిబ్బంది కుటుంబ సభ్యుల రక్తదాన శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రక్త దానం మరొకరికి ప్రాణ దానం అని అన్నారు. ఎంతోమంది ఆర్గాన్స్ ఇచ్చుటకు సంబంధించిన సరైన అవగాహన లేకపోవడంపై చాలామంది మరణించడం జరిగింది. ఇటీవల చాలా మందిలో అవగాహన వచ్చి రక్తదానం చేయడానికి ఎంతోమంది ముందు రావడం పట్ల సంతోషకరమైన విషయం అన్నారు . ఈ సందర్భంగా రక్త దానం చేసే వారి ఎన్ని సార్లు రక్త దానం చేశారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వైద్యులు డిసిహెచ్ఎస్ రాజారం , చిన్న నాయక్ ఒక మంచి చొరవతో వైద్యులు బిజిగా ఉన్నపటికీ రక్తదానం చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ రాజారం, చిన్న నాయక్ , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సృష్టిలో కంటి చూపుతోనే సర్వం

శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి

శ్రీ బాలాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

ఖమ్మం (జనంసాక్షి) : "సర్వేంద్రియానాం నయనం ప్రధానం" అని, కంటి చూపు లేకపోతే ఈ సృష్టి శూన్యమని శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి అభిప్రాయపడ్డారు. అలాంటి చూపును పదిలంగా కాపాడుకోవాలని కోరారు. శ్రీ బాలాజీ ఫౌండేషన్ సారధ్యంలో, వాసన్ ఐ కేర్ సౌజన్యంతో శుక్రవారం ఖమ్మంలోని శ్రీ బాలాజీ కార్పోరేట్ ఆఫీసులో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య పరీక్షల్లో ఆయన పాల్గొన్నారు. ఆయన కూడా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సంధర్భంగా రవి మాట్లాడుతూ వయసు మీరుతున్న కొద్దీ కంటి చూపు మందగించడం సర్వసాధారణ మన్నారు. 40 ఏళ్ళ వయసు దాటిన తర్వాత ఏడాదికి ఒకసారి కంటి వైద్య పరీక్షలు చేయించుకోవడం అవసరమని పేర్కొన్నారు. అలాగే చూపు మందగించకుండా ఉండటా నికి "ఎ" విటమిన్ కలిగిన ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలని సూచిం చారు. ఈ వైద్య శిబిరంలో 4 వందల పైచిలుకు మంది కంటి పరీక్షలు చేయించుకోగా వారికి, బీపీ, షుగర్ వంటి టెస్టులు కూడా చేశారు. ఈ కార్యక్రమంలో కొనిజర్ల మాజీ ఎంపీపీ గోసు మధు, ఆఫీసు, మార్కెటింగ్ సిబ్బందితో పాటు వాసన్ ఐ కేర్ సిబ్బంది అఫ్సర్, వెంకటేష్, గోపి చందు, తేజస్విని పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ... జస్టిస్ శమీమ్ అక్తర్ రిపోర్ట్స్ దగ్ధం

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 14 (జనం సాక్షి)

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ, రాజ్యాంగాన్ని రక్షించుకుందాం అంటూ, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, మాల మహానాడు ల ఆధ్వర్యంలో భువనగిరిలో జస్టిస్ శమీమ్ అక్తర్ రిపోర్ట్స్ ను దగ్ధం చేశారు. శుక్రవారం భువనగిరి అంబేద్కర్ చౌరస్తాలో మాల మహానాడు, వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. షమీం అక్తర్ రిపోర్ట్స్ పత్రులను దగ్ధం చేశారు .భారత రాజ్యాంగాన్ని రక్షించాలి అంటూ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. 341 ఆర్టికల్ కు విరుద్ధంగా ఎస్సీ వర్గీక రణ చేపట్టడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. పాలకులకు చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్లు పెంచాలన్నారు.రాబోయే ఎన్నికల్లో మాలల సత్తా చూపిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను వెనుకకు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపడతామని రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు కంచి మల్లయ్య, దొంత సత్యం, అరిగే శంకర్, బొంతల నర్సింగరావు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు రాస మల్ల సుదర్శన్, నిలుగొండ శివ శంకర్ ,బత్తుల బాబు తదితరులు పాల్గొన్నారు.

గంజాయితో పోలీసులకు పట్టుబడిన ఒడిషా దంపతులు

వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 14 (జనం సాక్షి)

చూడటానికి వారు ఉన్నత కుటుంబాలకు చెందిన దంపతులుగా కనిపిస్తూ గంజాయి రవాణాకు పాల్పడుతున్న ఒడిషా రాష్ట్రానికి చెందిన కిలాడీ దంపతులను మీల్స్‌కాలనీ, డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీసులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. ఈ ఘరానా దంపతుల నుండి సుమారు 6లక్షల రూపాయల విలువ గల 24కిలోల గంజాయి ప్యాకేట్లతో పాటు రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి మీల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ వెంకటరత్నం వివరాలను వెల్లడిస్తూ ఒడిషా రాష్ట్రానికి చెందిన గొగి శంకర్ దాస్ (39), పూర్ణిమ గొగిదాస్ (30) వీరూ ఇరువురు భార్యభర్తలు ప్రస్తుతం ఈ దంపతులు గుజరాత్ రాష్ట్రం సూరత్‌లో నివాసం వుంటున్నారు. కిలాడీ దంపతలు సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నారు. ఇందుకోసం ఈ దంపతలు గంజాయిని ఒడిషా నుండి తీసుకవచ్చి సూరత్‌లో విక్రయించడం ద్వారా ఎక్కువ మొత్తంలో డబ్బు సంపాదించాలనుకున్నారు. దీనితో నిందితులు గతంలో ఒడిషాలో పరిచయం వున్న ప్రదీప్ అనే గంజాయి స్మగ్లర్ల వద్ద ఈ దంపతులు గంజాయిని కోనుగోలు చేసి రహస్యంగా బ్యాగుల్లో భద్రపర్చి రైలు ద్వారా ముంబాయి మీదుగా సూరత్‌కు తరలించేవారు. ఇదే తరహాలో కిలాడీ దంపతులు పలుమార్లు గంజాయిని సూరత్‌కు తరలించారు. ఇదే తరహాలో నిందితులు ఈరోజు మధాహ్నం కోనార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తూ పోలీసులకు పట్టుబడుతామనే భయంతో నిందితులు వరంగల్ రైల్వే స్టేషన్‌లో దిగి మరోమార్గంలో ముంబాయి వేళ్ళేందుకు మూడువ ప్లాట్‌ఫారం నుండి బయటికి పోయేందుకు ప్రయత్నిస్తుండగా అదే సమయంలో డ్రగ్స్ కంట్రోల్ టీంతో కల్సి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న మీల్స్‌కాలనీ ఎస్.ఐ సురేష్ నిందితులను అనుమానంతో అదుపులోకి తీసుకోని తనీఖీ చేయగా వారి బ్యాగుల్లో గంజాయిని గుర్తించిన పోలీసులు దంపతులను అరెస్టు చేసిన పోలీస్ స్టేషన్‌కు తరలించారని మీల్స్ కాలనీ ఇన్స్‌స్పెక్టర్ తెలియజేసారు.

సమస్య వుంటే నీ శ్రేయోభిలాషులకు తెలియజేయండి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 14(జనం సాక్షి)

విధి నిర్వహణలో గాని లేదా ఏద్కైనా వ్యక్తిగత సమస్యలతో ఒత్తిళ్లకు గురౌవుతే నీ శ్రేయోభిలాషులకు లేదా నీ స్నేహితులకు తెలియజేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. విధినిర్వహణతో పాటు వ్యక్తిగతంగా ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లను నియంత్రించడం ఎలా అనే అంశంపై అవగాహన సదస్సు శుక్రవారం పోలీస్ కమిషనరేట్‌లోని రుద్రమదేవి ప్రాంగణంలో నిర్వహించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందితో పాటు పరిపాలన విభాగం అధికారులు సిబ్బంది పాల్గొన్న ఈ సదస్సుకు వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ ఉద్యోగులకు విధి నిర్వహణలో భాగంగా ఎన్నో పని ఒత్తిళ్లను ఎదుర్కోనాల్సి వుంటుంది. క్రమ శిక్షణ, ప్రణాళికబద్దంగా విధులు నిర్వహించడంతో ద్వారా ఈ ఒత్తిళ్లను అధిగమించవచ్చని. కాని వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసి ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని. కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వుంటుందని. కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో కుటుంబ రోడ్డున పడుతుందని, ముఖ్యంగా క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు మీ కుటుంబ గురించి ఆలోచించాలని, ఒత్తిళ్లు అధిగమించేందుకుగాను రోజు కొద్ది సేవు వ్యాయామం లేదా యోగకు సమయాన్ని కేటాయించాలని కమిషనర్ పోలీసులకు సూచించారు. అంతకుముందుగా నగరానికి చెందిన మనస్తత్వవేత్తలు డా.జ్యోతి, స్వరూప, బెన్‌సన్‌లు మానసిక ఒత్తిళ్లను ఏవిధంగా నియంత్రించుకోవాలని పోలీస్ సిబ్బంది, అధికారులకు తెలియజేసారు. ఈ కార్యక్రమములో డిసిపిలు షేక్ సలీమా, రవీందర్, అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, ఏసిపిలు జితేందర్,మధసూధన్, నాగయ్య, అనంతయ్య, ఏఓ రామకృష్ణతో పాటు ఆర్.ఐలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి 14 (జనంసాక్షి)

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. జిల్లాలో 10 నుంచి చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఉదయం పట్టణంలోని కలెక్టరేట్ చౌరస్తా రహదారి విభాగీని మధ్యలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు, అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలను నాటారు. విద్యార్థులంతా పాఠశాల స్థాయి నుంచే పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షపై అవగాహన కలిగి ఉండి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కలెక్టర్ అన్నారు. సమాజంలో మెరుగైన పారిశుద్ధ్యం, మొక్కల పెంపకం ఆవశ్యకతను విద్యార్థులు కుటుంబ సభ్యులకు తెలియజేయాలన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికే పెద్ద ఎత్తున పారిశుద్ధ్య
కార్యక్రమాలు చేపట్టి, పరిశుభ్రంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ప్రజలందరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పట్టణాన్ని స్వచ్ఛ నిర్మల్ గా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్న కళ్యాణి, డిఈఓ పి. రామారావు, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, డిఈ హరి భువన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అప్పు తెచ్చి అభివృద్ధి చేశాం

వాటర్ ట్యాంక్ పై మాజీ సర్పంచ్ నిరసన

నడికూడ, ఫిబ్రవరి 14 (జనం సాక్షి)

: ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ఖర్చు చేసిన పెండింగ్ బిల్లులను చెల్లించకపోవడంతో మాజీ సర్పంచులు వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా శుక్రవారం రోజున
నడికూడ గ్రామ అభివృద్ధి కోసం ఖర్చు చేసిన పెండింగ్ బిల్లులు ప్రభుత్వం ఇప్పటివరకు చెల్లించకపోవడంతో తన కుటుంబం రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని శుక్రవారం రోజున గ్రామ మాజీ సర్పంచ్ ఊర రవీందర్రావు గ్రామంలోని వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యే శరణ్యమని నిరసన తెలియజేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించినందుకు నిరసనగా నడికూడ గ్రామపంచాయతీ కార్యాలయానికి తాళం వేశారు.ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ 2018 నుండి 2024 వరకు గ్రామ అభివృద్ధిలో భాగంగా గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షలు, మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ఉన్నత పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణం కోసం ఆరు లక్షలు, జిపి పండ్ నుండి ప్రధానోపాధ్యాయుల ఆఫీస్ నిర్మాణ వ్యయం రెండు లక్షల 50 వేలు, ప్రాథమిక పాఠశాలలోని తరగతి గదుల నిర్మాణ వ్యయం 14 లక్షలు, ఆర్డబ్ల్యూఎస్ సప్లై కోసం సిడిపి నిధుల నుండి పైప్ లైన్ కోసం ఐదు లక్షలు, గ్రావెల్ ,లైటింగ్ పనుల కోసం ఎనిమిది లక్షలు మొత్తం 51,50,000 రూపాయలు అప్పు చేసి అభివృద్ధి చేసినట్టు తెలిపారు. ప్రజాసేవలో ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించానని, అభివృద్ధి చేయడమే తప్పు అన్నట్లుగా ప్రస్తుత ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. 14 నెలలుగా రాష్ట్రంలోని సర్పంచులకు బిల్లులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బంది
పెడుతుం దని అన్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక మా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన చెందారు. సర్పంచులు అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించి సర్పంచులను రుణ విముక్తుల్ని చేయాలని, బిల్లులు చెల్లించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు.

రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యం

కార్మికుల చైతన్య యాత్రలో సిఎండి బలరాం నాయక్

సింగరేణి హాస్పిటల్ డాక్టర్ల పనితీరుపై అసంతృప్తి

మహిళలకు ప్రత్యేక సదుపాయాలు

భూపాలపల్లి, ఫిబ్రవరి 14 (జనంసాక్షి):

గత మూడు రోజులుగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం నాయక్, డైరెక్టర్ ఇ అండ్ ఎమ్ సత్యనారాయణ, డైరెక్ట్ ఆపరేషన్ సూర్యనారాయణ , డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ వెంకటేశ్వర్లు కార్మికుల చైతన్య యాత్రలో భాగంగా సింగరేణి ఏరియాలో పర్యటిస్తూ. శుక్రవారం భూపాలపల్లి ఏరియాలో పర్యటిస్తూ కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారిని ఉద్దేశించి సిఎండీ ప్రసంగించారు మొదట రక్షణ, రెండు ఉత్పత్తి , అని ఇవి రెండూ రెండు కళ్ళలాంటివి రక్షణతో కూడిన ఉత్పత్తి చేయాలని సూచించారు, ప్రతి ఒక్క కార్మికుడు సింగరేణిలో భాగస్వామియే గతంతో పోల్చుకుంటే ఇప్పుడు మ్యాన్ రైడింగ్, ఎస్ డి ఎల్ యంత్రాలు టెక్నాలజీ పెరిగింది. ప్రతి ఒక్క వ్యక్తి నుంచి సమస్త కు నా కాంట్రిబ్యూషన్ ఎంత అనే విధంగా ఆలోచించాలని అన్నారు . యంత్రాల పని గంటలు పెంచాలని, గైడ్వాజర్ శాతం తగ్గించాలని ఉత్పత్తి ఖర్చులు తగ్గించాలని , ఖచ్చితమైన సమయపాలన పాటిస్తూ సమయాన్ని వృధా చేయకుండా ఉత్పత్తిపై దృష్టి ఉంచాలని కోరుతూ , సమస్త ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా పనిచేయాలని సూచించారు, అదేవిధంగా భూపాలపల్లి ఏరియాలో రవాణా విషయంలో ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమిస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు . సింగరేణి కార్మికులు తో మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. మహిళా ఉద్యోగులు పెరుగుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు వారు కూడా ఉత్పత్తిలో భాగస్వాములై ఉండాలని కోరారు . సింగరేణి ఏరియా హాస్పిటల్ లో డాక్టర్ల పనితీరు సిబ్బంది పనితీరు పూర్తి అధ్వానంగా ఉందని స్వీపర్స్ తో అత్యవసరానికి సంబంధించిన స్కానింగ్ లాంటివి చేపిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ విషయం పైన స్పందిస్తూ మిలటరీ డాక్టర్స్ నూ అడ్మినిస్ట్రేటర్ నియామకం చేస్తామని అన్నారు కొంతమంది డాక్టర్లు వారు డాక్టర్లు అన్న సంగతి కూడా మర్చిపోయారని అన్నారు. సింగరేణిలో రిఫరెన్స్ ద్వారా 500 కోట్లు ఖర్చు అవుతున్నాయని , 100 కోట్లు పెడితే సింగరేణికే మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అవుతుందని అన్నారు. పర్యటించిన గనులు భూగర్భ గనులైన కేటీకే -5,1,6,8, భూ ఉపరితల గనులైన కేటీకే - ఓసి 2 లను , సింగరేణి ఉన్నత విద్యాలయం నూ సందర్శించారు
. ఈ కార్యక్రమంలో ఏరియా జిఎం రాజేశ్వర్ రెడ్డి, జిఎం సి పి మనోహర్, జిఎం యూజీ మైన్స్ రఘునాథ్ రెడ్డి, ఎస్ ఓ టు జి ఎం కవింద్ర , పిఓ కే టి కే ఓ సి 2 వెంకటరామారెడ్డి ,
ఏజెంట్ కేటీకే వన్ గ్రూప్ వెంకటరమణ, కేటీకే -5 ఇంక్లైన్ మేనేజర్ జాకీర్ హుస్సేన్, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ సెక్రటరీ రాజేందర్, అన్ని గనుల మేనేజర్లు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
15 ఫిబ్రవరి 2025

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో ప్రమాదం

- ఆరుగురికి గాయాలు
- బూడిద యంత్రాన్ని క్లీన్ చేస్తుండగా ప్రమాదం

మిర్యాలగూడ ఫిబ్రవరి 14 (జనం సాక్షి) : మండల పరిధిలోని తాళ్ల వీరప్పగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నటువంటి యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో శుక్రవారం ప్రమాదం సంభవించింది. పవర్ ప్లాంట్‌లో బొగ్గు కాల్చినప్పుడు బాయిలర్ అంతర్గతంగా ఏర్పడేటువంటి బూడిదను తొలగిస్తున్న సమయంలో వేడివేడి బూడిద కూలీల మీద పడడంతో వీర్లపాలెం గ్రామపంచాయతీలోని దుబ్బ తండకు చెందిన ఆరుగురు కూలీలకు గాయాలయ్యాయి. వారందరిని పట్టణంలోనే ఏరియా హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు.

బిఆర్ఎస్ నాయకులకు వింత జబ్బు సోకింది

- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- సాంస్కృతికి అద్దం పెట్టేలా సంత్ సేవాలాల్ జయంతి

స్టేషన్ ఘన్పూర్, ఫిబ్రవరి 14 , (జనం సాక్షి) : బిఆర్ఎస్ నాయకులకు వింత జబ్బు సోకిందని, మీడి యాలో కనిపించక పోతే వారికి బిపి పెరుగుతుందని, బిఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయి ఆగం ఆగం అవుతున్నారని, తొందరపడి నానా గాయిగాయి చేస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. నియోజకవర్గ కేంద్రం లోని ఎమ్మెల్యేక్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పో యి,మతిభ్రమించి మాట్లాడుతున్నారనివిమర్శించారు. తెల్లారి లేస్తే కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోయడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు.బిఆర్ఎస్ నాయ కులు ఎంత తొందర పడినా 4ఏళ్ల తర్వాతనే ఎన్నికలు వస్తాయని అన్నారు. ఒకవేళ ఉప ఎన్నికలు వస్తే ఎదు ర్కోవడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. నిన్న కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రం10ఏళ్ల తర్వాత అప్పుల కుప్ప గా మారిందని చెప్పారని అన్నారు. ఇది బిఆర్ఎస్ చేసిన అభివృద్ధని దుయ్యాబట్టారు. బీఆర్ఎస్ నాయ కులు కేవలం మీడియా సమావేశాలు పెట్టడానికే జిల్లా లకు వెళ్తున్నారని ఈ వింత జబ్బు ఎక్కువగా కేటీఆర్, కవితలకే ఉందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల గురించి కవితకు ఎం అవసరమని, ఆమెను ఎవరు అడిగారని ప్రశ్నించారు. అవకాశవాదం విషయానికి వస్తే కవిత కంటే పెద్ద అవకాశావాది మరొకరు ఉండరని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బూర్ల శంకర్, రాజేష్ నాయక్, పల్లె రవి, ఫాతి కుమార్, స్వామి నాయక్ వెంకటేష్, నియోజకవ ర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు. అదేవిధంగా బంజారాల ఆరాధ్య దైవం అయిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను మన సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా నిర్వహించుకుందామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై నియోజకవర్గ పరిధిలోని 7మండలాల గిరిజన, బంజా రా నాయకులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకునే పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 15నుండి 21వరకు అధికారి కంగా నిర్వహించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం వెసులు బాటు కల్పించిందని తెలిపారు. అందులో భాగంగా ఈనెల19వతేదీన నియోజకవర్గ కేంద్రంలోని పద్మావతి ఫంక్షన్ హాల్లో ఉదయం 11గంటలకు సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు వెల్లడిం చారు. నియోజకవర్గ కేంద్రంలో 2 కోట్లతో బంజారా భవన్ నిర్మాణపనులు కొనసాగు తున్నాయని తెలిపా రు. తండాలు గ్రామ పంచాయతీలుగా మారాయని, అన్ని తండలలో 50కోట్ల రూపాయలతో సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. ఇంకా చేపట్టాల్సిన రోడ్లప్రతిపాధనలను ప్రభుత్వానికి పంపిం చినట్లు, తండలలో మౌలికవసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తండల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గంలోని బంజారా, గిరిజన సోదరులు ఈ నెల 19న జరిగే సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల ను మన ఇంటి పండుగలా భావించి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బూర్ల శంకర్, రాజేష్ నాయక్, పల్లె రవి, గుర్రం ఫాతి కుమార్, జీడి ప్రసాద్, భూక్య స్వామి నాయక్, భూక్య రమేష్ నాయక్, కొర్ర వెంకటేష్ నాయక్, రవి నాయక్, శ్రీనివాస్ నాయక్, వెంకటేష్ నాయక్, రూప్ల నాయక్ నియోజకవర్గ పరిధిలోని బంజారా ప్రజా ప్రతి నిధులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదలను మరో లగచర్ల చేయొద్దు

- డంపుయార్డుతో కాలుష్యాన్ని నెత్తిన వేయకండి
- గుమ్మడిదలలో నిరసనకు హరీష్ రావు సంఘీభావం

సంగారెడ్డి, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : గుమ్మడిదలను మరో లగచర్ల చేయవద్దని మాజీ మంత్రి హరీష్ రావు హెచ్చరించారు. ఇక్కడ డంప్‌యార్డు ఏర్పాటును ఉపసహరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తీరుపై హరీష్ రావు మండిపడ్డారు. జీహెచ్ఎంసీ డంప్‌యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ శుక్రవారం గుమ్మడిదలలో గత కొన్ని రోజులుగా స్థానికులు చేస్తున్న ఆందోళనకు మాజీ మంత్రి మద్దతు తెలుపుతూ.. సంఘీభావంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డంపింగ్ యార్డు తెచ్చి మా నెత్తిన వేయకండి అంటే మొండిగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. పర్యావరణం దెబ్బతింటదని, నర్సాపూర్ చెరువు కలుషితం అవుతుందని.. ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటాయనే వద్దు అంటే పట్టించుకోవడం లేదన్నారు. ఇక్కడి ప్రజల కోరిక మేరకు గతంలోనే ఈ పనులను ఆపామని చెప్పుకొచ్చారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మొండిగా వెళ్తోందన్నారు. రేవంత్ రెడ్డి ఎమర్జెన్సీ లెక్క చేస్తున్నారని విమర్శించారు. వందల మందిని ఎత్తుకొని పోయి పోలీసు స్టేషన్లలో పెడుతున్నారని.. రాత్రికి రాత్రి పనులు చేసి డంపింగ్ యార్డు ఏర్పాటు చేసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయాలను పక్కనబెట్టి దుర్మార్గంగా ప్రవర్తించడం సరికాదన్నారు. గుమ్మడిదల రైతులు అందరికీ ఆదర్శమని.. బంగారం వంటి పంటలు పండిస్తారని తెలిపారు. తక్షణమే డంపు యార్డు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి వచ్చాక లగచర్ల బూములు గుంజుకున్నారని..న్యాల్కల్‌లో పచ్చటి పొలాలు గుంజుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గుమ్మడిదలను మరో లగచర్ల చేయకండని రేవంత్ రెడ్డిని హెచ్చరిస్తున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యం అన్నారని.. ఇందిరమ్మ కాలం నాటి ఎమర్జెన్సీని తలపిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. ఊళ్లలో మంది ఎంత మంది ఉంటే అంత మంది పోలీసులను పెట్టారని.. ఓట్లేసిన పాపానికి ప్రజలను మోసం చేశారంటూ మండిపడ్డారు. రుణమాఫీ, రైతు బందు, మహాలక్ష్మి, ఇలా అన్నీ మోసమే అని అన్నారు. గుమ్మడిదల రైతుల కోరిక మేరకు డంపింగ్ యార్డు ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పకుండా అసెంబ్లీ వేదికగా గుమ్మడిదల ప్రజల తరపున పోరాటం చేస్తామని... ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తామన్నారు. ఎయిర్ ఫోర్స్ వాళ్లు కూడా ఇక్కడ డంపింగ్ యార్డు ఏర్పాటు చేయొద్దని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని.. అయినా పట్టించుకోవడం లేదన్నారు. టిప్పర్లు, పోలీసులను వెనక్కి తీసుకోవాలని.. ఏర్పాటు నిర్ణయం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కళ్లు తెరవకుంటే తగిన శాస్తి తప్పదని హెచ్చరించారు. చేతిలో అధికారం ఉందని బలవంతంగా పని చేయవద్దన్నారు. రెండు సార్లు హైకోర్టు చెప్పినా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. హైకోర్టు ఆదేశాల మేరకు పనులు ఆపాలని, సంగారెడ్డి జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్‌లను హెచ్చరిస్తున్నామని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

మతిస్తిమితం కోల్పోయిన కెటిఆర్

- అభివృద్ధిని చూసి ఓర్వేలక తరచూ విమర్శలు
- జూదాలకు నిలయంగా తెలంగాణను మార్చారు
- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ విమర్శలు

నిజామాబాద్, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : కేటీఆర్ మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక కేటీఆర్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేటీఆర్ కు దమ్ము, ధైర్యం ఉంటే సిరిసిల్లలో రాజీనామా చేసి మళ్లీ గెలవాలని సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డిని రాజీనామా చేయాలనడం హాస్యాస్పదమన్నారు. సోషల్ మీడియా, పింక్ మీడియాను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ఎవరేం చేసినా మళ్లీ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రభుత్వం ఎలా నడస్తుందో చూస్తానని కెటిఆర్ అనడం సరైనది కాదు సూచించారు. ప్రభుత్వాన్ని ఎలా నడపాలో తమకు తెలుసన్నారు. 60 వేల కోట్లు ఉన్న అప్పులను 6 లక్షల కోట్లకు తీసుకెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర సమాజాన్ని మద్యానికి బానిసలుగా చేశారని చెప్పారు.తెలంగాణను క్యాసినో హబ్‌గా కెటిఆర్ మార్చారని ఆరోపించారు. ఆధునిక హంగులతో విదేశాల్లో ఆడే క్యాసినో, జూదాలు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఫాంహౌస్‌లో జరగడం దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. కెటిఆర్ బావమరిది ఇంట్లో ఓ పార్టీలో కొకైన్ పట్టుబడిందని ఆయన గుర్తు చేశారు. పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫాంహౌస్‌లో జరుగుతున్న అక్రమాలకు ముమ్మాటికీ బాధ్యుడు కెటిఆర్ అని ఆయన ఆరోపించారు. దొంగలకు లీజుకు ఇస్తే వాళ్ళు దొంగలే అవుతారన్నారు. ఇక పోలీసుల అండర్ కవర్ ఆపరేషన్‌లో భాగంగా పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫాంహౌస్ గుట్టు బయట పడిందన్నారు. కెసిఆర్ కుటుంబంలో నలుగురు వాళ్ల కోసం మాత్రమే పోరాటం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. బిఆర్ఎస్ హయంలో ఇచ్చిన పర్మిషన్‌తో రెండేళ్ల నుంచి ఈ పందెలు జరుగుతున్నాయన్నారు. పది మంది ఎమ్మెల్యేలు ఎందుకో పార్టీ ఫిరాయించారో ఇప్పటికైనా అర్థం చేసుకోవాలన్నారు. హీరో కావడానికి కెటిఆర్ జీరో పనులు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.

పెద్దగట్టు జాతరకు రంగం సిద్ధం

- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- 16 నుంచి 20 వరకు జాతర..ట్రాఫిక్ ఆంక్షలు

సూర్యాపేట, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : రాష్ట్రంలో రెండో అతిపెద్దదైన పెద్దగట్టు జాతరకు రంగం సిద్ధం అయ్యింది. ఈనెల 16 నుంచి 20 వరకు పెద్దగట్టు జాతర జరగనుంది. పెద్దగట్టు జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.సూర్యాపేట జిల్లా పెద్దగట్టులో లింగమంతులస్వామి జాతర పనుల్లో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ జాతరకు 20 లక్షల మందికిపైగా భక్తులు రానున్నారు. రూ.5 కోట్లతో రహదారుల మరమ్మతులు, గుట్టపై నుంచి వచ్చే మురుగునీరు వెళ్లేందుకు డ్రైనేజీల పనులు చేపట్టారు.. గుట్టపై చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నారు. 21 శాఖల జిల్లా అధికారుల కోసం గుట్ట కింద పందిళ్లతో ప్రత్యేక గదులను ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడికి వచ్చే ప్రముఖుల కోసం అతిథి గృహాన్ని సిద్ధం చేశారు. గుట్టపై ఎక్కడపడితే అక్కడ జంతుబలి చేయకుండా ప్రత్యేకంగా షెడ్డును నిర్మించారు. గుట్టపై జంతువుల రక్తాన్ని శుభ్రంచేసే యంత్రాన్ని సిద్ధం చేశారు. ప్రమాదకరంగా ఉన్న చెరువుకట్టకు కర్రలతో ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. తలనీలాలు సమర్పించిన భక్తులు స్నానం చేసేందుకు గుట్ట కింద కోనేరుతోపాటు గుట్టపైన షవర్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న శాశ్వత మరుగుదొడ్లతోపాటు తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మిస్తున్నారు. ప్రధానంగా పారిశుధ్యం, తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టారు. పెద్దగట్టు జాతర సందర్భంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకున్నారు. ఈనెల16న జాతర ప్రారంభం కానుండగా 16,17,18 తేదీల్లో హైదరాబాద్ – విజయవాడ 65వ జాతీయ రహదారిపై నుంచి వెళ్లే వాహనాలను నార్కెట్ పల్లి మీదుగా దారి మళ్లించనున్నారు. జాతరకు వచ్చే భక్తుల కోసం పోలీసులు నాలుగు చోట్ల ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. వాహనాల పార్కింగ్‌కోసం మొత్తం 25 ఎకరాలు సేకరించి చదును చేస్తున్నారు. సూర్యాపేట మీదుగా పెద్దగట్టు జాతరకు వచ్చే భక్తుల వాహనాలు హైదరాబాద్ –విజయవాడ జాతీయ రహదారిపై ఉన్న హెచ్‌పీ పెట్రోల్ బంక్ నుంచి రామకోటి తండాకు వెళ్లే మార్గంలో పార్కింగ్ ఏర్పాటు చేశారు. గరిడేపల్లి, పెన్‌పహాడ్ నుంచి దురాజ్‌పల్లి నుంచి వచ్చే భక్తుల వాహనాలను పాత కలెక్టరేట్ కార్యాలయం వెనుక కేటాయించిన స్థలంలో పార్కింగ్ కు ఏర్పాటు చేశారు.

ఇసుక రీచ్‌ల అక్రమాలపై అధికారుల దృష్టి

- నిఘా పెంచిన అధికార యంత్రాంగం
- సిఎం ఆదేశాలతో దారికి వస్తున్న పరిస్థితి

నల్లగొండ, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై కఠినంగా వ్యవహరించా లని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించడంతో జిల్లా అధికారుల్లో కదలిక వచ్చింది. అలాగే సిఎస్ కూడా సమీక్షించి కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. దీంతో పరిస్థితి దారికి వస్తోంది. ఇసుక అందుబాటులో లేక ఏడాదిగా నిలిచిపోయిన నిర్మాణ పనులు పుంజుకునే అవకాశాలున్నాయి. ఇసుక రీచ్‌లను గుర్తించేందుకు మానమేషాలు లెక్కపెట్టిన మైనింగ్ అధికారులు అక్రమ దందాను అడ్డుకునేందుకు తమ శాఖలో సరిపడా స్టాఫ్ లేదని చెబుతూ వచ్చారు. దీంతో జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు, ప్రభుత్వ భవనాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకూ ఇసుక కొరత తప్పలేదు. సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఇండ్లు కట్టుకోవడానికి ఇసుక అందుబాటులో లేక తిప్పలు పడ్డారు. ఇదే అదనుగా ట్రాక్టర్‌కు రూ.6,500, టిప్పర్‌కు రూ.60 వేల చొప్పున ఇసుక మాఫియా వసూలు చేయడంతో నిర్మాణం రంగం కుదేలైంది.డిండి పరివాహక పరిసర ప్రాంత గ్రామాల్లో పగలు రాత్రి అంటూ తేడా ఉండదు. దుందుభి నది పరివాహక గ్రామాల్లో జేసీబీలను వాగుల్లోకి దింపి ఇసుకను తోడేస్తున్న మాఫియా, ఇసుకను జిల్లా సరిహద్దులు దాటించి హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. ఇక ఇసుక తరలిస్తున్న గ్రామాల్లో శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయి. పార్టీలు, గ్రూపుల వారీగా ఇసుకను తరలించేందుకు పోటీ పడుతున్నాయి. అధికారుల చర్యలతో పరివాహక ప్రాంత గ్రామాల్లో ఇసుక ట్రాక్టర్లు, టిప్పర్ల నుంచి విముక్తి దొరుకుతుందని ఆయా ప్రాంత రైతులు అంటున్నారు. డిండి వాగు మాఫియాకు అడ్డాగా మారింది. మిడ్జిల్, తాడూరు, తిమ్మాజీపేట, తెల్కపల్లి, వంగూరు, కల్వకుర్తి, ఉప్పునుంతల మండలాల నుంచి అడ్డగోలుగా ఇసుక తరలిస్తున్నా మైనింగ్, పోలీస్, రెవెన్యూ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించారు. కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి మండలాల్లోని చిన్నా చితక వాగులను వదలని ఇసుక మాఫియా పొలిటికల్ సపోర్ట్‌తో వాగులను తోడేస్తున్నా పట్టించుకోలేదన్న ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఇసుక దందాకు అడ్డుకట్ట పడుతుందని భావిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగం నేలచూపులు చూస్తున్న విషయ విదితమే. దీనికితోడు అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఇష్టారాజ్యంగా ఇసుక తోడేస్తుండటం, అధికారులు, కాంట్రాక్టర్లు వారితో మిలాఖతై ఇసుక దోపిడీకి తెరలేపడం ఆదాయంపై తీవ్రంగా ప్రభావం చూపిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫలితంగా టీజీఎండీసీ ఆదాయం గణనీయంగా పడిపోయింది. పరిస్థితి ఇలాగే ఉంటే ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న పరిస్థితులే మళ్లీ పునరావృతమయ్యే అవకాశముంది. ఈ నేపథ్యంలో ఇసుక ఆదాయాన్ని రూ.832 కోట్లకు పెంచాలని టీజీఎండీసీ ల క్ష్యంగా పెట్టుకున్నది. ఇసుక రీచ్‌ల వద్ద మూ డు షిఫ్టుల్లో పనిచేసే విధంగా ప్రణాళికలు రూ పొందించింది. అయితే, కంచె చేను మేసిన చందంగా మైనింగ్, రవాణా, విజిలెన్స్ విభాగం అధికారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న నేపథ్యంలో ఈ లక్ష్యాన్ని అందుకుంటుందా అన్నది చూడాలి.డిండి వాగులో ఇసుకను తోడే ప్రాంతాలను కలెక్టర్, ఎస్పీ పరిశీలిం చారు. ఇసుక తోడేందుకు వాడే హిటాచీ, జేసీబీలు, రవాణకు వాడే ట్రాక్టర్లు, టిప్పర్లను సీజ్ చేసి సంబంధిత వ్యక్తులను అరెస్ట్ చేస్తామని హెచ్చరించారు.

ఎసిబికి చిక్కిన గచ్చిబౌలి విద్యుత్ ఉద్యోగి

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఎలక్ట్రిటీ కార్యాలయం ఉద్యోగి అవినీతి నిరోధక శాఖకు చిక్కారు. అధికారులు సోదాలు నిర్వహించగా గచ్చిబౌలి డివిజన్ ఏడీఈ సతీష్ కుమార్ రూ.70 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఓ పని కోసం వచ్చిన వ్యక్తిని ఏడీఈ సతీష్ కుమార్ లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఈ క్రమంలోనే శుక్రవారం పక్కా ప్లానింగ్ ప్రకారం సతీష్ కుమార్ లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

అంగరంగ వైభవంగా మినీ మేడారం జాతర ఏర్పాట్లు

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) : జిల్లాలోని మేడారం, ఐలాపూర్, కొండాయి, మల్యాల గ్రామాల్లో జరుగుతున్న మినీ మేడారం జాతరను జిల్లా అధికారుల సమన్వయంతో విజయవంతం చేశామని, రానున్న మేడారం మహా జాతరకు ఇదే తరహాలో ఏర్పాట్లు చేసి భక్తులకు ఇబ్బందులు కలగ కుండా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం ఎస్ఎస్ తాడ్వాయి మండలం మేడారం గ్రామంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ దర్శించుకోగా ఆలయ పూజార్లు గిరిజన సంప్రదాయ పద్ధతిలో కలెక్టర్ ఆహ్వానం పలికి గద్దెల ప్రాంతంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఐటిడిఏ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మినీ మేడారం జాతర ను పురస్కరించుకొని ఇప్పటివరకు ఐదు లక్షల మందికి పైగా భక్తులు అమ్మ వాళ్ళని దర్శించుకున్నారని, మినీ మేడారం జరిగే ప్రదేశాలలో మూడు లక్షలకు పైగా మంది భక్తులు అమ్మ వాళ్ళని దర్శించుకున్నారని తెలిపారు. మినీ మేడారం జాతర సందర్భంగా వచ్చే భక్తులతో పాటు ప్రతి శనివారం, ఆదివారం రోజులలో భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారని తెలిపారు.

డబ్ల్యుసిఎల్‌లో కిషన్ రెడ్డి!

(ప్రత్యేక ప్రతినిధి/ జనంసాక్షి)

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ పర్యటన సందర్భంగా, బొగ్గు మంత్రి జి కిషన్ రెడ్డి కంపెనీ పనితీరు, వ్యూహాత్మక చొరవలను అంచనా వేయడానికి సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించారు. బొగ్గు ఉత్పత్తి, పంపకం, కార్యాచరణ సామర్థ్యాన్ని బొగ్గు మంత్రి మూల్యాంకనం చేశారు. పెరుగుతున్న ఇంధన డిమాండ్లను స్థిరమైన పద్ధతిలో తీర్చవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. సమాజ సంక్షేమం, గని కార్మికుల భద్రత మరియు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారా బాధ్యతాయుతమైన సమ్మిళిత వృద్ధి నిబద్ధతను బలోపేతం చేయాలని ఆయన వెస్ట్రన్ కోల్ ఫీల్డ్ ను కోరారు. అంతకుముందు, బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి వెస్ట్రన్ కోల్ ఫీల్డ్ ప్రధాన కార్యాలయ సముదాయంలో ఉన్న అమరవీరుల స్మారక చిహ్నం వద్ద బొగ్గు యోధులకు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించి వారి అత్యున్నత త్యాగం, అంకితభావాన్ని గౌరవించారు. పర్యావరణ స్థిరత్వం పట్ల తన నిబద్ధతను కొనసాగిస్తూ, కిషన్ రెడ్డి 'ఒక చెట్టు కోసం తల్లి' అనే థీమ్‌తో ఒక చెట్టును నాటారు. ఈ సందర్భంగా, ఆయన వెస్ట్రన్ కోల్ ఫీల్డ్స్ ప్రయాణం, విజయాలు, దేశ ఇంధన భద్రతకు దాని సహకారాన్ని వివరించే కాఫీ టేబుల్ పుస్తకాన్ని కూడా విడుదల చేశారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370